
RNI No.TELTEL/2005/16755

# ప్రజాబలం

PRAJABALAM Telugu Daily తెలుగు దినపత్రిక

Website: prajabalam.in

Cell: 9292104449 / 9848384973
SRAVANTHI Enterprises
OFFSET PRINTERS

We undertake
Printing of
Daily News Papers

హైదరాబాద్ | 07 ఫిబ్రవరి 2026 శనివారం | పేజీలు:12 | వెల రూ.2.00 | సంపుటి:21 | సంచిక:209

# అన్ని కులాలు, అన్ని మతాల ప్రజలను సమన్వయం చేసుకుంటూ, అందరికీ సంక్షేమాన్ని అందిస్తా రేవంత్‌రెడ్డి





**నిజామాబాద్ జిల్లా ప్రజాబలం ప్రతినిధి:** నిజామాబాద్ జిల్లా ఆర్మూర్, బోధన్, నిజామాబాద్ రూరల్ అసెంబ్లీ నియోజకవర్గాల్లో ప్రతి పాఠశాలకు 200 కోట్ల రూపాయల చొప్పున మొత్తం 600 కోట్ల రూపాయలతో యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూళ్ల నిర్మాణానికి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి శంకుస్థాపన చేశారు. వీటితో పాటు జిల్లాలోని వివిధ ప్రాంతాలకు సంబంధించిన పలు అభివృద్ధి కార్యక్రమాలకు ముఖ్యమంత్రి శంకుస్థాపనలు చేశారు.

ప్రజాపాలన -- ప్రగతిబాట కార్యక్రమంలో భాగంగా నిజామాబాద్ జిల్లాకు చెందిన పలు అభివృద్ధి కార్యక్రమాలకు శంకుస్థాపన చేసిన అనంతరం డిచ్‌పల్లి మండలం బర్దిపూర్ గ్రామంలో ఏర్పాటు చేసిన బహిరంగ సభలో ముఖ్యమంత్రి ప్రసంగించారు.

రాష్ట్రంలో అమలు చేస్తున్న సంక్షేమ కార్యక్రమాలను వివరిస్తూ, తెలంగాణను అభివృద్ధి పథంలో నడిపించడంలో ప్రజలందరి సహకారం కావాలని కోరారు. ఈ వేదికగా ఇందూరు జిల్లా మహిళా సమాఖ్య (1614 స్వయం సహాయక సంఘాలు)కు 200 కోట్ల రూపాయల బ్యాంకు లింకేజీకి సంబంధించిన చెక్కును అందించారు.

“నిజామాబాద్ జిల్లా వ్యవసాయానికి మారుపేరు. ఇక్కడి వ్యవసాయం దేశానికే ఆదర్శం. ఈ జిల్లాలోని ప్రాజెక్టులను పూర్తి చేయడానికి, అదనంగా నిధులు మంజూరు చేయడానికి శాయశక్తులా కృషి చేస్తా. జిల్లా అభివృద్ధికి నూటికి నూరు శాతం ప్రయత్నిస్తా” అని ముఖ్యమంత్రి చెప్పారు.

ముఖ్యమంత్రి గారు శంకుస్థాపన చేసిన కార్యక్రమాలు:

రూ. 20 కోట్లతో తెలంగాణ యూనివర్సిటీ, దిచ్‌పల్లిలో ఎస్సీ బాలురు, బాలికల హాస్టళ్ల నిర్మాణం.

గిరిజన సంక్షేమ శాఖ -- ఏకలవ్య మోడల్ రెసిడెన్షియల్ స్కూల్, ఇందల్‌వాయిలో సిబ్బంది నివాస గృహాలు (స్టాఫ్ క్వార్టర్స్), అదనపు సౌకర్యాల నిర్మాణానికి సంబంధించిన పనులు.

రూ. 8.60 కోట్లతో తెలంగాణ యూనివర్సిటీలో బాలికల హాస్టల్ నిర్మాణం.

అలాగే యూనివర్సిటీలో 1.36 కోట్లతో ఇండోర్ స్టేడియం నిర్మాణం. రూ. 43 కోట్ల అంచనా వ్యయంతో వర్సిటీ ఆడిటోరియం, పరిపాలనా భవనం, సీఎస్‌ఈ భవనాల విస్తరణ పనులు

రూ. 18 కోట్లతో చేపట్టిన యూనివర్సిటీ సైన్స్ ల్యాబ్ ప్రారంభోత్సవం

రూ. 200 కోట్ల మేరకు స్వయం సహాయక సంఘాలకు బ్యాంక్ లింకేజ్ చెక్కుల పంపిణీ

రూ. 21 కోట్ల అంచనా వ్యయంతో నిజామాబాద్ జిల్లాలో గాంధీనగర్ నుండి బినోలా రోడ్డు వరకు (0/0 కి.మీ నుండి 5/8 కి.మీ), పీడబ్ల్యూడీ ు జేఎన్‌ఎన్ రోడ్డు నుండి సిరన్‌పల్లి మీదుగా నిజాంపూర్ వరకు (0/0 కి.మీ నుండి 8/2 కి.మీ) రోడ్డు రోడ్డు వెడల్పు పనులు.

ఈ సభలో మంత్రులు ఉత్తమ్ కుమార్ రెడ్డి గారు, తుమ్మల నాగేశ్వర రావు గారు, ప్రభుత్వ సలహాదారులు సుదర్శన్ రెడ్డి గారు, మహమ్మద్ అలీ షబ్బీర్ గారితో పాటు ఉమ్మడి జిల్లాకు చెందిన ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు

ఇటీవల విధి నిర్వహణలో ప్రాణాలు కోల్పోయిన ఎక్సైజ్ కానిస్టేబుల్ గాజుల సౌమ్య కుటుంబానికి ప్రభుత్వం తరపున 1 కోటి రూపాయల చెక్కును ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వారి తల్లి, ఇతర కుటుంబ సభ్యులకు అందజేశారు.

అలాగే గతేడాది విధి నిర్వహణలో దుండగుల చేతిలో కత్తిపోటుకు గురై ప్రాణాలు కోల్పోయిన పోలీస్ కానిస్టేబుల్ ప్రమోద్ కుటుంబానికి ఆర్థిక సహాయంగా 1 కోటి రూపాయల చెక్కును ప్రమోద్ భార్య ప్రణీతకు అందించారు.

‘ప్రజా పాలన -- ప్రగతి బాట’ కార్యక్రమంలో భాగంగా నిజామాబాద్ జిల్లా డిచ్‌పల్లి మండలం బర్దిపూర్ గ్రామంలో ఏర్పాటు చేసిన బహిరంగ సభ వేదికగా ముఖ్యమంత్రి గారు వారి కుటుంబ సభ్యులకు ఆ చెక్కులను అందించారు.

అన్ని కులాలు, అన్ని మతాల ప్రజలను సమన్వయం చేసుకుంటూ, అందరికీ సంక్షేమాన్ని అందిస్తూ, రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో నడిపిస్తూ తెలంగాణను దేశంలోనే నంబర్‌గా నిలబెడుతామని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి స్పష్టం చేశారు.

సమగ్ర కులగణనను విజయవంతంగా నిర్వహించిన సందర్భంలో, ఎస్సీ వర్గీకరణ అమలుకు నిర్ణయం తీసుకున్నప్పుడు, దీర్ఘకాలంగా అవకాశాలు రాని బీసీలకు మంత్రి పదవులు ఇచ్చినప్పుడు, మైనారిటీలకు పదవులు ఇచ్చి, వారి హక్కుల పరిరక్షణకు బాసటగా నిలబడ్డప్పుడు.. ఇలా వివిధ సందర్భాల్లో ఆయా వర్గాల ప్రజలు ఎంతో అభిమానంతో తనను రేవంత్ గౌడ్, రేవంత్ మాదిగ, రేవంత్ ముదిరాజ్, రేవంత్ యాదవ్, సర్దార్ రేవంత్ సింగ్, రేవంతుద్దీన్ అంటూ సంబోధించడం, సొంతవాడిగా భావించడం గర్వకారణమైన, సంతోషకరమైన విషయమని ముఖ్యమంత్రి గారు అన్నారు.





ప్రజా పాలన - ప్రగతి బాట కార్యక్రమంలో భాగంగా నిజామాబాద్ జిల్లా డిచ్‌పల్లి మండలం బర్దిపూర్‌లో జిల్లాకు సంబంధించి పలు అభివృద్ధి కార్యక్రమాలకు శంకుస్థాపన చేసిన అనంతరం, బహిరంగ సభలో ప్రజలను ఉద్దేశించి ముఖ్యమంత్రి మాట్లాడారు.

ఇంజనీరింగ్ కళాశాలతో పాటు, వ్యవసాయ కళాశాల మంజూరు చేసి నిజామాబాద్ ప్రాంత 35 ఏళ్ల కోరికను తీర్చినందుకు వ్యవసాయ మంత్రికి కృతజ్ఞతలు. సీఎం రేవంత్ రెడ్డి గారి నాయకత్వంలో హైదరాబాద్‌లో గ్లోబల్ సమ్మిట్ నిర్వహించి భారీ పెట్టుబడులు తీసుకురావడం మైలురాయి. తెలంగాణ అన్ని రంగాల్లో అగ్రగామిగా ఎదగాలని, నిజామాబాద్‌లో వ్యవసాయం, టూరిజం, స్పోర్ట్స్ రంగాలపై ప్రత్యేక దృష్టి పెట్టాలని సీఎం రేవంత్ రెడ్డి ని కోరుతున్నాను అని మహేష్ కుమార్ గౌడ్ అన్నారు.

## ఫిరాయింపు ఎమ్మెల్యేల అనర్హతపై విచారణ..

### స్పీకర్‌కు మరో 3 వారాలు గడువు ఇచ్చిన సుప్రీంకోర్టు



న్యూ డిల్లీ ఫిబ్రవరి 6 (ఎక్స్ ప్రెస్ న్యూస్ );ఫిరాయింపు ఎమ్మెల్యేల అనర్హత పిటిషన్‌పై తెలంగాణ స్పీకర్ గడ్డం ప్రసాద్‌కు సుప్రీంకోర్టు చివరిగా మరో అవకాశం ఇచ్చింది. ఎమ్మెల్యేల అనర్హతపై నిర్ణీత కాలంలో నిర్ణయం తీసుకోవాలని సూచిస్తూ మూడు వారాల గడువునిచ్చింది. అనంతరం విచారణను వాయిదా వేసింది.పార్టీ ఫిరాయించిన ఎమ్మెల్యేలపై అనర్హత వేటు వేయాలని కోరుతూ బీఆర్ఎస్ పార్టీ దాఖలుచేసిన పిటిషన్‌పై శుక్రవారం సుప్రీంకోర్టులో విచారణ జరిగింది. సుప్రీంకోర్టు న్యాయమూర్తులు జస్టిస్ సంజయ్ కరోల్, జస్టిస్ అగస్టీన్ జార్జ్‌ల ధర్మాసనం విచారణ చేపట్టారు. గత విచారణ సందర్భంగా.. అనర్హత అంశాన్ని తేల్చాలని ఇప్పటికే స్పీకర్‌కు చాలా సమయం ఇచ్చామని వ్యాఖ్యానించిన ధర్మాసనం.. అనర్హత పిటిషన్లపై విచారణ పూర్తిచేసి కోర్టుకు నివేదిక సమర్పించాలని స్పీకర్‌ను ఆదేశించింది. ఈ నేపథ్యంలో గత విచారణ తర్వాత జరిగిన పరిణామాలను సుప్రీంకోర్టుకు ప్రభుత్వం తరపు న్యాయవాది అభిషేక్ సింఘ్వి తెలిపారు. ఎమ్మెల్యేల అనర్హత పిటిషన్లపై స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ ఇప్పటికే విచారణ జరుపుతున్నారని కోర్టు దృష్టికి తీసుకెళ్లారు.ఒక ఎమ్మెల్యే అనర్హత పిటిషన్ విచారణ జరిగిందని, ఇంకో ఇద్దరు ఎమ్మెల్యేల విచారణ జరుగుతుందని అభిషేక్ సింఘ్వి ధర్మాసనం దృష్టికి తీసుకెళ్లారు. మున్సిపల్ ఎన్నికల నేపథ్యంలో గడువు పొడిగించాలని ధర్మాసనాన్ని కోరారు. దీనిపై సానుకూలంగా స్పందించిన ధర్మాసనం.. మూడు వారాల సమయాన్ని ఇచ్చింది. నిర్ణీత గడువు తర్వాత కూడా స్పీకర్ తన నిర్ణయాన్ని ప్రకటించకపోతే, కోర్టు ధిక్కరణగా పరిగణించాల్సి ఉంటుందని హెచ్చరించింది. అనంతరం విచారణను మూడు వారాలకు వాయిదా వేసింది.

## యువ జట్టు అద్భుతం.. ఆరోసారి ప్రపంచకప్ గెలిచిన టీమిండియాకు ప్రధాని మోదీ ప్రశంసలు

అండర్-19 ప్రపంచకప్‌లో భారత యువ జట్టు చారిత్రక విజయం సాధించడంపై ప్రధానమంత్రి నరేంద్ర మోదీ హర్షం వ్యక్తం చేశారు. జట్టు సభ్యులకు అభినందనలు తెలుపుతూ, ఈ విజయం ఎందరో యువ క్రీడాకారులకు స్ఫూర్తినిస్తుందని అన్నారు. “భారత క్రికెట్ ప్రతిభ మరోసారి ప్రకాశించింది. అండర్-19 ప్రపంచకప్ గెలిచిన మన యువ జట్టును చూసి గర్వపడుతున్నాను. టోర్నమెంట్ ఆసాంతం అసాధారణ నైపుణ్యాన్ని ప్రదర్శించారు” అని ప్రధాని ‘ఎక్స్’ వేదికగా పోస్ట్ చేశారు.హరారే వేదికగా జరిగిన ఫైనల్లో ఇంగ్లండ్‌పై 100 పరుగుల భారీ తేడాతో టీమిండియా ఘన విజయం సాధించింది. తద్వారా రికార్డు స్థాయిలో ఆరోసారి అండర్-19 ప్రపంచకప్‌ను కైవసం చేసుకుంది. తొలుత బ్యాటింగ్ చేసిన భారత్, ఓపెనర్ వైభవ్ సూర్యవంశీ ఆకాశమే హద్దుగా చెలరేగడంతో నిర్ణీత ఓవర్లలో 9 వికెట్లకు 411 పరుగుల భారీ స్కోరు చేసింది. కేవలం 80 బంతుల్లో 15 ఫోర్లు, 15 సిక్సర్లతో సూర్యవంశీ 175 పరుగులు చేశాడు. కెప్టెన్ ఆయుష్ మాత్రే (53), కనిష్క్ చౌహాన్ (37) కూడా రాణించారు.

భారీ లక్ష్య ఛేదనలో ఇంగ్లండ్ కూడా దీటుగానే పోరాడింది. కాలెబ్ ఫాల్కనర్ (115) శతకంతో మెరిశాడు. అయితే, భారత బౌలర్లు కీలక సమయాల్లో వికెట్లు తీసి ఒత్తిడి పెంచారు. ఆర్ఎస్ అంబరీష్ 3 వికెట్లు పడగొట్టగా, దీపేష్ దేవేంద్రన్ 2 వికెట్లతో రాణించడంతో ఇంగ్లండ్ 311 పరుగులకే ఆలౌట్ అయింది.

ఈ చారిత్రక విజయంపై ఉపరాష్ట్రపతి సి.పి. రాధాకృష్ణన్, క్రికెట్ దిగ్గజం సచిన్ టెండూల్కర్, భారత కెప్టెన్ సూర్యకుమార్ యాదవ్ తదితరులు యువ జట్టుకు అభినందనలు తెలిపారు. ముఖ్యంగా 14 ఏళ్ల సూర్యవంశీ అద్భుత ప్రదర్శనను సచిన్ ప్రత్యేకంగా ప్రశంసించాడు.

## హైదరాబాదు నగర అభివృద్ధికి రెండేళ్లలో 20వేల కోట్లు

హైదరాబాదు నగరాభివృద్ధికి ప్రజా ప్రభుత్వం రెండు సంవత్సరాల వ్యవధిలోనే 20వేల కోట్లు కేటాయించాం, ఇందులో అనేక పనులు పూర్తికాగా మరికొన్ని పనులు ప్రగతిలో ఉన్నాయని, ఈ తరహాలో హైదరాబాదు నగర అభివృద్ధికి నిధులు కేటాయించడం రాష్ట్ర చరిత్రలో ఎన్నడూ జరగలేదని డిప్యూటీ సీఎం తెలిపారు. శుక్రవారం హైటెక్స్ లో క్రెడాయ్ ప్రాపర్టీ ఎగ్జిబిషన్ షో సందర్భంగా ఏర్పాటుచేసిన సమావేశంలో ఆయన ముఖ్యఅతిథిగా హాజరై ప్రసంగించారు.

మిగతా 2లో



# ప్రజాబలం

07 ఫిబ్రవరి 2026 శనివారం


## మోడీ మ్యాజిక్...

ఏకకాలంలో పరస్పర శత్రువులతో సన్నిహిత సంబంధాలు కొనసాగించడం, వ్యాపార వాణిజ్య బంధాలు కొనసాగించడం, ఇరు దేశాల నుంచి ప్రశంసలు పొందడం ఇటీవలి కాలంలో ఈ ఘనతను మన ప్రధాని నరేంద్రమోదీ సాధించారు. ఇటీవల మోదీ సౌదీ అరేబియా వెళ్లారు. అక్కడ ప్రశంసలు పొందారు. తర్వాత ఇరాన్ వెళ్లారు. ఇరాన్ మోదీకి ఏకంగా అత్యున్న పురస్కారం ప్రదానం చేసింది. రెండు దేశాలు నరేంద్రమోదీ, భారత్ గురించి గౌరవంగా మాట్లాడతాయి. ఇజ్రాయెల్, పాలస్తీనా బద్ధ శత్రువులు, మోదీ ఇజ్రాయెల్ వెళ్లారు. అత్యున్నత పురస్కారం పొందారు. మోదీ మై ఫ్రెండ్ అని నెతన్యాహుతో అనిపించుకున్నారు. తర్వాత పాలస్తీనాకు వెళ్లారు. అక్కడి ప్రభుత్వ ప్రశంసలు పొందారు. అనేక వాణిజ్య ఒప్పందాలు చేసుకుని వచ్చారు. తాజాగా జవవరి 30న భారత్ దేశంలో కీలక సమావేశం జరిగింది. భారత అరబ్ దేశాలకు సంబంధించిన కీలక సమావేశం ఇంది. 22 ముస్లిం దేశాలకు చెందిన విదేశీ వ్యవహారాల మంత్రులు మన దేశంలో సమావేశం అయ్యారు. భారత్, యూఏఈ అధ్యక్షతన హైదరాబాద్ హౌస్‌లో ఈ భేటీ జరిగింది. ఇండో అరబ్ ఫారన్ మినిస్టర్స్ కాంక్లేవ్‌లో విదేశీ వ్యవహారాల మంత్రులు సెక్రెటరీలు పాల్గొన్నారు.సౌదీ?యూఏఈ మధ్య యెమెన్‌లో టెన్షన్స్ (హూతీ దాడులు), ఇరాన్‌పై చాలా అరబ్ దేశాల వ్యతిరేకత. తుర్కీ, పాకిస్తాన్, సౌదీ ఇస్లామిక్ నాటో ఏర్పాటు చేస్తుంటే, గాజాలో ట్రంప్ చేతిలో ఇంటర్నేషనల్ స్టెబిలైజేషన్ ఫోర్స్ దింపే ప్రయత్నాలు. ఇటువంటి సమయంలో 22 దేశాల మంత్రులు, సెక్రెటరీలు భారత్‌లో సమావేశం కీలకంగా మారింది.సదస్సు తర్వాత ఇజ్రాయెల్ మోదీకి ఆహ్వానం పంపింది. రక్షణ, ఆయుధ సహకారం భారత్‌తోనే పరిమితమని ప్రకటన చేసింది. ఇక పాలస్తీనా విదేశాంగ మంత్రి వర్సెన్ ఆగా బెకియాన్ షాహీన్ సదస్సుకు హాజరై గాజా పునర్నిర్మాణంలో భారత్ పాత్ర కోరారు. 'భారత్ మాత్రమే ఇది చేయగలదు' అని ఆశాభావం. పాకిస్తాన్‌ను పక్కనపెట్టి భారత్‌పై విశ్వాసం ప్రకటించడం మోదీ విజయంఈ సదస్సును చూసి మన పొరుగు దేశాలు పాకిస్తాన్, బంగ్లాదేశ్‌లో కడుపు మండుతోంది. పాక్ గాజా ఫోర్స్‌లో చేరాలా లేదా అని సంకీర్ణంలో ఉంది. భారత్ 22 ముస్లిం దేశాలను ఏకతాటిపైకి తీసుకురావడం, కీలకంగా మారింది. ఇది మోదీ డిప్లొమసీ శైలి. శత్రువుల మధ్య స్నేహం చిగురింపజేయడం పొరుగుదేశాలు జీర్ణించుకోలేకపోతున్నాయి.ఈ సదస్సు వాణిజ్య బంధాలను బలోపేతం చేస్తుంది. మధ్యప్రాచ్యంలో భారత్ ప్రభావం పెరుగుతుంది. భారత్ రాజకీయ బలాన్ని తెలియజేస్తోంది. మోదీ ఈ డైనమిక్ బ్యాలెన్స్‌తో భారత్‌ను గ్లోబల్ ఫోరంలో ముందుంచారు. ప్రపంచంలో 57 ముస్లిం దేశాలు ఉన్నాయి. ఇవి నాటో తరహా కూటమిగా ఏర్పడేందుకు పాకిస్తాన్ ప్రయత్నాలు చేస్తోంది. ఆపరేషన్ సిందూర్ తర్వాత పాకిస్తాన్‌కు ఇస్లామిక్ నాటో అవసరమైంది. ఈమేరకు చాలా దేశాలతో పాకిస్తాన్ సంప్రదింపులు జరిపింది. కానీ ఇస్లామిక్ నాటో కొలిక్కి రావడంలేదు. ఈ క్రమంలో సౌదీ అరేబియా, టర్కీతో పాకిస్తాన్ డిఫెన్స్ డీల్ చేసుకుంది. మూడు కలిసి కూటమిగా ఏర్పడ్డాయి. దీంతో ఇస్లామిక్ నాటోకు అడుగు పడినట్లు పాకిస్తాన్ ప్రచారం చేస్తోంది. ఈ తరుణంలో టర్కీ షాక్ ఇచ్చింది.పాకిస్తాన్, సౌదీ అరేబియా, టర్కీ మధ్య ఒప్పందం మొదట బంగ్లాదేశ్‌తో కలిపి ఊహించబడింది. తర్వాత ఈ మూడు దేశాలకు మారింది. ఆయుధాల సరఫరా ఆధారంగా ఏర్పడింది. సౌదీ అరేబియా పాకిస్తాన్‌పై ఆధారపడి, అవసర సైనిక సహాయం కోరుతోంది.యూఏఈ, హూతీల మధ్య ఘర్షణల నేపథ్యంలో సౌదీ అరేబియాకు అదనపు సైన్యం అవసరం. పాకిస్తాన్ నుంచి అద్దె స్థాయిలో సైనికులను తీసుకురావాలని భావిస్తోంది. ఈ సందర్భంలో టర్కీతో ఆయుధాల ఒప్పందం ఏర్పడింది.టర్కీ తాజా ప్రకటనలో ఈ ఒప్పందం ఆయుధాల అమ్మకానికి మాత్రమేనని స్పష్టం చేసింది. పాక్, సౌదీకి సామర్థ్యం ఆధారంగా ఆయుధాలు సరఫరా చేస్తామని తెలిపింది. నాటో లేదా సైనిక అలయన్స్ రకం కాదని స్పష్టం చేసింది. తాము యూరోపియన్ యూనియన్‌లో ఉన్నామని వెల్లడించింది.సౌదీ అవసరాలకు పాక్ సైనిక మద్దతు, టర్కీ ఆయుధాలు అందించడం వ్యాపార లాభాలకు మార్గం. ఇది సైనిక కూటమి కాకుండా ఆర్థిక?సాంకేతిక సహకారంగా మారింది.మరో వైపు ఈజిప్ట్ నుంచి వచ్చిన ప్రతిపాదనలో సైన్యం, వైమానిక దళం, కమాండో యూనిట్ల మధ్య మెరుగైన సమన్వయాన్ని ఏర్పాటు చేయడంతో పాటు సమగ్ర ట్రైనింగ్, లాజిస్టిక్స్, సైనిక వ్యవస్థలను ఏర్పాటుచేయడం కూడా ఉన్నాయి.అలాగే, సభ్య దేశాలు, సైనిక నాయకత్వంతో సంప్రదింపుల ఆధారంగా సైనిక బలగాలను ఉపయోగించడానికి అనుమతి ఇవ్వనున్నారు.లెబనీస్ మీడియా సంస్థ అల్ అఖ్బర్ కథనం ప్రకారం, ఈజిప్ట్ ఈ రకమైన సైనిక సంకీర్ణానికి 20,000 మంది సైనికులను అందజేస్తామని ప్రతిపాదనలో పేర్కొంది. అయితే సౌదీ అరేబియా సహకారంపరంగా రెండో అతిపెద్ద దేశం అవుతుంది.ఈజిప్టు అధ్యక్షుడు అబ్దేల్ ఫత్తా అల్–సిసి దీని గురించి అనేక దేశాలతో మాట్లాడారు.ఈ రకమైన సైనిక సమన్వయాన్ని ఈ ప్రాంతంలోని దేశాలు ఇంతకుముందూ చూశాయి– మొదటి గల్ఫ్ యుద్ధం లేదా ఇజ్రాయెల్‌పై జరిగిన అనేక యుద్ధాలలో.అరబ్, ఇస్లామిక్ దేశాల మధ్య ఇటువంటి సైనిక కూటమిని – సెంట్రల్ ట్రీటీ ఆర్గనైజేషన్ – బాగ్దాద్ ఒప్పందం అని పిలిచేవారు. ఇది 1955 నుంచి 1979 వరకు కొనసాగింది.దోహాలో ఇజ్రాయెల్ దాడిపై అరబ్ దేశాల నుంచి తీవ్ర స్పందన వచ్చింది. ఈ ప్రాంతంలో ఇజ్రాయెల్‌తో దౌత్య సంబంధాలు కలిగి ఉన్న యూఏఈ కూడా విమర్శించింది.ఇరాక్ ప్రధానమంత్రి మొహమ్మద్ షియా అల్–సుదానీ కూడా 'ఇస్లామిక్ సైనిక కూటమి' ఏర్పాటుకు పిలుపునిచ్చారు.తుర్కిష్ ప్రభుత్వ ప్రసార సంస్థ టీఆర్టీ వరల్డ్ కథనం ప్రకారం, గాజా, ఖతార్‌లలో ఇజ్రాయెల్ ఇటీవలి చర్యలకు సమిష్టి ప్రతిస్పందన అవసరమని సూదానీ సూచించారు.దోహాపై జరిగిన వైమానిక దాడిలో ఐదుగురు హమాస్ సభ్యులు, ఒక ఖతార్ భద్రతా అధికారి చనిపోయారని, ఇది "అంతర్జాతీయ చట్టంగ్ర్ణ్ణుంతికరమైన ఉల్లంఘన" అని, ఇజ్రాయెల్ చర్యలు మొత్తం ప్రాంత భద్రతకు ముప్పు కలిగిస్తాయని ఆయన అన్నారు"ముస్లిం దేశాలు కలిసి వచ్చి తమను తాము రక్షించుకోగల ఉమ్మడి భద్రతా దళాన్ని ఏర్పాటు చేయలేకపోవడానికి ఎటువంటి కారణం లేదు" అని అల్ జజీరా ఛానెల్‌తో సుదానీ అన్నారు. అరబ్, ఇస్లామిక్ దేశాలు రాజకీయ, భద్రతా, ఆర్థిక స్థాయిలో సమగ్ర భాగస్వామ్యాన్ని ఏర్పరచుకోవాలని ఆయన పిలుపునిచ్చారు.

# హైదరాబాదు నగర అభివృద్ధికి రెండేళ్లలో ౨౦వేల కోట్లు

### హైదరాబాద్ మహానగరం ప్రపంచంలో మేటి నగరాలతో పోటీ పడుతుంది

### 27 మునిసిపాలిటీల విలీనం చారిత్రాత్మక నిర్ణయం

### Credai ప్రాపర్టీ ఎగ్జిబిషన్ షో లో డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు




మొదటి పేజీ తరువాయి

జిహెచ్ఎంసి పరిధిలో 1950.52 కోట్లు, HMWSSB(హైదరాబాద్ మెట్రోపాలిటన్ వాటర్ సప్లై అండ్ సీవరేజ్ బోర్డు) పరిధిలో 12,500 కోట్లు, HMDA పరిధిలో 4,3365 కోట్ల రూపాయలు కేటాయించినట్లు తెలిపారు. హైదరాబాదు నగరం పెట్టుబడులు, ప్రతిభ, జీవన ప్రమాణాల్లో నాణ్యత విషయంలో దేశంలోని నగరాలతోనే మాత్రమే కాదు ప్రపంచంలోని అగ్ర నగరాలతో హైదరాబాద్ మహానగరం పోటీ పడుతుందని డిప్యూటీ సీఎం వివరించారు. హైదరాబాద్ మహానగరం చుట్టుపక్కల ఉన్న 27 పట్టణ స్థానిక సంస్థలను గ్రేటర్ హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ లో విలీనం చేయడం ఓ చారిత్రాత్మక నిర్ణయమని డిప్యూటీ సీఎం అభివర్ణించారు. ఈ గొప్ప నిర్ణయం ద్వారా నగరంలోని పౌరులకు ఒకే విధమైన పౌర సేవలు, సమగ్ర ప్రణాళిక, ఔటర్ రింగ్ రోడ్డు పరిధిలో ఒకే అభివృద్ధి దృక్పథం సాధ్యం అయ్యాయి అన్నారు.

ఈ రోజు హైదరాబాద్ దేశంలో అత్యంత వేగంగా అభివృద్ధి చెందుతున్న, పెట్టుబడులకు అనుకూలమైన నగరాలలో ఒకటిగా నిలుస్తోంది. ఇది యాదృచ్ఛికంగా జరిగినది కాదు. దశాబ్దాల పాటు సాగిన సంస్థాగత నిర్మాణం, ప్రజాస్వామ్య పాలన, మరియు సమగ్ర అభివృద్ధిపై ప్రజా ప్రభుత్వం నిబద్ధత ఫలితమే ఇది అన్నారు.

ఈ రోజు మన అభివృద్ధి గతంలోని దూరదృష్టి గల నాయకత్వం వేసిన బలమైన పునాదులపై నిలబడి ఉంది, ప్రస్తుత ప్రభుత్వం పారదర్శకత, బాధ్యతాయుత పాలన, ప్రజాకేంద్రిత పాలనపై పెట్టిన దృష్టి ఈ పునాదులను మరింత బలోపేతం చేస్తుందని తెలిపారు.

నగరాభివృద్ధి అనేది న్యాయమైనది, సమతుల్యమైనది, అందరికీ అందుబాటులో ఉండాలనే మా నమ్మకాన్ని మున్సిపాలిటీల విలీనం ప్రతిబింబిస్తుంది అన్నారు.

ప్రజలు ఎక్కడ నివసిస్తున్నారనే అంశంతో సంబంధం లేకుండా ఈ రోజు హైదరాబాద్‌ను విడివిడిగా ఉన్న సంపన్న ప్రాంతాల సమాహారంగా కాదు, ఒకటిగా అనుసంధానమైన, సమగ్రంగా అభివృద్ధి చెందుతున్న మహానగరంగా తీర్చిదిద్దుతున్నాం అని వివరించారు.

హైదరాబాద్ సిటీ ఇన్నోవేటివ్ అండ్ ట్రాన్స్‌ఫార్మేటివ్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ ప్రోగ్రాం (H-CITI) కింద, ?7,032 కోట్లకు పైగా పెట్టుబడితో 45 ప్రధాన ఫ్లైఓవర్లు, అండర్‌పాసులు మరియు 10 రోడ్డు విస్తరణ ప్రాజెక్టులను అమలు చేస్తున్నాం అని డిప్యూటీ సీఎం వివరించారు.

ఈ అభివృద్ధి నగరమంతటా సమతుల్యంగా సాగుతోంది అన్నారు.

హైదరాబాద్‌లో కేబీఆర్ పార్క్ పరిసరాల్లోని ప్రాజెక్టులు ట్రాఫిక్ రద్దీని రూ. 1090 కోట్లు వెచ్చించి నియంత్రణ పనులు చేపడుతున్నామని తెలిపారు.

పడమటి కారిడార్‌లో IIIT మరియు ఖాజాగూడ వద్ద రూ.837 కోట్లతో మల్టీలెవల్ ఫ్లైఓవర్లు నాలెడ్జ్ ఎకానమీకి తోడ్పడుతున్నాయి, మరో 70 కోట్లతో వెస్ట్రన్ సిటీలో ప్రధాన రోడ్ల విస్తరణ పనులు జరుగుతున్నాయని తెలిపారు.

ఉత్తర భాగంలో ఆర్మీ ఆర్డినెన్స్ సెంటర్ సమీపంలోని ప్రత్యామ్నాయ రహదారి నెట్‌వర్క్‌లు ఏళ్లనాటి ట్రాఫిక్ సమస్యలను నివారించేందుకు రూ.960 కోట్లతో పనులు చేపట్టినట్టు వివరించారు.

తూర్పు హైదరాబాద్‌లో టీకేఆర్ కాలేజ్, గాయత్రి నగర్, మండమల్లమ్మ జంక్షన్ వద్ద ఫ్లైఓవర్లు కనెక్టివిటీని మెరుగుపరిచేందుకు రూ 416 కోట్లతో పనులు చేపట్టినట్టు తెలిపారు.

దక్షిణ భాగంలో, వేగంగా విస్తరిస్తున్న పట్టణాభివృద్ధికి రోడ్డు విస్తరణ ప్రాజెక్టులను రూ .863 కోట్లతో చేపట్టినట్టు వివరించారు.

ఇది నగరమంతటా జరుగుతున్న సమిష్టి ప్రయత్నం. ఏ ప్రాంతాన్నీ నిర్లక్ష్యం చేయడం లేదు. ఏ సముదాయాన్నీ మరిచిపోవడం లేదు అని తెలిపారు.

ఈ పెట్టుబడులు ప్రయాణ సమయాన్ని తగ్గిస్తున్నాయి, లాజిస్టిక్స్‌ను మెరుగుపరుస్తున్నాయి, ఆర్థిక కార్యకలాపాలను బలోపేతం చేస్తున్నాయి, భూవిలువలను పెంచుతున్నాయి. అంతకన్నా ముఖ్యంగా విద్యార్థులు, కార్మికులు, వ్యాపారవేత్తలు, కుటుంబాలు వంటి సాధారణ ప్రజల రోజువారీ జీవితాన్ని మెరుగుపరుస్తున్నాయి అన్నారు.

తెలంగాణ రైజింగ్ విజన్ 2047 కింద, CURE--PURE--RARE వ్యూహం రాష్ట్ర అభివృద్ధిలో కోర్ అర్బన్ రీజియన్ ఎకానమీని కేంద్రంగా ఉంచుతోందనీ తెలిపారు.

ఆర్థిక వృద్ధి సామాజిక న్యాయం, సమాన అవకాశాలతో పాటు సాగాలన్న ప్రజా ప్రభుత్వం దీర్ఘకాలిక విశ్వాసానికి ఇది ప్రతిబింబం అన్నారు.

హైదరాబాద్ తెలంగాణకు ఉపాధి, ఆవిష్కరణలు, గ్లోబల్ పెట్టుబడుల ప్రధాన ఇంజిన్‌గా కొనసాగుతుంది, అదే సమయంలో అభివృద్ధి ఫలాలు సమాజంలోని ప్రతి వర్గానికి చేరేలా చూస్తుంది అని భరోసా ఇచ్చారు.

అయితే, మౌలిక సదుపాయాలే గొప్ప నగరాన్ని నిర్మించవు, ప్రజలతో ముఖ్యంగా అత్యంత బలహీన వర్గాలతో నగరం ఎలా వ్యవహరిస్తుందన్నదే దాని గొప్పతనానికి ప్రమాణం అని డిప్యూటీ సీఎం పేర్కొన్నారు.

అందుకే 2047 వరకు దృష్టిలో ఉంచుకుని, వరదల భద్రత, వాతావరణ అనుకూలత కోసం ప్రత్యేకంగా లోతట్టు, వెనుకబడిన ప్రాంతాలకు ఉపయోగపడేల సమగ్ర స్టార్మ్ వాటర్ మాస్టర్ ప్లాన్‌ను సిద్ధం చేస్తున్నాం అన్నారు.

అలాగే, UMTA ద్వారా సమగ్ర స్పేషియల్ మాస్టర్ ప్లాన్, బ్లూ–గ్రీన్ మాస్టర్ ప్లాన్, మరియు సమగ్ర మొబిలిటీ ప్లాన్‌లను అభివృద్ధి చేస్తున్నాం, అభివృద్ధి క్రమబద్ధంగా, పర్యావరణ బాధ్యతతో, అందుబాటులో ఉండేలా చేయడానికి.

ఈ చర్యలు దీర్ఘకాలిక ప్రణాళికలు, సంస్థాగత బలోపేతం, స్థిరమైన అభివృద్ధిపై మా ప్రభుత్వ నిబద్ధతను చాటుతున్నాయి అని డిప్యూటీ సీఎం పేర్కొన్నారు.

గ్రీన్ బిల్డింగ్స్ బాధ్యతాయుత అభివృద్ధి, ఉత్తమ పట్టణ రూపకల్పనను మేము ప్రోత్సహిస్తున్నాం. వృద్ధి స్థిరంగా ఉండాలి. అభివృద్ధి నైతికంగా ఉండాలి. పురోగతి మానవీయంగా ఉండాలి అనీ డిప్యూటీ సీఎం అన్నారు.

ఈ రోజు హైదరాబాద్ ఇతర భారతీయ నగరాలతో మాత్రమే కాదు పెట్టుబడులు, ప్రతిభ, జీవన నాణ్యత కోసం ప్రపంచంలోని అగ్ర నగరాలతో పోటీపడుతోంది అన్నారు.

ఈ పోటీలో విజయం సాధించాలంటే మూలధనం, సాంకేతికతతో పాటు ప్రజాసంస్థలపై నమ్మకం, సామాజిక సౌహార్దం, రాజకీయ స్థిరత్వం కూడా అవసరం, అదంతా అందించడానికి మా ప్రభుత్వం పూర్తిగా కట్టుబడి ఉంది అని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క తెలిపారు.

దేశంలోనే అత్యంత నివసించదగిన, పెట్టుబడులకు అనుకూలమైన, మంచి పాలనతో కూడిన నగరంగా హైదరాబాద్‌ను తీర్చిదిద్దడం సీఎం రేవంత్ రెడ్డి నాయకత్వంలోని ప్రజా ప్రభుత్వం లక్ష్యం అన్నారు.

మేము కేవలం ఫ్లైఓవర్లు, రహదారులు మాత్రమే నిర్మించడం లేదు. పాలనపై విశ్వాసాన్ని పునర్నిర్మిస్తున్నాం. ప్రజాసంస్థలపై నమ్మకాన్ని పునరుద్ధరిస్తున్నాం. ప్రభుత్వం ప్రజల సేవ కోసమే ఉందన్న భావనను మరలా స్థిరపరుస్తున్నాం అన్నారు.

స్మార్ట్, స్థిరమైన, సమగ్ర, న్యాయసమ్మతమైన భవిష్యత్‌కు సిద్ధమైన హైదరాబాద్‌కు మేము పునాదులు వేస్తున్నాం అని తెలిపారు.

ప్రభుత్వం, పరిశ్రమలు, పౌరులు ప్రజాస్వామ్యం, సామాజిక న్యాయం, రాజ్యాంగ విలువల మార్గనిర్దేశంలో కలిసి హైదరాబాద్‌ను నిజంగా ప్రపంచ స్థాయి నగరంగా తీర్చిదిద్దుదాం అని డిప్యూటీ సీఎం పునరుద్ఘాటించారు. రియల్ ఎస్టేట్ రంగంలో ఉన్న వారి సమస్యలను పరిష్కరించేందుకు ప్రభుత్వం సదాసిద్ధంగా ఉంది, మున్సిపాలిటీ ఎన్నికల బిజీ ఉన్నప్పటికీ తనతో పాటు సీనియర్ మంత్రి ఉత్తంకుమార్ రెడ్డి సైతం ఈ సమావేశానికి హాజరు అయ్యాము అంటే ఈ రంగం పట్ల ప్రభుత్వానికి ఉన్న ఆసక్తి ఎలాంటిదో స్పష్టం అవుతుందని డిప్యూటీ సీఎం తెలిపారు.

# కాంగ్రెస్ పార్టీలో నా మెడ నరకాలని చూస్తున్నా రు..

## కాంగ్రెస్ పార్టీ సీనియర్ నేత జీవన్‌రెడ్డి భావోద్వేగం



జగిత్యాల ఫిబ్రవరి 6 ;జగిత్యాల మున్సిపల్ ఎన్నికల ప్రచారంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు, మాజీ ఎమ్మెల్యే జీవన్‌రెడ్డి భావోద్వేగానికి లోనయ్యారు. ఎన్నికల్లో తన వర్గానికి సీట్లు కేటాయించకుండా పక్కకు పెట్టడంపై ఆయన ఆవేదన వ్యక్తంచేశారు. రాజకీయంగా తన మెడ నరకడానికి కాంగ్రెస్ పార్టీలో ప్రయత్నాలు జరుగుతున్నాయని ఆరోపించారు. తన భుజాలుగా ఉన్న వ్యక్తులను తనకు దూరం చేశారని చెప్పారు.పార్టీ మారితే రాళ్లతో కొట్టమని చెప్పిన రేవంత్ రెడ్డి.. ఇప్పుడు పార్టీ ఫిరాయింపులను ప్రోత్సహిస్తున్నారని విమర్శించారు. ప్రచారం సందర్భంగా పార్టీకి చెందిన మహిళలు, కార్యకర్తలతో ఆయన తన బాధను చెప్పి కన్నీళ్లు పెట్టుకున్నారు. దాంతో వారు జీవన్‌రెడ్డిని ఓదార్చారు. మున్సిపాలిటీలో తాము మీ వర్గాన్ని గెలిపించి తీరుతామని చెప్పారు. కాగా చట్టసభలకు ఏ పార్టీ తరఫున గెలిస్తే ఆ పార్టీలోనే ఉండాలని గతంలో రాహుల్‌గాంధీ చెప్పిన విషయాన్ని జీవన్‌రెడ్డి గుర్తుచేశారు.రేవంత్ రెడ్డి ఆయన పార్టీ మారితే రాళ్లతో కొట్టాలని గతంలో చెప్పారని, కానీ ఆయనే పార్టీ ఫిరాయింపులను ప్రోత్సహిస్తున్నారని విమర్శించారు. వేరే పార్టీల్లో గెలిచి కాంగ్రెస్ పార్టీలోకి వచ్చిన వాళ్లను ఓటుతో కొట్టాలని తాను అంటున్నానని చెప్పారు. తన వర్గం వారికి కాంగ్రెస్ సీట్లు నిరాకరించడంతో కొన్ని వార్డుల్లో స్వతంత్ర్యులుగా బరిలో దిగిన తన వర్గం వారి తరఫున జీవన్‌రెడ్డి ప్రచారం చేశారు.బీఆర్ఎస్ ఎమ్మెల్యే సంజయ్ కుమార్ తన వర్గాన్ని పక్కనపెట్టి.. తనతోపాటు బీఆర్ఎస్ పార్టీ నుంచి వచ్చిన వారిని ప్రోత్సహిస్తున్నారని ఆరోపించారు. సంజయ్ కుమార్ తాను బీఆర్ఎస్ పార్టీలోనే ఉన్నానని చెబుతున్నారని, కానీ కాంగ్రెస్ జెండా పట్టుకుని ప్రచారం చేస్తున్నారని మండిపడ్డారు. బీఆర్ఎస్‌లోనే ఉన్నా అంటూ సంజయ్ కాంగ్రెస్ జెండాను ఎత్తుకుపోయాడని విమర్శించారు. కాంగ్రెస్ పార్టీలో దొంగలు పడ్డారని వ్యాఖ్యానించారు.

## పులి కదలికలు ,అప్రమత్తంగా వుండాలని అధికారులు హెచ్చిరిక

ఏలూరు గురువారం (నిన్న) రాత్రి 10.30 గంటల వరకు థర్మల్ డ్రోన్లతో పులి లైవ్ లోకేషన్ కోసం గాలింపు చేపట్టినప్పటికీ పులి జాడలు లభించలేదని జిల్లా అటవీ అధికారి బి. ప్రభాకర రావు వెల్లడించారు. ప్రస్తుతం జి. ఎర్రం పాలెం గ్రామ అవుట్స్కర్ట్స్లో ఇటీవల పులి పాదముద్రలు లభించిన చివరి ప్రాంతంలో అధికారులు పర్యవేక్షణ కొనసాగిస్తున్నారు. పులి కదలికలపై సమాచారం అందే అవకాశం ఉందని తెలిపారు. పులి లైవ్ లోకేషన్ గుర్తించిన వెంటనే అదనపు పోలీస్ బలగాల సహాయం అవసరం అవుతుందని అటవీ అధికారులు సూచించారు కేసవరం పంచాయతీ పరిధిలో పోలీస్ బలగాలు ఇప్పటికే సిద్ధంగా ఉన్నట్లు డీఎస్పీ తెలిపారు. పులి కదలికలు మండపేట నియోజకవర్గంలోని మండపేట మండలం వైపు వెళ్లే అవకాశం ఉన్నందున ఆయా ప్రాంతాల ప్రజలు, రైతులు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. రైతులు తమ ఆవులు, పశువులను ఇంటి వద్దనే ఉంచుకోవాలని, మేతకు బయటికి పంపవద్దని అధికారులు విజ్ఞప్తి చేశారు. పులి కదలికల నేపథ్యంలో అధికార యంత్రాంగం పూర్తిగా సిద్ధం చేయబడిందని తెలిపారు. ఇప్పటికే పూణే నుంచి ఒక నిపుణుల బృందం జిల్లాకు చేరుకోగా, నేడు మరో ప్రత్యేక బృందం జిల్లాకు చేరుకోనుంది. ప్రజలు ఎటువంటి పుకార్లు నమ్మవద్దని, అధికారిక సమాచారం మాత్రమే విశ్వసించాలని అధికారులు సూచించారు. ఎవరికైనా పులి జాడలు కనిపించినా లేదా అనుమానాస్పద కదలికలు గమనించినా, కుక్కల సమూహపు అరుపులు వినిపించినా, వెంటనే సమీప పోలీస్ లేదా రెవెన్యూ అధికారులకు సమాచారం ఇవ్వాలని కోరారు

# మద్యం దుకాణాలు బంద్




**మేడ్చల్ -- మల్కాజ్గిరి జిల్లా ప్రతినిధి ప్రజాబలం ఫిబ్రవరి 06:**మున్సిపాలిటిలు, మున్సిపల్ కార్పొరేషన్ ల సాధారణ ఎన్నికల 2026లో భాగంగా మేడ్చల్ మల్కాజిగిరి జిల్లాలోని మూడుచింతలపల్లి, ఆలియాబాదు, ఎల్లంపేట్ మున్సిపాలిటీలలో ఈ నెల 11న పోలింగ్, 13న కౌంటింగ్ నిర్వహిస్తున్నందున సంబంధిత మున్సిపాలిటి పరిధిలో మద్యం, కల్లు దుకాణాలు మూసివేయాలని మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా కలెక్టర్ మను చౌదరి ఆదేశించారు.

మూడుచింతలపల్లి, ఆలియాబాదు, ఎల్లంపేట్ మున్సిపాలిటీలలో ఈ నెల 11న పోలింగ్, 13న కౌంటింగ్ ఉన్నందున ఆయా మున్సిపాలిటీల పరిధిలో మున్సిపల్ ఎన్నికలు ముగియడానికి నిర్ణయించిన సమయానికి 48 గంటల ముందు పోలింగ్ ప్రాంతాలలో మద్యం, కల్లు దుకాణాల మూసివేయాలని, స్వేచ్ఛ, పారదర్శకంగా, శాంతియుతంగా ఎన్నికలు నిర్వహించడానికి తగిన సహాయ సహకారం అందించాలని సంబంధిత యాజమాన్యాలకు ఆదేశించారు. నిబంధనల ఉల్లంఘన, అవాంఛనీయ సంఘటనలు జరుగకుండా ఉండేందుకు తగిన బందోబస్తు ఏర్పాటు చేయాలని సూచించారు.

# విశ్వ బ్రాహ్మణ సంఘు భవన నిర్మాణానికి 2000 చదరపు గజాల స్థలం



**మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా ప్రతినిధి ప్రజాబలం ఫిబ్రవరి 06**:మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా కీసర మండలంలోని నాగారం గ్రామంలోని సర్వే నం 574 లోని స్థలాన్ని మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా అదనపు కలెక్టర్ విజయేందర్ రెడ్డి పరిశీలించారు. శుక్రవారం విశ్వ బ్రాహ్మణ సంఘు భవన నిర్మాణానికి ప్రభుత్వ భూమిని కేటాయించడానికి ప్రతిపాదించబడిన నాగారం గ్రామంలోని సర్వే నం 574 లోని 2000 చదరపు గజాల విస్తీర్ణంలో ఉన్న భూమిని కీసర తహసీల్దారు యాదగిరిరెడ్డితో కలిసి అదనపు కలెక్టర్ తనిఖీ చేసారు. ఈ పర్యటనలో సర్వేయర్ వినయ్ కుమార్, ఆర్ఐ విశ్వనాథ్ పాల్గొన్నారు.

# అక్రమ మద్యం సీజ్



**మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా ప్రతినిధి ప్రజాబలం ఫిబ్రవరి 06**:మున్సిపాలిటిలు, మున్సిపల్ కార్పొరేషన్ ల సాధారణ ఎన్నికల 2026 నేపథ్యంలో మేడ్చల్ మల్కాజిగిరి జిల్లాలోని అలియాబాద్ మున్సిపాలిటిలోని లాల్ గాడి మలక్పేట్ లో ఫ్లైయింగ్ స్క్వాడ్ బృందం తనిఖీ చేయగా ం.అరవింద్ రెడ్డి ా/నీ దామోదర్ రెడ్డి ఇంట్లో అక్రమంగా నిల్వ ఉన్న 6.75 లీటర్ల మద్యం ను అలియాబాద్ ఫ్లైయింగ్ స్క్వాడ్ బృందం, పోలీసు అధికారులు సీజ్ చేసారు. అనంతరం జీనో వ్యాలీ పోలీస్ స్టేషన్లో అప్పగించారు.

## 12 మున్సిపాలిటీ ఎన్నికల బరిలో ఉన్న కాంగ్రెస్ అభ్యర్థులను భారీ మెజారిటీతో గెలిపించండి

## గ్రేటర్ వరంగల్ కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్ రాజనాల శ్రీహరి



వరంగల్ ఫిబ్రవరి 6 వరంగల్ జిల్లా లోని 12 మున్సిపాలిటీ ఎన్నికల బరిలో ఉన్న కాంగ్రెస్ అభ్యర్థులను భారీ మెజారిటీతో గెలిపించాలని గ్రేటర్ వరంగల్ కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్ రాజనాల శ్రీహరి విజ్ఞప్తి చేసారు. శుక్రవారం మీడియా తో మాట్లాడుతూ 42 శాతం బీసీలకు అభ్యర్థులకు మున్సిపల్ టికెట్లు ఇచ్చారు బిజెపి గాని టిఆర్ఎస్ గాని 42 శాతం బీసీలకు టికెట్లు ఇవ్వలేదు రెండు పార్టీలు బీసీలకు మోసం చేసింది అందుకే ఉమ్మడి వరంగల్ జిల్లా కాంగ్రెస్ కార్యకర్తలు కాంగ్రెస్ నాయకులు అందరూ కలిసి 12 మున్సిపాలిటీ కాంగ్రెస్ అభ్యర్థులను భారీ మెజార్టీతో గెలిపించగలరని గ్రేటర్ వరంగల్ కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్ రాజనాల శ్రీహరి విజ్ఞప్తి చేసారు. ఈ సమావేశం లో వరంగల్ జిల్లా కాంగ్రెస్ కార్యదర్శి పోలేపాక ప్రసాద్. అమర్నాథ్ తదితరులు పాల్గొన్నారు.

# అంబర్ నగర్ బస్తి ఎన్నికలకు నామినేషన్ దాకలు



సికింద్రాబాద్ ఫిబ్రవరి 6 ఈ నెల 22 న జరిగే సికింద్రాబాద్ నియోజకవర్గం లోని అంబర్ నగర్ బస్తి ఎన్నికలకు గాను నేడు బండి నాగరాజు ప్యానల్ నామినేషన్ దాకలు చేసింది.జిహెచ్ఎంసి ఆదీశాలమేరకు శుక్రవారం అంబర్ నగర్ బాల్ వాడి స్కూల్ లో అధ్యక్షులుగా బండి నాగరాజు, ఉపాధ్యక్షులుగా ప్రమోద్, ప్రధాన కార్యదర్శిగాఎల్ సాయి కుమార్, సెక్రటరీగా రోహిత్, కోశాధికారిగా వరలక్ష్మిలు నామినేషన్లు దాకలు చేసారు. స్క్రీనింగ్ కమిటీ సభ్యులు గా స్టిఫెన్,లింగమయ్య వ్యవహరించారు.

## తెలంగాణ ఉద్యమ కారుల కి ఇచ్చిన హామీలను త్వరలో అమలు

### సిఎం రేవంత్ రెడ్డి , పొన్నం ప్రభాకర్ టిపిసిసి అధ్యక్షులు మహేష్ గౌడ్ లకు తెలంగాణ ఉద్యమ కారుల పాలాభిషేకం




హైదరాబాద్ ఫిబ్రవరి 15 ;తెలంగాణ ఉద్యమ కారుల కి ఇచ్చిన హామీలను త్వరలో అమలు చేయనున్న తెలంగాణ ప్రభుత్వం కు తెలంగాణ ఉద్యమ కారుల ఫోరమ్ ధన్యవాదములు తెలిపింది.ఈ మేరకు శుక్రవారం బషీర్ బాగ్ ప్రెస్ క్లబ్ లో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, మంత్రి పొన్నం ప్రభాకర్ , టిపిసిసి అధ్యక్షులు మహేష్ గౌడ్ చిత్రపటాలకు పాలాభిషేకం చేసారు.ఈ కార్యక్రమం లో తెలంగాణ ఉద్యమ కారుల ఫోరమ్ నాయకులు నాయకురాలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు. ఈసందర్భంగా ఫోరమ్ చైర్మన్ డా చీమ శ్రీనివాస్ మాట్లాడుతూ కెసిఆర్ తెలంగాణ ఉద్యమ కారుల ను పూర్తిగా విస్మరించితే గత అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ మేనిఫెస్టో లో తెలంగాణ ఉద్యమ కారుల కి 250 గజాల ఇంటి స్థలం పెన్షన్ సౌకర్యం హామీల ను పెట్టటం జరిగింది. ఇచ్చిన హామీలను అమలు పై టిపిసిసి అధ్యక్షులు మహేష్ గౌడ్ గత శాసన మండలి లో ప్రస్తావించటం జరిగింది. మంత్రి వర్యులు పొన్నం ప్రభాకర్ గారు హామీలను అమలు ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళతామని ప్రకటన చేయటం జరిగింది. ఈనెల లో హామీల అమలు ను ప్రారంభించాలని ముఖ్యమంత్రి గారు భావిస్తున్నట్లు సమాచారం తో వారికి తెలంగాణ ఉద్యమ కారుల తరపున ధన్యవాదాలు తెలిపారు.తెలంగాణ రాష్ట్ర సాధన ఎవరో ఒక్కరి వల్ల రాలేదు 1200 మంది పైగా ఆత్మ బలిదానాలు తో వేలాది మంది ఉద్యమ కారుల ఉద్యమాలు పోరాటాల వల్ల వచ్చింది.త్యాగాలు ఉద్యమ కారులు చేస్తే భోగాలు రాజకీయ నాయకులు అనుభవించారు. తెలంగాణ సెంటిమెంట్ ను వాడుకొని వేల కోట్లు సంపాదించుకొని ఉద్యమ కారుల ను విస్మరించిన వాళ్ళని మరొక సారి నమ్మొద్దని పిలుపునిచ్చారు. అన్ని రాజకీయ పార్టీలు తెలంగాణ ఉద్యమ కారుల కి ప్రాధాన్యత ను ఇవ్వాలని కోరారు.ఈ కార్యక్రమం లో పాల్గొన్న వాళ్ళ దయానంద్. జగన్ యాదవ్. కొండా స్వామి. నాగ జ్యోతి.రజనీకాంత్.సంధ్యారెడ్డి. జయ. సమ్మెట గౌడ్. బింగి రాజు భూపాల్.బాల నరసింహ.శివ కుమార్ నేత.జోగు అంజయ్య.చంద్ర శేఖర్.భానుప్రకాష్ రెడ్డి .గుప్తా. గొల్ల పల్లి నాగ రాజు . మంజూష తదితేరులు పాల్గొన్నారు.

# గడ్చిరోలిలో ఎన్ కౌంటర్ ముగ్గురు మావోయిస్టులు మృతి



రాయ్ పూర్ ఫిబ్రవరి 6 (ఎక్స్ ప్రెస్ న్యూస్ );: మహారాష్ట్ర- ఛత్తీస్ గఢ్ సరిహద్దుల్లోని గడ్చిరోలిలో భమ్రగడ్ తాలూకా ఫడేవా అటవీప్రాంతంలో ఎన్ కౌంటర్ జరిగింది. ముగ్గురు మావోయిస్టులు మృతి చెందారు. గురువారం నుంచి భద్రతా బలగాలు, మావోయిస్టుల మధ్య జరుగుతున్న ఈ ఎదురుకాల్పుల్లో ఒక పోలీసు అధికారి ప్రాణాలు కోల్పోగా మరొకరు తీవ్రంగా గాయపడ్డారు. ఘటనా స్థలం నుంచి భారీగా మందుగుండు సామాగ్రి, ఎకె 47 రైఫిళ్లను పోలీసులు స్వాధీనం చేసుకున్నారు.

# దేవుడిపై ఒట్టేసి రైతులను మోసం చేసిన పాపాత్ముడు రేవంత్‌రెడ్డి : హరీష్‌రావు



హైదరాబాద్(జిన్నారం)ఫిబ్రవరి 6: మాజీ మంత్రి, బీఆర్ఎస్ శాసనసభాపక్ష ఉపనేత హరీష్‌రావు పటాన్‌చెరువు నియోజకవర్గంలోని జిన్నారం మున్సిపాలిటీలో శుక్రవారం పర్యటించారు. జిన్నారం గ్రామం వాకిటి వద్ద స్థానికులతో ముచ్చటించిన ఆయన.. కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలను మోసం చేస్తున్న తీరును ఎండగట్టారు. తాము అధికారంలో ఉన్నప్పుడు జిన్నారం గ్రామం గ్రామపంచాయతీగానే ఉండాలని కోరుకున్నామని, మున్సిపాలిటీ అయితే ప్రజల మీద పన్నుల భారం పడుతుందని ఆపామని చెప్పారు.కానీ కాంగ్రెస్ ప్రభుత్వం రాగానే జిన్నారంను మున్సిపాలిటీ చేసి మీ మీద పన్నుల భారం మోపిందని, ఇప్పుడు ఎవరికి ఓటేద్దాం..? అని ఓటర్లను ప్రశ్నించారు. మనల్ని మంచిగా చూసుకున్న వాళ్ళకు, మన భారాన్ని తగ్గించే వాళ్ళకే ఓటేద్దామని అన్నారు. కేసీఆర్ రూ.200 ఉన్న పెన్షన్‌ను రూ.2000 చేస్తానని హామీ ఇచ్చారని, అధికారంలోకి వచ్చిన మొదటి నెలలోనే ఆ హామీని నెరవేర్చారని చెప్పారు. రేవంత్ రెడ్డి రూ.4000 ఇస్తానని చెప్పి రెండేళ్లు గడిచినా ఇవ్వడం లేదని విమర్శించారు. ఏపీలో చంద్రబాబు రూ.4000 ఇస్తానని చెప్పి ఇస్తున్నాడు కదా? మరి ఇక్కడ రేవంత్ రెడ్డికి ఎందుకు చేతులు రావడం లేదు..? అని ప్రశ్నించారు.మహాలక్ష్మి పథకం కింద నెలకు రూ.2500 ఇస్తానని చెప్పి రేవంత్ రెడ్డి మోసం చేశాడని హరీష్‌రావు విమర్శించారు. ఈ 24 నెలల్లో ఒక్కో మహిళకు ప్రభుత్వం రూ.60,000 చొప్పున బాకీ పడిందని అన్నారు. కేసీఆర్ ఉన్నప్పుడు బతుకమ్మకు ప్రతి మహిళకు చీర ఇచ్చేదని, రేవంత్ రెడ్డి వచ్చాక చీర లేదు, గాజులు లేవని చెప్పారు. ఏదో గ్రూపులో ఉన్న కొద్దిమందికి ఇచ్చి చేతులు దులుపుకున్నాడని అన్నారు. ఫ్రీ బస్సు అని చెప్పి మగవాళ్లకు టికెట్ రేట్ డబుల్ చేశాడని తెలిపారు. ఆడోళ్ళకు సీటు దొరక్క తిప్పలు పడుతున్నారని చెప్పారు. రేవంత్ రెడ్డి వచ్చాక 5 పంటలు వస్తే.. రెండింటికి ఇచ్చి మూడింటికి రైతుబంధు ఎగ్గొట్టాడని విమర్శించారు.టేసిన వాళ్లకే రైతుబంధు ఇస్తా, శాటిలైట్‌లో చూసి ఇస్తా అని కొత్త నిబంధనలు పెట్టి రైతులను గోస పెడుతున్నాడని రేవంత్‌రెడ్డిపై హరీష్‌రావు మండిపడ్డారు. దేవుడి మీద ఒట్టు వేసి రుణమాఫీ చేస్తానని చెప్పి మాట తప్పిన పాపాత్ముడు రేవంత్ రెడ్డి అని విమర్శించారు. ఏ ఊర్లో చూసినా సగం మందికి కూడా రుణమాఫీ కాలేదన్నారు. ఈ మున్సిపల్ ఎన్నికల్లో మీరు కారు గుర్తుకు ఓటు గుద్దితే.. రేవంత్ రెడ్డికి గూబ గుయ్యిమనాలె అని పిలుపునిచ్చారు. అప్పుడే భయపడి హామీలైనా అమలు చేస్తాడని అన్నారు. ఓటుకు 5 వేలు ఇస్తామంటారని, అవి తీసుకొని మోసపోవద్దని హెచ్చరించారు. మహిళలకు రావాల్సిన రూ.60,000, అవ్వ తాతలకు రూ.4000 పెన్షన్ రావాలంటే బీఆర్ఎస్ గెలవాలని అన్నారు.అవ్వతాతలు పెన్షన్ అడిగితే లాగుల తొండలు ఇడిసిపెడతా అంటాడని, మహిళలు హామీల గురించి అడిగితే మెడలో పేగులు వేసుకుంటా అంటాడని, తులం బంగారం ఏదని అడిగితే గుడ్లు పీకి గోటీలు ఆడుతా అంటాడని హరీష్‌రావు సీఎంను విమర్శించారు. ప్రశ్నిస్తే కళ్లు నెత్తికెక్కి మాట్లాడుతున్నాడని మండిపడ్డారు. ఈ ఎన్నికల్లో ఓటుతో బుద్ధి చెప్పి సీఎం అహంకారాన్ని దించాలని పిలుపునిచ్చారు. రెండేళ్లు ఓపిక పట్టాలని, వచ్చేది మళ్ళీ కేసీఆర్ ప్రభుత్వమేనని అన్నారు. జిన్నారం సమస్యలు పరిష్కరించుకుందామని చెప్పారు. రేవంత్ రెడ్డి ముస్లింలకు ఒక్క రూపాయి పని కూడా చేయలేదని, కాబట్టి అందరూ ఏకమై కారు గుర్తు అభ్యర్థులను గెలిపించాలని కోరారు.

# వైసిపి పై కూటమి బ్రహ్మాస్త్రం సిద్ధం

విజయవాడ, ఫిబ్రవరి 6, ఏపీ విషయంలో భారతీయ జనతా పార్టీ ప్రత్యేకంగా దృష్టి పెట్టినట్లు తెలుస్తోంది. ఇటీవల డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ ఢిల్లీ పర్యటనకు వెళ్లిన సంగతి తెలిసిందే. ప్రత్యేకంగా కేంద్ర హోం శాఖ మంత్రి అమిత్ షా తో సమావేశం కావడం వెనుక భారీ వ్యూహం ఉన్నట్లు తెలుస్తోంది. ఢిల్లీ పర్యటన నుంచి వచ్చిన వెంటనే పవన్ కళ్యాణ్ సీఎం చంద్రబాబుతో సమావేశం అయ్యారు. వారిద్దరి మధ్య సుదీర్ఘ భేటీ కొనసాగింది. ఇది సాధారణ భేటీ కాదని.. వైయస్సార్ కాంగ్రెస్ పార్టీని కూకటి వేళ్ళతో పెకిలించే భారీ వ్యూహంతో జరిగిన సమావేశం అని పొలిటికల్ వర్గాల్లో ప్రచారం నడుస్తోంది. రాష్ట్ర రాజకీయాల్లోని ప్రకంపనలు సృష్టిస్తోంది. ముమ్మందు వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ చాలా అంశాల్లో టార్గెట్ అయ్యే అవకాశం ఉన్నట్లు ప్రచారం నడుస్తోంది.పవన్ ఢిల్లీ వెళ్లారు. అమిత్ షా తో భేటీ అయ్యారు. అటు నుంచి వచ్చిన వెంటనే జనసేన విస్తృత స్థాయి సమావేశం నిర్వహించారు. పార్టీ ఎమ్మెల్యేలతో పాటు ఎంపీలకు కీలక ఆదేశాలు ఇచ్చారు. వైయస్సార్ కాంగ్రెస్ పార్టీని ఎదుర్కొనే విషయంలో వైఫల్యాలను ప్రస్తావించారు. చివరకు తన సోదరుడు నాగబాబును సైతం తప్పు పడుతూ మాట్లాడినట్లు వార్తలు వచ్చాయి. తిరుమల లడ్డు వివాదానికి సంబంధించి ఎందుకు మాట్లాడలేదని కూడా ప్రశ్నించారు. అలా సొంత పార్టీ శ్రేణులను అప్రమత్తం చేసిన పవన్ కళ్యాణ్ సీఎం చంద్రబాబుతో సుదీర్ఘంగా భేటీ అయ్యారు. ఈరోజు మళ్లీ సీఎం చంద్రబాబు తో పాటు బిజెపి నేతలతో కూడా సంయుక్త సమావేశం నిర్వహిస్తున్నారు పవన్. తద్వారా వైయస్సార్ కాంగ్రెస్ పార్టీని టార్గెట్ చేసుకుంటూ భారీ వ్యూహం సిద్ధమవుతున్నట్లు స్పష్టమవుతోంది.నెయ్యి వివాదానికి సంబంధించి ప్రత్యేక దర్యాప్తు బృందం చేపట్టిన విచారణ, దానికి సంబంధించి ఛార్జ్ షీట్ కోర్టులో దాఖలు చేసింది. అయితే 36 మంది నిందితులుగా చూపింది. అందులో కల్తీ నెయ్యి సరఫరా చేసిన డైరీ యజమానులు, టిటిడి మాజీ ఉద్యోగుల పాత్ర బయటపడింది. నెయ్యి బదులు పామాయిల్ మిశ్రమాన్ని, కెమికల్స్ ను వాడి కోట్లాదిమంది భక్తుల నమ్మకాన్ని తాకట్టు పెట్టిన వారిని అరెస్టు చేయడం ద్వారా ప్రభుత్వం బలమైన సందేశాన్ని పంపాలని నిర్ణయించింది. కేవలం అరెస్టులకి పరిమితం కాకుండా.. గత ప్రభుత్వంలోని కీలక నేతల ప్రమేయంపై ఆధారాలను ప్రజల ముందు ఉంచే ఆలోచనలో ఉంది కూటమి.ఒక్క మాటలో చెప్పాలంటే వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ హిందూ వ్యతిరేక విధానాలను ప్రజల ముందు ఉంచే ప్రయత్నం చేయనుంది కూటమి. ఈ అంశాన్ని కేవలం ఒక కేసుగా మాత్రమే కాకుండా.. హిందూ ధర్మ పరిరక్షణ కోణంలో సామాన్య భక్తుల దగ్గరకు తీసుకెళ్లాలని చంద్రబాబుతో పాటు పవన్ కళ్యాణ్ భావిస్తున్నారు. వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ చేస్తున్న ఎదురుదాడిని సమర్థవంతంగా తిప్పి కొట్టడమే కాకుండా.. వారు చేసిన తప్పులను ప్రజల వద్ద చర్చించేలా ప్రచార వ్యూహాన్ని రూపొందిస్తున్నట్లు తెలుస్తోంది. త్వరలో ప్రజాక్షేత్రంలో భారీ బహిరంగ సభలు లేదా ధర్మరక్షణ యాత్రల ద్వారా ప్రజలకు వాస్తవాలను వివరించే అవకాశం ఉంది. ఈ విషయంపైనే పవన్ కళ్యాణ్ కేంద్ర హోం మంత్రి అమిత్ షా తో చర్చించారని.. ఆయన గ్రీన్ సిగ్నల్ ఇచ్చిన తర్వాత పవన్ ఈ విషయంపై సీఎం చంద్రబాబుతో చర్చించారని.. ఈరోజు రాష్ట్ర బిజెపి నేతలతో కలిసి భారీ వ్యూహరచన చేయనున్నట్లు తెలుస్తోంది. మొత్తానికి అయితే వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ గట్టిగానే టార్గెట్ అవుతుందన్నమాట.

# జగన్ మారినట్టేనా
# సామాన్యులకు దొరకని అపాయింట్ మెంట్



గుంటూరు, ఫిబ్రవరి 6, వైసీపీ అధినేత వైఎస్ జగన్ పార్టీ కోసం కష్టపడి పనిచేసే వారిని గుర్తించాలి. తాడేపల్లి కేంద్ర కార్యాలయానికి వచ్చి కలసి ఫొటోలు దిగి స్టేటస్ గా పెట్టుకున్న వారికే పదవులు ఇవ్వకుండా గ్రామాల్లో ఎవరు నిజంగా కష్టపడుతున్నారు? ఎవరికి జనంలో బలం ఉందన్నది చూడాలి. అది తెలుసుకోవాలంటే కేవలం కోటరీమీదనో.. స్థానిక నాయకుల మీదనో ఆధారపడితే మళ్లీ చరిత్ర పునరావృతమవుతుంది. ఎందుకంటే నాడు జరిగిన తప్పులే మళ్లీ జరగకుండా ఉండాలంటే పార్టీలో అంతర్గత ప్రజాస్వామ్యం పెరగాలని కోరుకుంటున్నారు. సుదూర ప్రాంతాల నుంచి జగన్ ను తాడేపల్లి కార్యాలయానికి కలవడానికి వచ్చిన వాళ్లకు ఇప్పటికీ జగన్ అపాయింట్ మెంట్ దొరకడం లేదు.జగన్ బయటకు వెళితే కార్యకర్తలు బాగానే వస్తున్నారు. వారు వస్తున్నది కూడా యాభై శాతం జగన్ మీద అభిమానం అయితే..మిగిలిన యాభై శాతం స్థానిక నాయకుల మీదన్న విషయం గుర్తుంచుకోవాలంటున్నారు. వైసీపీలో లో ఎప్పుడు నిజంగా కష్టపడే వాడికి ఫలితం దక్కేది ఎప్పుడంటూ సోషల్ మీడియా వేదికగా కార్యకర్తలు ప్రశ్నిస్తున్నారు. క్షేత్రస్థాయిలో ప్రతి నియోజకవర్గంలోనూ రెండు మూడు వర్గాలున్నాయి. మాజీ ఎంపీ వర్గం, మాజీ ఎమ్మెల్యే వర్గం, జగన్ కి వ్యక్తిగత పరిచయం అని చెప్పుకునే మరొక వర్గం ఇలా మూడు గ్రూపులుగా అన్ని గ్రామాల్లో విడిపోయి తమ వర్గాల వారికి పదవులు ఇప్పించుకోవడానికి తీవ్రంగానే ప్రయత్నిస్తున్నారుపార్టీ పదవుల నుంచి అన్నీ వారు చెప్పిన వారికే నాయకత్వం కూడా ఇస్తుండటంతో అసలైన, సిసలైన కార్యకర్త మాత్రం డీలా పడిపోయాడు. నియోజకవర్గ పదవులు వేసే క్రమంలో మూడు వర్గాల మధ్య విభేదాలు నెలకొన్నాయి. దీంతో మూడు గ్రూపులుగా విడిపోయి నియోజకవర్గాల్లో వైసీపీ కార్యకర్తలు క్రాస్ రోడ్స్ లో ఉన్నారు. జగన్ వచ్చినప్పుడు అందరూ కలసి కట్టుగా కనిపిస్తున్నా ఆ తర్వాత మాత్రం ఎవరికి వారే అన్నట్లు వ్యవహరిస్తున్నారు. ఎవరికి ఏ పదవి ఇవ్వాలని అనుకున్న దానికి ఇద్దరు ముగ్గురు పోటీ పడుతున్నారు. కార్యకర్తల అభీష్టాన్ని తెలుసుకొని ఇస్తే ప్రజాస్వామ్య బద్ధంగా ఎంపిక చేస్తే ఫలితం ఉంటుంది. అంతే తప్ప ఎవరో సిఫార్సుతో పదవులు ఇస్తే పార్టీ అధికారంలోకి రావడం కష్టమే. ఇప్పటికైనా జగన్ తెలుసుకోవాలి.

# శ్రీనివాసుడితో గేమ్స్..

తిరుమల, ఫిబ్రవరి 6, తిరుమల లడ్డూ తయారీలో కల్తీ జరిగిందా? అన్నది పక్కన పెడితే భక్తుల మనోభావాలతో మాత్రం రాజకీయ నేతలు ఆటాడుకుంటున్నాయి. ఏడు కొండల వాడితో గేమ్స్ ఇప్పటి నుంచి కాదు దాదాపు ఏడాదిన్నర క్రితమే ప్రారంభమయింది. పాలకులయినా.. ప్రతిపక్షమయినా భక్తుల మనోభావాల పట్ల జాగ్రత్తగా ఉండాల్సి ఉంటుంది. రాజకీయ ప్రయోజనాలు నేడు వస్తాయి. లేకుంటే రావు. అంతే తప్ప కొన్ని వందల దశాబ్దాల నాటి చరిత్ర ఉన్న తిరుమల లడ్డూ ప్రసాదం విషయంలో మాత్రం పాలక, ప్రతిపక్షాలు భక్తులను పట్టించుకోకుండా రాజకీయ పరమావధిగానే ప్రయాణం చేస్తున్నాయి. ఒక రకంగా ఏడుకొండల వాడిని ఓట్లు తెచ్చి పెట్టే ఒక సాధనంగా భావిస్తున్నాయనుకోవచ్చు.నిజానికి సుప్రీంకోర్టు స్పష్టంగా చెప్పింది. తిరుమల లడ్డూ కల్తీ విషయంలో ఎలాంటి వివాదాలు చేయవద్దని, ఎలాంటి వ్యాఖ్యలు చేయవద్దని స్పష్టమైన ఆదేశాలు జారీ చేసింది. అయినా సరే ఒకిరిని మించి మరొకరు ఈ లడ్డూ ప్రసాదం విషయంలో తప్పటడుగులు వేస్తున్నారు. ఈ వివాదాన్ని సిట్ ఛార్జిషీట్ తర్వాత వదిలేస్తే సరిపోయేది. కానీ దానిని పట్టుకుని లాగినంత మాత్రాన దక్కే ప్రయోజనం మాత్రం ఎవరికీ ఉండకపోవచ్చు. తిరుమల లడ్డూ తయారీ 350 ఏళ్లకు పైగానే సాగుతుంది. ఏ పార్టీ అధికారంలో ఉన్నప్పటికీ లడ్డూ తయారీలో మాత్రం కల్తీ చేయడానికి సాహసించవు. కావాలంటే వేరే మార్గంలో డబ్బులు దండుకునే మార్గం చూసి ఉండవచ్చు కానీ, భక్తులకు అందించే ప్రసాదంలో మాత్రం అటువంటి నీచ చర్యలకు ఎవరూ పాల్పడరు. చివరకు సరఫరా చేసే కంపెనీలు సయితం లాభాపేక్షతో పాటు ఆధ్యాత్మికతతో ఉంటాయన్నది వాస్తవం.?సుప్రీంకోర్టు స్వయంగా జోక్యం చేసుకుని, సీబీఐ పర్యవేక్షణలో సిట్ విచారణ జరుపుతుంటే, దానికి సమాంతరంగా రాష్ట్ర ప్రభుత్వం మరో విచారణ కమిటీని వేయడం అంటే దీనిని లాగేందుకే పాలక పక్షం సిద్ధమయింది. ?కల్తీ జరిగింది అనేది వాస్తవమే అని సిట్ చార్జిషీట్ లో పేర్కొంది. అది సింథటిక్ నెయ్యి అని, అందులో చుక్క పాలు గానీ మీగడ గానీ లేవని తేలింది. అదొక ఘోరమైన నేరం అనడంలో సందేహం లేదు. అయితే ఆ నేరస్తులను శిక్షించడానికి సిట్ నివేదిక సరిపోతుంది.

మళ్లీ కమిటీ వేసి సుదీర్ఘంగా సాగదీయడమే పనిగా పాలకపక్షం పెట్టుకున్నట్లు కనిపిస్తుంది. తిరుమలలో భక్తుల రద్దీ తగ్గలేదు. అంటే ప్రజలు నమ్మడం లేదనే అనుకోవాల్సిందని గుర్తుంచుకోవాలి. సిట్ నివేదిక ప్రకారం బాధ్యులైన వారిపై చర్యలు తీసుకోవాలని, అంతే తప్ప ఇక సాగదీయడం శ్రేయస్కరం కాదన్నది గుర్తుంచుకోవాలి.

# బెంగళూరు టూ చెన్నై ....

తిరుపతి, ఫిబ్రవరి 6, ఏపీలో మరో కొత్త రైల్వే లైన్ పనులు చాలాకాలంగా నిలిచిపోయాయి. భూసేకరణ పూర్తి చేసినా సరే.. రైతులకు నష్టపరిహారం చెల్లించకపోవడంతో పనులు ఆగాయి. 15 ఏళ్ల క్రితం చిత్తూరు జిల్లా కుప్పం నుంచి కర్ణాటకలోని మారికుప్పం వరకు కొత్త రైల్వే ట్రాక్ ప్లాన్ చేశారు. కర్ణాటకలో పనులు వేగంగా జరుగుతుంటే.. ఏపీలో మాత్రం ఆగాయి. ఈ రైల్వే లైన్ పూర్తి చేస్తే మరిన్ని రైళ్లు నడిపే అవకాశం ఉంటుంది.ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం రాష్ట్రవ్యాప్తంగా కొత్త రైల్వే లైన్ ప్రాజెక్టులపై ఫోకస్ పెట్టింది. కేంద్రం సహకారంతో నిధులు తీసుకొచ్చి పనులు పరుగులు పెట్టిస్తున్నారు. ఎన్నో ఏళ్లుగా ఆలస్యం అవుతున్న మరో కీలకమైన రైల్వే లైన్ పనులలో కీలక ముందడుగు పడింది. చిత్తూరు జిల్లాకు సంబంధించిన కుప్పం-మారికుప్పం (కర్ణాటక) కొత్త రైల్వే ట్రాక్ పనులు మరింత వేగవంతం చేశారు. ఈ రైల్వే లైన్ సమీపంలో 30 కిలో మీటర్లు వెళితే కర్ణాటక వస్తుంది.. ఇటు తమిళనాడు కూడా ఉంటుంది. కుప్పం రైల్వే స్టేషన్ కూడా చెన్నై-బెంగళూరు రైలు మార్గంలోనే ఉంది. ఈ స్టేషన్ మీదుగా రోజూ రైళ్లు పరుగులు తీస్తూనే ఉంటాయి. ఒక్కమాటలో చెప్పాలంటే కుప్పం రైల్వే స్టేషన్ మూడు రాష్ట్రాలకు సరిహద్దుగా ఉంది. అందుకే ఈ స్టేషన్‌ను ప్రస్తుతం అమృత్ భారత్‌లో భాగంగా అభివృద్ధి పనులు చేపట్టారు. ఇప్పుడు కుప్పం మారికుప్పం (కర్ణాటక) మధ్య కొత్త రైల్వేట్రాక్ పనులు పూర్తి చేసి.. త్వరగా అందుబాటులోకి తీసుకొస్తే ప్యాసింజర్ రైళ్ల సంఖ్య పెరుగుతుంది అంటున్నారు.2011లో 23.7 కి.మీ పొడవున కుప్పం-మారికుప్పం మధ్య కొత్తగా రైల్వే ట్రాక్ నిర్మాణం చేసేందుకు ప్రతిపాదనలు తెరపైకి వచ్చాయి. ఈ మేరకు అధికారులు భూసేకరణ కోసం ప్రతిపాదనల్లో భాగంగా.. గుడుపల్లె మండలం పరిధిలోని గ్రామాల్లో 238.50, కుప్పం మండలంలోని గ్రామాల్లో 9.15 ఎకరాలు భూసేకరణ చేయాలని నిర్ణయించారు. నాలుగేళ్ల క్రితం భూ సేకరణ కోసం ఆదేశాలు ఇచ్చారు. అయితే కర్ణాటక ప్రాంతంలో భూసేకరణ పనులు పూర్తి చేసుకుని మారికుప్పం నుంచి చిత్తూరు సరిహద్దు వరకు పనులు వేగవంతం చేశారు. ఏపీ పరిధిలో మాత్రం ఈ రైల్వే ట్రాక్‌కు సంబంధించి పనులు చేయలేదు. గత ప్రభుత్వ హయంలో రైతులకు నష్టపరిహారం చెల్లించడంలో జాప్యం జరిగింది. కూటమి ప్రభుత్వం రైతులకు నష్టపరిహారం చెల్లించింది.. ఇంకా కొందరికి చెల్లించాల్సి ఉంది.ఈ కొత్త రైల్వే ట్రాక్‌కు సంబంధించి ఏపీ పరిధిలోని గుడుపల్లె, కుప్పం మండలాల్లో భూసేకరణ పూర్తి చేశామని అధికారులు చెబుతున్నారు. రైతులకు రూ.1.68 కోట్లు పరిహారం చెల్లించాల్సి ఉందని.. వారికి డబ్బులు చెల్లించిన తర్వాత పనులు ప్రారంభిస్తామన్నారు. కర్ణాటకలోని మారికుప్పం రైల్వే స్టేషన్ నుంచి కొత్త ట్రాక్ ప్రారంభమవుతుంది (అత్తినత్తం, బిసానత్తం, పొగురుపల్లె, కోటచెంబగిరి, కుప్పిగానిపల్లె, అగరం, కనమనపల్లె, గుండ్లసాగరం, నక్కనపల్లె, మల్దేపల్లె) ఏపీలోని కుప్పం రైల్వే స్టేషన్ వరకు ఉంటుంది. అయితే రైతులకు ఆ పెండింగ్ నష్టపరిహారం డబ్బులు విడుదల చేస్తే పనులు మరింత వేగవంతం అవుతాయి అంటున్నారు. ఏపీ నుంచి కర్ణాటక, తమిళనాడు వైపు కీలకమైన రైల్వే లైన్ ఇదే.

## బీజేపీ వ్యూహాత్మక మౌనమా...

విజయవాడ, ఫిబ్రవరి 6, ఏపీలో టీడీపీ కూటమి ప్రభుత్వంలో బిజెపి ఒక భాగస్వామి. కానీ తమ ప్రభుత్వంతో వైసీపీ చెడుగుడు ఆడుకుంటే ఎదుర్కోవడంలో పెద్దగా ఆసక్తి చూపడం లేదు. ప్రస్తుతం తిరుమల ప్రసాదంలో కల్తీ నెయ్యి వ్యవహారంలో రాష్ట్రంలో పెద్ద ఎత్తున దుమారం రేగింది. ఇంత పెద్ద గొడవ జరిగి కూటమి ప్రభుత్వాన్ని జగన్మోహన్ రెడ్డి టార్గెట్ చేసుకుంటే బిజెపి మొక్కుబడిగా స్పందిస్తోంది. అయితే అది తిరుమల తిరుపతి దేవస్థానం పవిత్రత గురించి అన్న విషయాన్ని గుర్తించుకోవాలి బిజెపి. హిందూ ధర్మ పరిరక్షణ విషయంలో బిజెపి కఠినంగా ఉంది. కానీ తిరుమల తిరుపతి దేవస్థానం ఇష్యూలో వైసిపి ఇంతలా గలాటా చేస్తుంటే బిజెపి ఎందుకు ప్రేక్షక పాత్ర పోషిస్తోంది? అనేది అందరి సందేహం. కోట్లాదిమంది హిందువులు ఆరాధించే తిరుమల స్వామి వారి పట్ల.. వైసీపీ ఎన్నో అపచారాలు చేసింది. ఆ ప్రభుత్వ హయాంలో తప్పిదాలు జరిగాయి. అదే సమయంలో కేంద్రంలో బిజెపి ఉంది. ఇప్పుడు కేంద్రంలో అధికారంలో కొనసాగడంతో పాటు ఏపీలో కూటమి భాగస్వామిగా ఉంది. అయినా సరే పట్టకుండా వ్యవహరిస్తుండడం చూస్తుంటే ఏదో ఒక అనుమానం కలుగుతోంది.వైసిపి హయాంలో నెయ్యిలో కల్తీ జరిగిందని నిర్ధారణ అయింది. కూటమి ఆరోపిస్తున్నట్లు జంతు కొవ్వు కలిసిందని తేలకపోయినా.. కల్తీ జరిగిందన్న విషయం ప్రత్యేక దర్యాప్తు బృందం తేల్చింది. ఇటువంటి సమయంలో వైసీపీ ప్రజల ముందు తలదించుకొని దోషిగా నిలబడాలి. ఆ పని చేయకపోగా తిరిగి ఎదురు దాడి చేస్తోంది. తమకూటమి ప్రభుత్వంపై వైసీపీ ఎదురు దాడి చేస్తున్నా.. ఏపీ బీజేపీ నేతలు పెద్దగా స్పందించకపోవడం అనేది నిజంగా లోటు. జగన్మోహన్ రెడ్డి అన్యమతస్తుడని ఇదే బిజెపి చాలా సందర్భాల్లో ఆరోపణలు చేసింది. అటువంటి నేత పార్టీ ఇప్పుడు తిరుమల లో ఆటలాడుతుంటే.. ఆ పేరుతో రాజకీయ సంక్షోభం సృష్టిస్తుంటే బిజెపి ప్రేక్షక పాత్ర చాలా బాధాకరం.ఏపీ విషయంలో బిజెపి ఏదో ఒక వ్యూహంతో ఉన్నట్లు అర్థమవుతోంది. రాష్ట్రంలో మత రాజకీయాలు ముదిరితేనే బిజెపికి పట్టు లభిస్తుందనే ఆలోచనతోనా? ఆ వ్యూహంలో భాగంగానే జగన్మోహన్ రెడ్డిని పావుగా వాడుకుంటుందా? అందుకే జగన్ పట్ల మెతక వైఖరి ప్రదర్శిస్తోందా? అయితే బిజెపి మౌనంగా ఉండడం చూసి జగన్మోహన్ రెడ్డి తనకు అండగా ఉందన్న బ్రహ్మలోరిచ్చిపోతున్నారా? అనేది తెలియాల్సి ఉంది. అయితే బిజెపి హై కమాండ్ సూచనతోనే రాష్ట్ర బిజెపి నేతలు వైసిపి విషయంలో ప్రేక్షక పాత్ర పోషిస్తున్నారు అన్నది అనుమానం. కూటమి అధికారంలోకి వచ్చిన తర్వాత రాష్ట్ర అభివృద్ధి విషయంలో బిజెపి ఎనలేని ప్రాధాన్యమిస్తోంది. రాష్ట్ర ప్రభుత్వానికి సహకరిస్తోంది. కానీ అమరావతి, తిరుమల, పారిశ్రామిక పెట్టుబడులు, మెడికల్ కాలేజీల అంశాలపై అడ్డుపడుతుంటే.. ప్రశాంతంగా ఉన్న రాష్ట్రాన్ని గందరగోళంలో నడుతుంటే బిజెపి పట్టించుకోకపోవడం ఏపీ ప్రజల వద్ద ఆ పార్టీకి మైనస్ గా మారే అవకాశం ఉంది. వ్యూహం ఉండవచ్చు కానీ.. దానివల్ల ఈ రాష్ట్రానికి ప్రయోజనం ఉండాలి. బిజెపి రాజకీయాల ఉండాలి. ఇక తెలుసుకోవాల్సింది బిజెపియే?.

# విశాఖపట్నం టు రాయ్‌పూర్ గ్రీన్ ఫీల్డ్ ఎక్స్‌ప్రెస్ హైవే

విశాఖపట్టణం, ఫిబ్రవరి 6, ఏపీ మీదుగా విశాఖపట్నం నుంచి రాయ్‌పూర్‌కు గ్రీన్ ఫీల్డ్ ఎక్స్‌ప్రెస్ హైవే నిర్మాణం జరుగుతోంది. ఈ మేరకు విశాఖపట్నం, అనకాపల్లి జిల్లాల్లో పులు వేగవంతం చేశారు. చిన్నయ్యపాలెం దగ్గర ఇంటర్ ఛేంజ్, సూరెడ్డి పాలెం దగ్గర డబుల్ ట్రంపెట్ కూడా నిర్మాణం చేస్తున్నారు. ఈ పనుల్ని వేగవంతం చేసి వచ్చే ఏడాది నాటికి పనులు పూర్తి చేయాలని భావిస్తున్నారు. ఈ హైవే అందుబాటులోకి వస్తే రాయ్‌పూర్ 6 గంటల్లో వెళ్లొచ్చంటున్నారు.ఆంధ్రప్రదేశ్ మీదుగా నిర్మిస్తున్న మరో గ్రీన్ ఫీల్డ్ ఎక్స్‌ప్రెస్ హైవే పనులపై కీలక అప్డేట్ వచ్చింది. విశాఖపట్నాన్ని రాయపూర్‌తో కనెక్ట్ చేసే ఈ ఆరు లైన్ల ఈ గ్రీన్ ఫీల్డ్ ఎక్స్‌ప్రెస్ హైవే పనులు సబ్బవరం-షీలానగర్ మధ్య వేగవంతం అయ్యాయి. ఈ హైవే పనుల్లో భాగంగా చిన్నయ్యపాలెం దగ్గర ఇంటరఛేంజ్ నిర్మాణం జరుగుతోంది. అలాగే సూరెడ్డిపాలెం సమీపంలో డబుల్ ట్రంపెట్ కూడా నిర్మాణం చేస్తున్నారు. అక్కడ భూమిని చదును చేసి ల్యాండ్ ఫిల్లింగ్, డ్రైనేజీల నిర్మాణానికి కాలువల్ని తవ్వుతున్నారు. రాత్రి, పగలు తేడా లేకుండా పెద్ద, పెద్ద మెషిన్ల సాయంతో కార్మికులు పనుల్ని చేపట్టారు.సబ్బవరం-షీలానగర్ మధ్య చేపట్టిన హైవే పనుల్లో భాగంగా.. అమృతపురం శివారు సూరెడ్డిపాలెం నుంచి షీలానగర్ మొత్తం 12.66 కిలోమీటర్ల మేర నిర్మాణం జరుగుతోంది. అయితే 8 కిలోమీటర్లు ఎలివేటెడ్ కారిడార్ నిర్మిస్తున్నారు. ఈ ఎలివేటెడ్ కారిడార్‌తో షీలానగర్ దగ్గర ఎన్‌హెచ్-16, విశాఖపట్నం పోర్టు రోడ్డుకు కనెక్ట్ చేస్తారు. గతంలోనే ఈ రోడ్డుకు నిధులు మంజూరైనా భూసేకరణ ఆలస్యం కావడంతో పనుల్లో కూడా జాప్యం జరిగింది. ఇప్పుడు అన్ని సమస్యలు పరిష్కారం కావడంతో పనులు మరింత ఊపందుకున్నాయి. విశాఖపట్నం-రాయ్‌పూర్ ఎక్స్‌ప్రెస్ హైవేను నాలుగు ప్యాకేజీలుగా పనులు చేపట్టారు. విజయనగరం జిల్లా కంటకాపల్లి నుంచి అనకాపల్లి జిల్లా సబ్బవరం వరకు నాలుగో ప్యాకేజీ కింద పనులు పూర్తి చేశారు. ఈ హైవే చిన్నయ్యపాలెం దగ్గర అనకాపల్లి-ఆనందపురం హైవేలో కలిసేలా ప్లాన్ చేశారు.రాయ్‌పూర్ వైపు నుంచి వచ్చే వాహనాలు కిలోమీటరు దూరంలో ఉండే సూరెడ్డిపాలెం వరకు అనకాపల్లి-ఆనందపురం హైవేలోనే ప్రయాణించాల్సి ఉంటుంది. అక్కడ డబుల్ ట్రంపెట్ నిర్మాణం జరుగుతోంది.. షీలానగర్ వైపు నుంచి వచ్చే వాహనాలు అనకాపల్లి, ఆనందపురం, రాయపూర్ వైపు వెళ్లేలా ఈ డబుల్ ట్రంపెట్ నిర్మాణం చేపట్టారు. 2027 చివరికి సబ్బవరం-షీలానగర్ మధ్య ఈ హైవే అందుబాటులోకి వస్తుందని భావిస్తున్నారు. ఈ హైవే అందుబాటులోకి వస్తే విశాఖలోని నేషనల్ హైవేపై భారీ వాహనాల రద్దీ తగ్గుతుందని అంచనా వేస్తున్నారు. అంతేకాదు ఈ హైవే మొత్తం అందుబాటులోకి వస్తే విశాఖపట్నం నుంచి రాయ్‌పూర్ 6 గంటల్లో వెళ్లొచ్చంటున్నారు.

ఫ్రీ సిగ్నల్ జర్నీ

విశాఖపట్నంలో ట్రాఫిక్ కష్టాలకు చెక్ పెట్టే దిశగా మరో ముందడుగు పడింది. నగరంలో కీలకమైన ఎన్ఏడీ కూడలి దగ్గర కాకానినగర్ దగ్గర ఆర్వోబీ ప్రారంభానికి సిద్ధమైంది. ఎయిర్‌పోర్టుకు వెళ్లేందుకు ఇబ్బందులు తొలగిపోతాయని చెబుతున్నారు. ఈ పనునలు ముగింపు దశలో ఉండగా.. ఈ ఆర్వోబీని ఈ నెలలోనే ప్రారంభించేందుకు ఏర్పాట్లు చేస్తున్నారు. కాకానినగర్ కూడలికి సమీపంలో అండర్ గ్రౌండ్ బ్రిడ్జి కూడా నిర్మించాలని నిర్ణయం తీసుకున్నారు.ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం కేంద్రం సాయంతో హైవేలు, రైల్వే ప్రాజెక్టుల్ని వేగవంతం చేసింది. విశాఖపట్నంలో కీలకమైన ఆర్వోబీ (రైల్ ఓవర్ బ్రిడ్జి) అందుబాటులోకి రాబోతోంది. నగరంలో కీలకమైన ఎన్ఏడీ కూడలికి వెళ్లేందుకు.. అక్కడి నుంచి ఎయిర్‌పోర్ట్‌కు వెళ్లేందుకు ఈజీగా ఉంటుంది. ఎన్ఏడీ ఫ్లై ఓవర్ నుంచి కాకానినగర్ కూడలికి వెళ్లేందుకు ఈ ఆర్వోబీ పనులు ముగింపు దశకు వచ్చాయి.. త్వరలో అందుబాటులోకి తీసుకొచ్చేందుకు ప్లాన్ చేస్తున్నారు. నగరంలో ట్రాఫిక్ ఇబ్బందులు కూడా తొలగిపోతాయంటున్నారు.వాస్తవానికి ఎన్ఏడీ ఫ్లై ఓవర్ నిర్మాణం చేపట్టిన సమయంలోనే ఆ ఆర్వోబీ కూడా రెండేళ్ల క్రితమే పూర్తి చేయాల్సింది. అయితే కోల్‌కతా-చెన్నై మెయిన్ లైన్‌లో నిర్మాణం చేయాల్సి ఉండటంతో అనుమతుల రాకపోవడంతో ఆలస్యం అయ్యింది. ఈ ఆర్వోబీని 18 మీటర్ల ఎత్తులో 210 మీటర్ల పొడవుతో రైలు పట్టాలపై నిర్మాణం చేశారు. ఆ ఆర్వోబీకి రెండు పక్కల అప్రోచ్ రోడ్లు కూడా ఉన్నాయి. ఎన్ఏడీ కూడలి నుంచి 200 మీటర్లు.. అటు ఎయిర్‌పోర్టు నుంచి రోడ్డులో 300 మీటర్ల పొడవుతో లింక్ చేస్తున్నారు. ఈ పనులు చివరి దశలో ఉన్నాయి.. ప్రస్తుతం ఎన్ఏడీ వైపు నుంచి మట్టి తవ్వి రోడ్డు నిర్మాణం, రెయిలింగ్ పనులు నిర్వహిస్తున్నారు. ఎయిర్‌పోర్ట్ వైపు తారు రోడ్డు పనుల చేస్తున్నారు. ఇక్కడ మొత్తం ఆరు రోడ్లు అందుబాటులోకి వస్తాయి. ఎన్ఏడీ ఫ్లై ఓవర్ కింద, పై నుంచి రాకపోకలకు అవకాశం ఉంటుంది.ఈ నెల 15 నుంచి ఆర్వోబీ అందుబాటులోకి తీసుకురావాలని భావిస్తున్నారు. దీని కోసం 24 గంటలూ పనులు కొనసాగుతున్నాయి.. అయితే కాకాని నగర్ కూడలి దగ్గర విప్ గణబాబు సూచనలతో అండర్ గ్రౌండ్ బ్రిడ్జి నిర్మిస్తున్నారు. కాకానినగర్ కూడలికి 100 మీటర్ల ముందు ఏర్పాటు చేస్తున్నారు. ఈ పనులు కూడా త్వరలోనే మొదలవుతాయని అధికారులు చెబుతున్నారు. ఈ బ్రిడ్జి కూడా పూర్తి చేస్తే సిగ్నల్ లేకుండానే రాకపోకలు సులభంగా ఉంటాయి అంటున్నారు. మొత్తం మీద నగరంలో ట్రాఫిక్ ఫ్రీ జర్నీకి ఈ ఆర్వోబీ కీలకంగా మారనునంది.

## ఆయిల్ సరే... రవాణా సంగతేంటీ

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 6, (న్యూస్ పల్స్) అగ్రరాజ్యం అమెరికా చమురు నిల్వలు ఎక్కడ ఉంటే.. ఆదేశంపై పట్టు సాధించేందుకు ప్రయత్నిస్తోంది. అవసరమైతే దాడిచేసి దేశం మొత్తాన్ని తమ ఆధీనంలోకి తెచ్చుకుంటోంది. ఇందులో భాగంగానే అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ వెనెజువెలాపై రహస్య ఆపరేషన్ నిర్వహించారు. అధ్యక్షుడు మదురో, ఆయన భార్యను కిడ్నాప్ చేయించి, న్యూయార్క్ కోర్టులో దోషులుగా నిలబెట్టారు. వెనెజువెలాలోని ఆయిల్ మొత్తాన్ని తన ఆధీనంలోకి తెచ్చుకున్నారు. అయితే వెనెజువెలా తాత్కాలిక ప్రభుత్వం కూడా అమెరికా ఆధిపత్యాన్ని అంగీకరించడం లేదు. దీంతో ఇటీవల భారత్‌కు వచ్చిన ఆదేశ మంత్రి భారత్‌తో కీలక ఒప్పందాలు చేసుకున్నా. ఇందులో ఆయిల్ కొనుగోలు ఒప్పందం కూడా ఉంది. అయితే ఈ క్రెడిట్ భారత్, వెనెజువెలాకు దక్కకుండా డొనాల్డ్ ట్రంప్ తన ఖాతాలో వేసుకునే ప్రయత్నం ప్రారంభించారు. భారత్‌తో కుదిరిన వాణిజ్య ఒప్పందం సందర్భంగా ఆయిల్ కొనుగోలుపై కీలక ప్రకటన చేశారు.అమెరికాతో వాణిజ్య ఒప్పందం అంగీకారంతో భారత్ వెనెజువెలా నుంచి ముడి చమురు కొనుగోళ్లు పెంచుతోంది. ఎస్‌బీఐ రీసెర్చ్ నివేదిక ప్రకారం, రష్యా దిగుమతులకు బదులు వెనెజువెలా ఎంచుకుంటే ఏటా 3 బిలియన్ డాలర్లు (రూ.27,000 కోట్లు) ఆదా అవుతుంది. వెనెజువెలా ముడి చమురు బ్యారెల్ ధర రూ.51 వద్ద ట్రేడ్ అవుతోంది. 10?12 డాలర్ల డిస్కౌంట్‌తో రవాణా, ఇతర ఖర్చులు తీస్తే కూడా పెద్ద ఆదా. రష్యా డిస్కౌంట్ స్థిరంగా ఉండకపోవచ్చని నివేదిక సూచిస్తోంది.వెనెజువెలా భౌగోళికంగా దూరం కారణంగా రవాణా సమయం పశ్చిమాసియా చమురుకు 5 రెట్లు ఎక్కువ. రష్యాకు కన్న రెంట్టింపు దూరం. దీంతో బీమా, రవాణా ఖర్చులు పెరుగుతాయి. మరోవైపు ఉక్రెయిన్ రష్యా యుద్ధం ముగిస్తే రష్యా డిస్కౌంట్ ఎత్తివేసే అవకాశం ఉంది. అప్పుడు భారత్‌పై భారం పడుతుంది. దీంతో మోదీ ప్రత్యామ్నాయ చర్యల్లో భాగంగా వెనెజువెలా ఆయిల్ కోసం చర్చలు జరుపుతున్నట్లు సమాచారం.అమెరికా ఒప్పందంతో వెనెజువెలా చమురు మార్పు భారత దిగుమతుల బిల్లును తగ్గిస్తుంది. రష్యా ఆధారాలు తగ్గడం జియోపొలిటికల్ రిస్కులను మెరుగు పరుస్తుంది. ఖర్చులు పరిగణించి మల్టీ సోర్సింగ్ వ్యూహం అవలంబిస్తే దీర్ఘకాల లాభం సాధ్యమే.

# ఒంటరి జంటల వీడియోలను రికార్డు..

## బ్లాక్ మెయిల్ చేస్తున్న ముఠా

విజయవాడ, ఫిబ్రవరి 6, ఎన్టీఆర్ జిల్లా నందిగామలో ఏకాంతంగా ఉండే జంటలను టార్గెట్‌గా చేసుకుంటున్న ముఠాను పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. ఒంటరి జంటల వీడియోలను రికార్డ్ చేస్తూ.. ఆ తర్వాత వారిని డబ్బులు డిమాండ్ చేస్తున్నట్లు పోలీసులు గుర్తించారు. ముఠా సభ్యులు ఒకరికొకరు గొడవపడుతూ పోలీసులకు దొరికిపోయారు. వీరి సెల్‌ఫోన్లు పరిశీలిస్తే అనేక వీడియోలు బయటపడినట్లు తెలిసింది. దీంతో వీరిని అదుపులోకి తీసుకుని ప్రశ్నిస్తున్నారు. ఈజీ మనీ.. సులభంగా డబ్బు సంపాదించే మార్గం ఎలా.. పని చేయకుండానే పైసలు సంపాదించటం ఎలా.. ఈ మధ్యకాలంలో ఈ తరహా ధోరణి ఎక్కువైపోయింది. ఈజీ మనీ కోసం ఆన్‌లైన్ బెట్టింగ్‌లకు పాల్పడి సర్వం కోల్పోయేవారు కొందరైతే.. అక్రమ మార్గంలో డబ్బు సంపాదించేందుకు చెడు మార్గాలు ఎంచుకునే వారు మరికొందరు. మొదటి రకం వారితో సమాజానికి పెద్ద నష్టం లేకపోవచ్చు.. ఎందుకంటే వారికి సొంత నష్టమే తప్ప..పక్కోడికి పోయేదేమీ లేదు. కానీ అక్రమ మార్గంలో డబ్బులు సంపాదించాలనుకునే వ్యక్తులతోనే అసలు సమస్య. అలాంటి ఘటనే ఎన్టీఆర్ జిల్లాలో చోటుచేసుకుంది. ఈ వ్యవహారం గురించి తెలుసుకున్నవారు ఈ రకంగా కూడా డబ్బులు సంపాదిస్తారా అని విస్తుపోతున్నారు.ఎన్టీఆర్ జిల్లా నందిగామలో ఈ మధ్య ఆకతాయిల ఆగడాలు శ్రుతిమించుతున్నా?యి. మద్యం మత్తులో నేరాలకు పాల్పడుతున్నారు. ఈ క్రమంలోనే ఓ కొత్త ముఠాను నందిగామ పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. ఈ గ్యాంగ్ అరాచకాలు తెలుసుకున్న పోలీసులు.. షాక్ తిన్నారు. అయితే ఈ గ్యాంగ్ వ్యవహారం ఎవరో ఫిర్యాదు చేస్తే కాకుండా వారి స్వయంకృతాపరాధంతో బయటకు వచ్చింది. కొంతమంది యువకులు గొడవపడుతున్నట్లుగా పోలీసులకు సమాచారం అందింది. దీంతో అక్కడకు చేరుకున్న పోలీసులు ఆ యువకులను అదుపులోకి తీసుకున్నారు. వారి సెల్‌ఫోన్లు స్వాధీనం చేసుకుని.. పరిశీలిస్తే పోలీసులు విస్తుపోయే వీడియోలు వెలుగు చూశాయి.మద్యానికి బానిసలుగా మారి.. ఈజీ మనీకి అలవాటు పడిన కొంతమంది యువకులు.. ఒంటరి జంటలను లక్ష్యంగా చేసుకుని అరాచకాలకు పాల్పడినట్లు పోలీసులు గుర్తించారు. ఖాళీ ప్రదేశాల్లో ఒంటరిగా ఉండే జంటలను గమనించటం.. వారిని దొంగచాటుగా వీడియోలు తీయటం మొదలుపెట్టిన ఈ ముఠా.. ఆ తర్వాత ఈ వీడియోలను చూపించి వారిని బ్లాక్ మెయిల్ చేసేవారు. వారి నుంచి డబ్బులు వసూలు చేసేవారు. పోలీసులు వీరి సెల్‌ఫోన్లు స్వాధీనం చేసుకుని పరిశీలిస్తే.. ఫోన్లలో ఇలాంటి వీడియోలు లభ్యమయ్యాయి. చాలా మంది జంటల నుంచి ఈ రకంగా డబ్బులు వసూలు చేసినట్లు పోలీసులు భావిస్తున్నారు.వాటాల పంపిణీలో గొడవలు రావటంతో రోడ్డుపై ఒకరికొకరు ఘర్షణకు దిగారు. ఈ సమయంలోనే పెట్రోలింగ్ డ్యూటీ నిర్వహిస్తున్న పోలీసులు వారిని అదుపులోకి తీసుకున్నారు. విచారణలో ఈ సంచలన విషయాలు వెలుగులోకి వచ్చాయి.

# జయలలిత ఆస్తులు వేలం

చెన్నై, ఫిబ్రవరి 6,తమిళనాడు మాజీ ముఖ్యమంత్రి, దివంగత నేత జయలలిత ఆస్తులపై ఆదాయ పన్ను శాఖ కీలక నిర్ణయం తీసుకుంది. పన్ను చెల్లించకపోతే ఆస్తులను వేలం వేస్తామని మద్రాస్ హైకోర్టుకు ఐటీ శాఖ వివరించింది. జయ ఆస్తులకు సంబంధించి ఐటీ శాఖకి సుమారు ఇరవై కోట్లు పన్ను చెల్లించాల్సి ఉంది. ఈ క్రమంలో జయ వారసులుగా ఉన్న దీప, దీపక్ ఇద్దరికి పన్ను చెల్లించాలని ఐటీ శాఖ నోటీసులు పంపించింది. ఐటీ శాఖ పంపించిన నోటీసులకు వ్యతిరేకంగా జయ మేనకోడలు దీప, మేనల్లుడు దీపక్ మద్రాస్ హైకోర్టును ఆశ్రయించారు.కాగా, జనవరి నెలాఖరు వరకు చెల్లించాల్సి ఉన్న ఆదాయపు పన్ను, ఆస్తి పన్ను సుమారు ఇరవై కోట్లకిపైగా ఉందని ఐటీ శాఖ అంచనా వేసింది. ఇప్పటివరకు కోటి పన్నెడు లక్షల వరకు మాత్రమే చెల్లించినట్టు ఐటీ అధికారులు కోర్టుకు తెలిపారు. అవినీతి కేసుకు సంబంధించి జయ ఆస్తులను సీజ్ చేశాం కాబట్టి ఆదాయపు పన్ను , ఆస్తి పన్ను చెల్లించకపోతే ఆ ఆస్తులను వేలం వేస్తామని కోర్టుకు ఐటీ శాఖ స్పష్టం చేసింది. మద్రాస్ హైకోర్టు తదుపరి విచారణను ఫిబ్రవరి 18వ తేదీకి వాయిదా వేసింది. జయలలిత చనిపోయిన మరుసటి రోజు నుంచి ఆస్తులు ఎవరికి దక్కాలన్న విషయంలో చాలా రోజులు వివాదం నడిచింది. అయితే ఆమె ఆస్తులు మేనల్లుడు, మేనకోడలికే చెల్లుతాయని కోర్టు ప్రకటించింది. దీంతో ఐటీ శాఖ ఇద్దరికి పన్ను చెల్లించాలని ఆదేశాలు జారీ చేసింది.

# బంగ్లాదేశ్ కు షాక్ మీద షాక్

ఢాకా, ఫిబ్రవరి 6, భారత దేశం పొరుగు దేశాలతో సఖ్యతగా ఉండేందుకు ఏటా రూ.5 వేల కోట్ల రూపాయలు సహాయం చేస్తుంది. మన అవసరాలు తీర్చుకోవడంతోపాటు సోషల్ రెస్పాన్స్‌లో భాగంగా పాఠశాలలు, ఆస్పత్రులు, రోడ్లు పోర్టుల నిర్మాణం కోసం నిధులు వెచ్చిస్తోంది. ఈ ఏడాది కూడా బడ్జెట్‌లో కేంద్రం రూ.5,685 కోట్లు విదేశాల కోసం కేటాయించింది. అయితే ఇందులో బంగ్లాదేశ్‌కు షాక్ ఇచ్చింది. ఆ దేశానికి ఇచ్చే నిధులను సగానికి తగ్గించింది. ఇప్పటికే భారత్?ఈయూ ఒప్పందంతో బంగ్లాదేశ్ టెక్స్‌టైల్ ఎక్స్‌పోర్టును దెబ్బకొట్టింది. విద్యుత్ సరఫరాను నిలిపవేసింది. తాజాగా నిధుల్లో కోత పెట్టింది.గత ఏడాదిన్నరంగా బంగ్లాదేశ్ భారత వ్యతిరేక చర్యలు చేపట్టింది. హిందువులపై దాడులు, విద్యార్థి నేత మరణంపై ఆరోపణలు, సులిగుడి కారిడార్ విషయంలో వివాదాలు, చైనా మద్దతుతో రెచ్చగొట్టుకోవడం కొనసాగుతున్నాయి. దీనికి ప్రతీకారంగా భారత సహాయ కోత బంగ్లాదేశ్‌కు మరో పెద్ద దెబ్బ.భూటాన్‌కు రూ.2,288 కోట్లు (మొత్తం 40%) కేటాయించారు. హైడ్రో ప్రాజెక్టుల ద్వారా విద్యుత్ సరఫరా, చైనాతో బఫర్ స్థానం, హిమాలయ భద్రతా వ్యవస్థలో దాని పాత్ర కారణంగా పాఠశాలలు, ఆసుపత్రులు, రోడ్లు, విద్యుత్ కేంద్రాలకు నిధులు. నేపాల్‌కు రూ.200 కోట్లు సాంస్కృతిక సంబంధాల ఆధారంగా.మాల్దీవ్స్, మారిషస్‌కు కలిపి రూ.550 కోట్లు. మారిషస్‌లో 2024లో భారతులపై వివక్ష జరిగినప్పటికీ, హిందూ మహాసముద్రంలో దాని స్ట్రాటజిక్ పోర్టుల కారణంగా కోత లేదు. ఇవి భారత భద్రతా ఆసక్తులకు ముఖ్యం.ఇరాన్ చాబహార్ పోర్టు అభివృద్ధికి నిధులు భారత్ నిధులు ఆపేసింది. అమెరికా?ఇరాన్ ఉద్రిక్తతలు దీనికి కారణం. మన సహాయం చేస్తే అమెరికా దానిని సాకుగా చూపి భారత్‌పై ఆంక్షలు విధించే అవకాశం ఉంది. అందుకే తాత్కాలికంగా నిధులు నిలిపివేసింది.భారత విదేశీ సహాయం స్నేహ సంబంధాలు, భౌగోళిక కీలకత్వం, భద్రతా అవసరాలపై ఆధారపడి ఉంటుంది. బంగ్లాదేశ్ వంటి వ్యతిరేకతకు కోతలు విధించడం ద్వారా సందేశం ఇస్తోంది.

# మేడారంలో రికార్డు స్థాయి హుండీ ఆదాయం

వరంగల్, ఫిబ్రవరి 6, ఆసియాలోనే అతి పెద్ద గిరిజన పండుగగా ప్రసిద్ధి చెందిన మేడారం సమ్మక్క సారలమ్మ జాతర ముగిసిన అనంతరం భక్తులు అమ్మవార్లకు సమర్పించుకున్న కానుకల లెక్కింపు ప్రక్రియ హనుమకొండ జిల్లాలో అత్యంత పకడ్బందీగా సాగుతోంది. హనుమకొండ జిల్లా కేంద్రంలో జరుగుతున్న ఈ లెక్కింపు ప్రక్రియలో భక్తుల భక్తి చాటుతూ హుండీలు కాసుల వర్షం కురిపిస్తున్నాయి. జాతర ముగిసిన తర్వాత అమ్మవార్ల సన్నిధిలో ఉంచిన హుండీలను జిల్లా కేంద్రానికి తరలించి, అధికారుల సమక్షంలో లెక్కిస్తున్నారు. తొలి విడతలోనే భారీ ఆదాయం తాజా సమాచారం ప్రకారం, మేడారం జాతరకు సంబంధించి హుండీల లెక్కింపులో కీలక ఘట్టం పూర్తయ్యింది. ఈ రోజు జరిగిన లెక్కింపులో మొత్తం 125 హుండీల కౌంటింగ్ పూర్తి చేసినట్టు దేవాదాయశాఖ అధికారులు వెల్లడించారు. కేవలం 125 హుండీల ద్వారానే ప్రభుత్వానికి మరియు అమ్మవార్ల ఆలయానికి 2, 49, 65,000 ఆదాయం లభించింది. ఇది జాతర స్థాయిని , భక్తుల నమ్మకాన్ని ప్రతిబింబిస్తోంది. మేడారం జాతర వైభవాన్ని బట్టి ఈసారి హుండీల సంఖ్య కూడా భారీగానే ఉంది. జాతర ప్రాంగణంలో భక్తుల సౌకర్యార్థం, కానుకల సేకరణ కోసం అధికారులు మొత్తం 828 హుండీలను ఏర్పాటు చేశారు. ఇప్పటి వరకు పూర్తి అయిన 125 హుండీలు మొత్తం సంఖ్యలో కేవలం ఒక చిన్న భాగం మాత్రమే. మిగిలిన 703 హుండీల లెక్కింపు ప్రక్రియ రాబోయే రోజుల్లో నిరంతరాయంగా కొనసాగనుంది. ఈ లెక్కన చూస్తే, మొత్తం లెక్కింపు పూర్తి అయ్యే సరికి మేడారం ఆదాయం రికార్డు స్థాయికి చేరుకుంటుందని అధికారులు భావిస్తున్నారు. దేవాదాయ శాఖ అధికారులు ఈ లెక్కింపు ప్రక్రియలో అత్యంత పారదర్శకతను పాటిస్తున్నారు. హుండీల ద్వారా లభ్యమవుతున్న ఆదాయాన్ని ఎప్పటికప్పుడు లెక్కించి, వాటిని వెంటనే బ్యాంకులో జమ చేస్తున్నట్టు అధికారులు తెలిపారు. నగదు రూపంలో వస్తున్న ఆదాయంతోపాటు, భక్తులు సమర్పించిన బంగారం, వెండి ఇతర విలువైన వస్తువులను కూడా నిబంధనల ప్రకారం భద్రపరుస్తున్నారు. హుండీ లెక్కింపు కేంద్రం వద్ద పోలీసులు, దేవాదాయ శాఖ సిబ్బంది కట్టుదిట్టమైన భద్రతను ఏర్పాటు చేశారు. సీసీ కెమెరాల నిఘాలో ఉన్నతాధికారుల సమక్షంలో ఈ లెక్కింపు సాగుతోంది. మేడారం జాతరలో కోట్లాది మంది భక్తులు పాల్గొనడం, వారంతా తమ మొక్కులు చెల్లించుకోవడంతో హుండీలకు ఈ స్థాయిలో ఆదాయం రావడం సహజమని అధికారులు పేర్కొంటున్నారు.

## ప్రభుత్వ ఉద్యోగం రావడంలేదని యువకుడి ఆత్మహత్య

హన్మకొండ ప్రభుత్వ ఉద్యోగం రాలేని యువకుడు ఆత్మహత్య చేసుకున్నాడు. వ్యవసాయం చేసుకుని జీవిద్దామని భార్య సర్ది చెప్పినా వినకుండా ఆత్మహత్య చేసుకున్నాడు. హన్మకొండ జిల్లా వేలేరు మండలం షోడాషపల్లి గ్రామంలో బండారి కుమారస్వామి(32) నివసిస్తూ, పలు ప్రభుత్వ ఉద్యోగాల కోసం పరీక్షలు రాస్తున్నాడు. ఎన్ని ఉద్యోగాలకు ప్రయత్నించినా ఫలితం లేదని భార్యతో చెప్పి బాధపడ్డాడు. ఉద్యోగం రాకపోయినా వ్యవసాయం చేసుకుని జీవిద్దామని భార్య చెప్పినా వినకుండా, మనస్తాపంతో ఉరి వేసుకుని ఆత్మహత్య చేసుకున్నాడు. తన భర్త మృతిపై ఎలాంటి అనుమానాలు లేవని, ప్రభుత్వ ఉద్యోగం రాలేదనే ఆత్మహత్య చేసుకున్నాడని కుమారస్వామి భార్య స్వప్న తెలిపింది.

## ఆర్టీసీ బస్సులో మంటలు ప్రయాణికులు సురక్షితం

నెల్లూరు తిరుపతి నుంచి వినుకొండ వెళ్తున్న ఆర్టీసీ బస్సులో మంటలు చెలరేగాయి. విన్నమాల వద్దకు చేరుకోగానే బస్సులో మంటలు వ్యాపించాయి. అప్రమత్తమైన ప్రయాణికులు వెంటనే బస్సు దిగిపోవడంతో పెను ప్రమాదం తప్పింది. వెనుక సీటులో ఉన్న ప్రయాణికుడు టికెట్ తీసుకునేందుకు లేచినప్పుడు మంటను గుర్తించి, తోటి ప్రయాణికులను అప్రమత్తం చేసినట్లు తెలిపారు. ఘటన సమయంలో బస్సులో 29 మంది ప్రయాణికులు ఉన్నారు

# పతాకస్థాయికి ప్రచారం

హైదరాబాద్, ఫిబ్రవరి 6, సాధారణంగా అసెంబ్లీ ఎన్నికల్లో రాజకీయ పార్టీల మధ్య యుద్ధ వాతావరణం ఉంటుంది. పోటాపోటీగా నాయకులు విమర్శలు చేసుకుంటారు. నువ్వా నేనా అన్నట్టుగా వ్యవహరిస్తుంటారు. వ్యూహాలు అమలు చేయడం మాత్రమే కాదు.. వాటిని తమకు అనుకూలంగా నడపడంలోనూ క్రియాశీలంగా వ్యవహరిస్తుంటారు.తెలంగాణలో ఒకప్పుడు అసెంబ్లీ ఎన్నికల్లో యుద్ధ వాతావరణం ఉండేది. ఇప్పుడు మున్సిపాలిటీ ఎన్నికల్లో కూడా అదే స్థాయిలో వాతావరణం కనిపిస్తోంది. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తీవ్రస్థాయిలో కేసీఆర్ కుటుంబం మీద విమర్శలు చేస్తున్నారు. కేటీఆర్ నుంచి మొదలు పెడితే హరీష్ రావు వరకు కూడా అదే స్థాయిలో ముఖ్యమంత్రికి కౌంటర్ ఇస్తున్నారు. ఫలితంగా మున్సిపల్ ఎన్నికలు కాంగ్రెస్ వర్సెస్ కారు పార్టీ అన్నట్టుగా మారిపోయాయి. ఇటీవల స్థానిక ఎన్నికల్లో కమలం పార్టీ కూడా మెరుగైన ఫలితాలు సాధించిన నేపథ్యంలో.. తాను కూడా పురపాలక ఎన్నికల్లో సత్తా చూపిస్తామని కమలం పార్టీ నాయకులు అంటున్నారు. ఇప్పటికే కమలం పార్టీ తమ జాతీయ అధ్యక్షుడిని తెలంగాణకు తీసుకొచ్చింది. ఎన్నికల ప్రచారాన్ని మొదలుపెట్టింది.తెలంగాణ రాష్ట్రంలో 116 మున్సిపాలిటీలకు ఫిబ్రవరి 11న ఎన్నికలు జరుగుతాయి. ఇవే కాకుండా ఏడు కార్పొరేషన్లు కూడా ఎన్నికలు నిర్వహిస్తారు. ఫిబ్రవరి 13న ఫలితాలు విడుదలవుతాయి. జనవరి 30వ తేదీ వరకు నామినేషన్ల స్వీకరణ పూర్తయింది. ఫిబ్రవరి 3న నామినేషన్ల ఉపసంహరణ కూడా ముగిసింది. మొత్తంగా చూస్తే అన్ని ప్రాంతాలలో పోటీ హోరాహోరీగా ఉంది.కాంగ్రెస్ పార్టీ అధికారంలో ఉన్న నేపథ్యంలో.. ఆ పార్టీ నాయకులు ధీమా వ్యక్తం చేస్తున్నారు. మెజారిటీ స్థానాలలో గెలుపు తమదేనని చెబుతున్నారు. స్థానిక ఎన్నికల్లో అధికార పార్టీ భారీగా సీట్లను దక్కించుకుంది. ఈ నేపథ్యంలో అదే హవా మున్సిపాలిటీ ఎన్నికల్లో కూడా కొనసాగుతుందని ఆ పార్టీ నేతలు చెబుతున్నారు. మునిసిపల్ ఎన్నికల్లో విజయం సాధిస్తే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి పరిపాలన మీద మరింత పట్టు లభిస్తుందని.. వచ్చేసారి కూడా కాంగ్రెస్ అధికారంలోకి వస్తుందని ఆ పార్టీ నేతలు చెబుతున్నారు.ప్రభుత్వ వ్యతిరేకత తమకు అనుకూలంగా ఉంటుందని గులాబీ పార్టీ నేతలు చెబుతున్నారు.

అందువల్లే తాము స్థానిక సమస్యలను ఏజెండగా రూపొందించామని.. ఎన్నికలలో ప్రచార ఆస్తులుగా వాటిని ఉపయోగించుకుంటామని గులాబీ నేతలు చెబుతున్నారు. స్థానిక ఎన్నికల్లో అధికార పార్టీకి చుక్కలు చూపించామని.. ఇప్పుడు మున్సిపల్ ఎన్నికల్లో కూడా అదే ధోరణి కొనసాగిస్తామని కారు పార్టీ నేతలు అంటున్నారు. మున్సిపాలిటీ ఎన్నికల్లో ఇప్పటికే తమ పార్టీ అధినాయకత్వం విధివిధానాలకు పొందించిందని.. వాటికి తగ్గట్టుగా పని చేసుకుంటూ పోతామని కారు పార్టీ నేతలు అంటున్నారు. గ్రేటర్ పరిధిలో కారు పార్టీకి మెజారిటీ ఎమ్మెల్యేలు ఉన్న నేపథ్యంలో.. వారికి పార్టీ అధినాయకత్వం టాస్క్ ఇచ్చినట్టు తెలుస్తోంది. మెజారిటీ స్థానాలలో గెలుపే లక్ష్యంగా పనిచేయాలని సూచించినట్టు సమాచారం.ఇక బిజెపి పట్టణ ఓటింగ్ మీద ప్రధానంగా దృష్టి సారించింది. గ్రామీణ ప్రాంతాల కంటే పట్టణ ప్రాంతాలలో తమకు మెరుగైన ఓటు బ్యాంకు ఉందని కమలంపాటి నాయకులు చెబుతున్నారు. అందువల్లే ఆ పార్టీ నాయకులు మునిసిపాలిటీల వారీగా.. కార్పొరేషన్ల వారీగా ఇన్చార్జిలను నియమించారు. అంతేకాదు వారితో పాటు సమీక్షలను నిర్వహిస్తున్నారు.

వరుసగా సమావేశాలు కూడా జరుపుతున్నారు. తెలంగాణలో దాదాపు ఐదు కార్పొరేషన్లు.. సగం మున్సిపాలిటీలను దక్కించుకోవాలని కమలం పార్టీ నిర్దేశించుకుంది. అందువల్లే సేవ్ తెలంగాణ.. ఓటు తెలంగాణ అనే నినాదంతో ముందుకు వెళ్తోంది?ఈ ఎన్నికల్లో సిపిఎం, సిపిఐ సత్తా చూపించడానికి సిద్ధంగా ఉన్నాయి. క్షేత్రస్థాయిలో కేడర్ ఉన్నచోట సిపిఎం పోటీ చేస్తుంది. అక్కడ ఉన్న పరిస్థితుల ఆధారంగా సిపిఐ రంగంలో ఉంది.

తనకు అవకాశాలకు తగ్గట్టుగా అటు కాంగ్రెస్.. ఇటు గులాబీ పార్టీ నేతలతో సంప్రదింపులు జరిపి.. పోటీలో ఉంది.

ఇలా అన్ని పార్టీలు తమ తమ ప్రయత్నాలు చేస్తున్నాయి. అంతిమంగా కార్పొరేషన్లు, మునిసిపాలిటీలలో పాగా వేయడానికి శక్తి వంచన లేకుండా కృషి చేస్తున్నాయి. ఈనెల 13తో వెలుపడే ఫలితాలు అన్ని పార్టీల జాతకాలు బయటపడతాయి.

# పవన్ ప్రచారం ఓట్లు వచ్చేనా

హైదరాబాద్, ఫిబ్రవరి 6, (న్యూస్ పల్స్) తెలంగాణ మున్సిపల్ ఎన్నికల్లో బీజేపీ తరపున ప్రచారం చేయడానికి పవన్ కళ్యాణ్ సిద్ధమవ్వడం రాజకీయంగా ప్రాధాన్యత సంతరించుకుంది. పవన్ తో ప్రత్యేకంగా సమావేశం అయిన తెలంగాణ బీజేపీ చీఫ్ రామచంద్రరావు, కిషన్ రెడ్డి ఆయనను ప్రచారానికి ఒప్పించారు. ఒక జాతీయ పార్టీగా ఉన్న బీజేపీ, పక్క రాష్ట్రపు నాయకుడిని .. అదీ కూడా పోటీలో ఉన్న పార్టీ నేతను ప్రచారానికి ఆహ్వానించడంపై రాజకీయ వర్గాలు భిన్నంగా స్పందిస్తున్నాయి. తెలంగాణ బీజేపీలో బండి సంజయ్, ఈటల రాజేందర్, కిషన్ రెడ్డి వంటి బలమైన నేతలు ఉన్నప్పటికీ.. పవన్ కళ్యాణ్‌ను రంగంలోకి దించడం వెనుక ఆ పార్టీ సొంత నాయకత్వంపై నమ్మకం కోల్పోయిందా? లేక ఇదొక వ్యూహాత్మక అడుగా? అనే చర్చ మొదలైంది. పొరుగు రాష్ట్ర నాయకులపై ఆధారపడటం వల్ల స్థానిక నేతల ప్రాధాన్యత తగ్గుతుందనే వాదన వినిపిస్తోంది.సెలబ్రిటీ ప్రచారకులు ఓట్లను ఎంతవరకు ప్రభావితం చేస్తారనేది ఎప్పుడూ ఒక మిస్టరీగానే ఉంది. గతంలో అనేక ఎన్నికల్లో సినీ గ్లామర్ ఉన్న నేతలు ప్రచారం చేసినా, అవి ఓట్లుగా మారుతాయా అంటే కచ్చితమైన సమాధానం లేదు. పవన్ కళ్యాణ్ విషయానికి వస్తే, ఆయనకు తెలంగాణలో యువతలో భారీ ఫాలోయింగ్ ఉంది. కానీ, ఆ ఫాలోయింగ్ బీజేపీ అభ్యర్థుల బాక్సుల్లో ఓట్లుగా మారుతుందా? లేక కేవలం సభలకు జనాలను రప్పించడానికే పరిమితమవుతుందా? అన్నది చూడాలి. గతంలో గ్రేటర్ హైదరాబాద్ ఎన్నికల్లో పవన్ మద్దతు బీజేపీకి కొంత ప్లస్ అయినప్పటికీ, అప్పట్లో ఉన్న పరిస్థితులు వేరు, ఇప్పుడున్న రాజకీయ సమీకరణాలు వేరు.తెలంగాణలో స్థానికత అనేది ఎప్పుడూ ఒక సున్నితమైన అంశం. టీపీసీసీ చీఫ్ మహేష్ కుమార్ గౌడ్ వంటి వారు ఇప్పటికే పవన్‌ను ఆంధ్ర నాయకుడు అని ముద్ర వేస్తూ విమర్శలు ఎక్కుపెట్టారు. పవన్ కళ్యాణ్ గతంలో తెలంగాణ ఉద్యమ సమయంలో, ఆ తర్వాత చేసిన కొన్ని వ్యాఖ్యలను విపక్షాలు ఇప్పుడు అస్త్రాలుగా వాడుకుంటున్నాయి. ఇటీవల దిష్టి పేరుతో పవన్ చేసిన వ్యాఖ్యలనూ బయటకు తీస్తున్నారు. పొరుగు రాష్ట్రం నుంచి వచ్చి ఇక్కడ రాజకీయాలను శాసించాలని చూడటం తెలంగాణ ఆత్మగౌరవానికి దెబ్బ అనే వాదనను కాంగ్రెస్ బలంగా ప్రజల్లోకి తీసుకెళ్తోంది. దీనిని ఎదుర్కోవడం బీజేపీ-జనసేనకి ఒక సవాలుగా మారనుంది.బీజేపీ వ్యూహం ప్రకారం.. నిజామాబాద్, వరంగల్ వంటి నగరాల్లో సెటిలర్ల ఓట్లు , యువత ఓట్లు కీలకం. ఈ వర్గాలను ఆకర్షించడంలో పవన్ కళ్యాణ్ ప్రభావం ఉంటుందని ఆ పార్టీ గట్టిగా నమ్ముతోంది. ఒక జాతీయ భావజాలం ఉన్నప్పుడు ప్రాంతీయ సరిహద్దులు అడ్డంకి కాదు అని బీజేపీ సమర్థించుకుంటోంది. అయినప్పటికీ, తెలంగాణ మట్టి వాసన తెలిసిన, ఇక్కడి సమస్యలపై పోరాడే సొంత నేత ప్రచారానికి నాయకత్వం వహిస్తే వచ్చే మైలేజ్ వేరుగా ఉంటుంది. కేవలం సెలబ్రిటీలపైనే ఆధారపడితే, క్షేత్రస్థాయిలో పార్టీ క్యాడర్ డీలా పడే ప్రమాదం కూడా ఉంది.పవన్ కళ్యాణ్ ప్రచారం బీజేపీకి గ్లామర్ తీసుకురావచ్చు కానీ, అది కేవలం క్రౌడ్ పుల్లర్ గానే మిగిలిపోతుందా లేదా 'గేమ్ ఛేంజర్' గా మారుతుందా అనేది ఫలితాలే తేలుస్తాయి. రాజకీయాల్లో నేతలకు కావాల్సింది ప్రచారం కంటే ముఖ్యమైనది స్థానిక సమస్యల పరిష్కారం, ప్రజలతో ఉన్న అనుబంధం. ఈ ఎన్నికలు అటు పవన్ కళ్యాణ్ క్రేజ్‌కు, ఇటు తెలంగాణ బీజేపీ నాయకత్వ పటిమకు ఒక అగ్నిపరీక్షగా నిలవనున్నాయి.

సెంటిమెంట్ రగిల్చే ప్రయత్నం

తెలంగాణ మున్సిపల్ ఎన్నికల్లో బీజేపీ తొందరపాటు నిర్ణయాలు తీసుకుందన్న కామెంట్స్ వినపడుతున్నాయి. తెలంగాణ మున్సిపల్ ఎన్నికల్లో జనసేన మద్దతు తీసుకోవడం ఒక రకంగా గెలిచే మున్సిపాలిటీ ఫలితాలపై కూడా ఈ ప్రభావం చూపుతుందని అంటున్నారు. పవన్ కళ్యాణ్ ఆంధ్రప్రదేశ్ లో ఉప ముఖ్యమంత్రిగా ఉన్నారు. అలాగే బీజేపీతో పొత్తుతో ఉన్నారు. అంత వరకూ ఓకే. కానీ ఆయన ఇటీవల చేసిన కామెంట్స్ ను ఇప్పుడు ఇతర పార్టీలు తమ రాజకీయ ప్రయోజనాల కోసం వినియోగించుకునే అవకాశాలున్నాయి. పవన్ కల్యాణ్ పార్టీ జనసేనకు తెలంగాణలో క్యాడర్ లేదు. ఓటు బ్యాంకు కూడా లేదు. సినిమా అభిమానం వేరు. పవన్ ను అభిమానించే యువకులు సయితం తెలంగాణలో ఏదో ఒక పార్టీ పట్ల సానుకూలతతో ఉంటారు. అందులో బీజేపీ కూడా ఉండొచ్చు.గా ఇటీవల తూర్పు గోదావరి జిల్లాలో పవన్ కల్యాణ్ ఇక్కడి కొబ్బరి తోటలు ఎండి పోవడానికి కారణం దిష్టి అని అన్నారు. రాష్ట్రం విడిపోవడానికి కోనసీమ పచ్చటి అందాలని, కోనసీమ కొబ్బరి చెట్లకు తెలంగాణ వారి దిష్టి తగిలిందన్న అర్థం వచ్చే రీతిలో వ్యాఖ్యానించారు. జనసేన, బీజేపీకి మద్దతిస్తుందని, పవన్ కల్యాణ్ ఈ నెల 7, 8 తేదీల్లో తెలంగాణ మున్సిపల్ ఎన్నికల్లో ప్రచారం చేస్తారని ప్రకటన వచ్చిన తర్వాత సోషల్ మీడియాలో ఆ వీడియోలను వైరల్ చేస్తున్నారు. సాక్షాత్తూ పీసీసీ అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్ కూడా పవన్ అలాంటి వ్యాఖ్యలు చేసి ఇప్పుడు తెలంగాణ ప్రజల ఓట్ల కోసం రావడమేంటని అన్నారంటే మరొకసారి సెంటిమెంట్ ను రగిల్చే ప్రయత్నం చేసినట్లయింది.రాష్ట్రం విడిపోయినప్పుడు తాను తిండి తినలేదని, నిద్రపోలేదన్న పవన్ కల్యాణ్ వ్యాఖ్యలను కూడా ప్రత్యర్థులు సోషల్ మీడియాలో షేర్ చేస్తున్నారు. బీజేపీ తెలంగాణలో బలంగా ఉంది. గత పార్లమెంటు ఎన్నికలలో ఎనిమిది స్థానాల్లో గెలిచింది. అలాంటి బీజేపీ ఇప్పుడు పవన్ కల్యాణ్ వచ్చి ప్రచారం చేస్తే మున్సిపల్ ఎన్నికల్లో నష్టం వాటిల్లకతప్పదన్న హెచ్చరికలు వినిపిస్తున్నాయి. పట్టణాల్లో జరుగుతున్న ఈ ఎన్నికల్లో సెంటిమెంట్ అంతగా ఉండదని భావించి కమలం పార్టీ పవన్ ను రంగంలోకి దించినప్పటికీ సెంటిమెంట్ ను ప్రత్యర్థులు తీసుకెళితే తీవ్రంగా నష్టపోయే అవకాశముందన్న హెచ్చరికలు సొంత పార్టీ నేతల నుంచి వినిపిస్తుండటం విశేషం. బీజేపీ తన సొంత పంథాలోనే వెళితే మెరుగైన ఫలితాలు కనిపిస్తాయని, ఇలా ఏపీకి చెందిన నేతల సహకారం తీసుకుంటే లబ్ది కంటే నష్టమే ఎక్కువని అంటున్నారు.

## భార్యకోసం ప్రచారం చేస్తున్న ప్రభుత్వ వైద్యుడు

### ప్రత్యర్థి పార్టీల మండిపాటు

జనగామ మున్సిపల్ ఎన్నికలలో బీజేపీ పార్టీ అభ్యర్థికి మద్దతు తెలుపుతూ ప్రచారంలో ప్రభుత్వ ఉద్యోగులు పాల్గొంటున్నారు. స్థానిక 16వ వార్డు బీజేపీ అభ్యర్థి మాచర్ల స్వరూపకు జనగామ జిల్లా ఆసుపత్రి ప్రధాన వైద్యుడు మాచర్ల బిక్షపతి మద్దతునిస్తూ ప్రచారంలో తిరుగుతున్నారు. ఎన్నికల నియమావళికి విరుద్ధంగా ఒక పార్టీకి మద్దతునిస్తూ ప్రభుత్వ ఉద్యోగి ప్రచారంలో పాల్గొనడం పట్ల విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. ఆ ప్రభుత్వ వైద్యుని భార్య మాచర్ల స్వరూప 16వ వార్డులో బీజేపీ పార్టీ అభ్యర్థిగా పోటీ చేస్తుండగా తనను గెలిపిస్తే ఉచిత వైద్య చికిత్స అందిస్తామని తాయిలాలు ప్రకటిస్తూ ప్రచారం నిర్వహిస్తున్నారని ఆరోపణ. ఎన్నికల నిబంధనలను ఉల్లంగించి ప్రచారంలో పాల్గొంటున్న ఆ ఉద్యోగిని వెంటనే విధుల నుండి తొలగించాలని ప్రత్యర్థి పార్టీల నాయకులు డిమాండ్ చేస్తున్నారు.

# ఉత్తర తెలంగాణలో బీజేపీ వర్సెస్ కాంగ్రెస్

కరీంనగర్, అదిలాబాద్, ఫిబ్రవరి 6, ఉత్తర తెలంగాణలోని అదిలాబాద్, నిజామాబాద్, కరీంనగర్ వంటి ఉమ్మడి జిల్లాల్లో మున్సిపల్ ఎన్నికల ప్రచారం పతాక స్థాయికి చేరింది. గత అసెంబ్లీ , పార్లమెంట్ ఎన్నికల ఫలితాలను బట్టి చూస్తే, ఈ ప్రాంతంలో బీజేపీ బలంగా పుంజుకోగా, అధికార కాంగ్రెస్ తన పట్టును నిలబెట్టుకునే ప్రయత్నం చేస్తోంది. అయితే, గత దశాబ్ద కాలంగా ఈ ప్రాంతంలో తిరుగులేని శక్తిగా ఉన్న బీఆర్ఎస్ ఇప్పుడు తీవ్రమైన నైరాశ్యంలో కనిపిస్తోంది. క్షేత్రస్థాయిలో ద్వితీయ శ్రేణి నాయకత్వం ఇతర పార్టీల వైపు మొగ్గు చూపుతుండటం, కేసీఆర్ వంటి అగ్రనేతలు మున్సిపల్ ఎన్నికలపై పెద్దగా దృష్టి సారించకపోవడం వల్ల గులాబీ దళం డీలా పడినట్లు భావిస్తున్నారు. ఉత్తర తెలంగాణలోని ప్రధాన పట్టణాలు ఇప్పుడు ఎన్నికల రణక్షేత్రాలుగా మారాయి. ఈసారి ఎన్నికలు జరుగుతున్న మొత్తం 7 మున్సిపల్ కార్పొరేషన్లలో 5 కార్పొరేషన్లు కరీంనగర్, రామగుండం, నిజామాబాద్, మంచిర్యాల, కొత్తగూడెం ఈ ప్రాంతానికే చెందినవి కావడం విశేషం. వీటితో పాటు ఉమ్మడి అదిలాబాద్, నిజామాబాద్, కరీంనగర్ జిల్లాల్లో సుమారు 35కు పైగా మున్సిపాలిటీలు ఉన్నాయి. ఈ పట్టణాల్లో పట్టు సాధించడం ద్వారా రానున్న అసెంబ్లీ ఎన్నికలకు పునాది వేసుకోవాలని అటు కాంగ్రెస్, ఇటు బీజేపీ పావులు కదుపుతున్నాయి. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఉత్తర తెలంగాణపై ప్రత్యేక దృష్టి సారించి, కీలక మంత్రులకు బాధ్యతలు అప్పగించారు. నిజామాబాద్ జిల్లా ఇన్‌ఛార్జ్‌గా మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి, వరంగల్ బాధ్యతలను మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి పర్యవేక్షిస్తున్నారు. ప్రభుత్వ సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లడం ద్వారా మున్సిపాలిటీలను క్లీన్ స్వీప్ చేయాలని కాంగ్రెస్ యోచిస్తోంది. మరోవైపు, బీజేపీ జాతీయ నాయకత్వం హిందుత్వ కార్డును బలంగా వాడుకుంటోంది. ఎంపీలు బండి సంజయ్ , ధర్మపురి అరవింద్ తమ నియోజకవర్గాల్లోని కార్పొరేషన్లను గెలవడం తమకు ప్రతిష్ఠాత్మకమని భావిస్తూ వార్డుల వారీగా పర్యటిస్తున్నారు. రెండు పార్టీలు హోరాహోరీగా పోరాడుతున్నాయి. బీఆర్ఎస్ పార్టీలో మునుపటి జోష్ కనిపించడం లేదు. మాజీ మంత్రులు మరియు ఎమ్మెల్యేలు సొంత నియోజకవర్గాలకే పరిమితం కావడం, పార్టీ కార్యకర్తలకు భరోసా ఇచ్చే నాయకత్వం లోపించడం ఆ పార్టీని దెబ్బతీస్తోంది. ముఖ్యంగా నిజామాబాద్, కరీంనగర్ వంటి ప్రాంతాల్లో బీజేపీ, కాంగ్రెస్ మధ్యే ద్విముఖ పోటీ నెలకొంది. కవిత పార్టీని వీడటం బీఆర్ఎస్ కు పెద్ద దెబ్బగా మారింది. చాలా చోట్ల బీఆర్ఎస్ అభ్యర్థులు మూడో స్థానానికి పరిమితమయ్యే ప్రమాదం ఉందని విశ్లేషణలు వస్తున్నాయి. ఫిబ్రవరి 11న జరగనున్న ఈ ఎన్నికలు ఉత్తర తెలంగాణలో ఎవరి బలం ఎంతో తేల్చనున్నాయి. అధికారంలో ఉన్న కాంగ్రెస్ పట్ల పట్టణ ఓటర్లు మొగ్గు చూపుతారా? లేక పార్లమెంట్ ఎన్నికల్లో మెజారిటీ ఇచ్చినట్లుగానే బీజేపీకి పట్టం కడతారా? అన్నది వేచి చూడాలి.

# పొలిటికల్ హీట్ పెంచుతున్న పార్టీలు

హైదరాబాద్, ఫిబ్రవరి 6, తెలంగాణలో మున్సిపల్ ఎన్నికల హీట్ నడుస్తోంది. అధికార, విపక్షాలు ప్రచార రంగంలో దూసుకెళ్తున్నాయి. ఈ క్రమంలో జనసేన చీఫ్, ఏపీ డిప్యూటీ సీఎం పవన్ ఎంట్రీ ఇప్పుడు పొలిటికల్ హీట్‌ను పెంచుతుంది. మున్సిపల్ ఎన్నికల్లో బీజేపీకి మద్ధతుగా పవన్ ప్రచారం చేయనున్నారు. దీంతో అన్న వస్తున్నారంటూ తెలంగాణ జనసేన నేతలు ఫుల్ ఖుష్ అవుతున్నారు. ఇప్పటికే పలు ప్రాంతాల్లో జనసేన అభ్యర్థులు సైతం బరిలో నిలిచారు. బీజేపీకి మద్దతు మద్దతే ఇటు పోటీపోటీనే అంటూ నిజామాబాద్, నల్లగొండ, ఆదిలాబాద్, మహబూబ్‌నగర్, రంగారెడ్డి, మెదక్, వరంగల్ జిల్లాల్లో జనసేన అభ్యర్థులు నామినేషన్లు దాఖలు చేయగా, వాళ్ల గెలుపుకోసం కూడా పవన్ ప్రచారం చేస్తారని పార్టీ నేతలు చెబుతున్నారు. అయితే పవన్ తెలంగాణ ఎంట్రీపై అప్పుడే నెక్స్ట్ లెవల్ రాజకీయం షురూ అయ్యింది. అధికార కాంగ్రెస్, జనసేన మధ్య మాటల యుద్ధం పొలిటికల్ కాక రేపుతోంది. తెలంగాణలో జనసేనకు అసలు చోటే లేదని టీపీసీసీ చీఫ్ మహేష్ గౌడ్ అన్నారు. గతంలో తెలంగాణ భాష, సంస్కృతిని తక్కువ చేసి మాట్లాడిన పవన్ కల్యాణ్‌ను ప్రజలు ఎట్టిపరిస్థితుల్లోనూ నమ్మే ప్రసక్తే లేదని ఘాటుగా రియాక్ట్ అయ్యారు. పవన్ ఆంధ్రా రాజకీయాలు చూసుకుంటే సరిపోతుందంటూ విమర్శలు గుప్పించడం ఇప్పుడు రచ్చ లేపుతోంది. మహేష్‌కుమార్ గౌడ్ కామెంట్స్‌పై తెలంగాణ జనసేన నుంచి గట్టి కౌంటరే వచ్చింది. కాంగ్రెస్ కేవలం తెలంగాణ పార్టీనా?? బీఆర్ఎస్, బీజేపీలు కేవలం తెలంగాణలోనే పనిచేస్తున్నాయా?? వాళ్ల పార్టీల్లానే మాది కూడా ఓ పార్టీ అంటూ జనసేన ఎక్స్‌లో స్ట్రాంగ్ కౌంటర్ ఇచ్చింది. జనసేన కేవలం ఆంధ్ర కోసం పెట్టిన పార్టీ కాదని?ప్రాంతీయ విభేదాలు సృష్టించాలని చూస్తే ఊరుకునేదిలేదని ఫుల్ సీరియస్ అయ్యింది. అసలు మహేష్‌కుమార్ గౌడ్‌కి పవన్ గురించి మాట్లాడే అర్హత లేదని జనసేన తెలంగాణ ఇన్‌ఛార్జ్ శంకర్ గౌడ్ అన్నారు. పవన్ గోల్డెన్ లెగ్ చూసి అధికార కాంగ్రెస్‌కి భయం పట్టుకుందన్నారు.

మహారాష్ట్రలో పవన్ ప్రచారం చేస్తే బీజేపీ గెలిచింది కాబట్టి.. ఇక్కడా అలాంటి సీనే రిపీట్ అవుతుందని కాంగ్రెస్ నేతలు వణుకుతున్నారంటూ విరుచుకుపడ్డారు. ఈనెల 7,8 తేదీల్లో పవన్ తెలంగాణలో ప్రచారం నిర్వహించనున్నారు. మరి ఆయన ఎంట్రీకి ముందే ఈ రేంజ్‌లో రచ్చ నడుస్తుంటే? ఆ తర్వాత పొలిటికల్ సీన్ ఎలా ఉండబోతోందన్న ఆసక్తి అందరిలోనూ నెలకొంది.

# విజయారెడ్డి ఆత్మహత్య వెనుక ఏం జరిగింది...

హైదరాబాద్, ఫిబ్రవరి 6, ఏ కాకి కూడా ఏకాకి కాదు అంటారు. దీనిని బట్టి ఒంటరిగా ఉండడాన్ని చివరికి పక్షులు కూడా తట్టుకోలేవు. అందువల్లే అవి గుంపులుగా వెళ్తాయి. సమూహం లాగా బతుకుతుంటాయి. పక్షులతో పోల్చి చూస్తే ఎంతో తెలివైన మనుషులు మాత్రం ఇప్పుడు ఒంటరితనాన్ని కోరుకుంటున్నారు. కొందరు అందులో ఆనందాన్ని వెతుక్కుంటుంటే.. మరికొందరేమో ఆ ఒత్తిడి తట్టుకోలేక కీలక నిర్ణయాలు తీసుకుంటున్నారు. వారు తీసుకుంటున్న నిర్ణయాలు కుటుంబాలను తీవ్రంగా ప్రభావితం చేస్తున్నాయి. ఇటీవల హైదరాబాద్ నగరంలో చర్లపల్లి, ఘట్ కేసర్ ప్రాంతాల మధ్య విజయ రెడ్డి అనే మహిళ ఆత్మహత్య చేసుకుంది. తన కుమార్తె చేతన, కుమారుడు విశాల్ తో ఆమె ఆత్మహత్య చేసుకుంది. విజయ రెడ్డి తన కుమార్తె, కుమారుడితో కలిసి అలా చనిపోడాన్ని చాలామంది జీర్ణించుకోలేకపోతున్నారు. గూడ్స్ రైలు కింద పడి అలా చనిపోవడం అందరినిగ్భ్రాంతికి గురిచేస్తుంది. పోలీసులు విజయరెడ్డి ఫోన్, లాప్ టాప్ స్వాధీనం చేసుకున్నారు. వాటిని ఫోరెన్సిక్ పరీక్షలకు పంపిస్తున్నారు. అయితే ఇప్పటికే కొంతమందిని పోలీసులు విచారించారు. ఈ కేసులో ఇప్పటికే పోలీసులు ఒక ప్రాథమిక అంచనాకొచ్చారు. విజయ రెడ్డి ఒంటరితనం వల్లే ఇంతటి దారుణానికి కారణమని తెలుస్తోంది. ఈ ఘటన కంటే ముందు విజయ రెడ్డి కారులో ప్రయాణించారు. ఆ సమయంలో ఆమె పిల్లలు కూడా ఉన్నారు. జీవితం.. ఎదురయ్యే సవాళ్లు.. ఒంటరితనం వంటి వాటిని పిల్లలకు విజయ రెడ్డి వివరించినట్టు తెలుస్తోంది. అందువల్లే వారు కూడా తల్లితో పాటు వెళ్లిపోయారు. ఈ ఘటన జరిగిన తర్వాత విజయ రెడ్డి, ఆమె పిల్లలకు వైద్యులు పోస్టుమార్టం నిర్వహించారు. మృతదేహాలను కుటుంబ సభ్యులకు అప్పగించారు. భర్త సురేందర్ రెడ్డి దుబాయ్ నుంచి వచ్చిన తర్వాత అంత్యక్రియలు జరిపారు. సురేందర్ రెడ్డి కి విజయకు 2007లో పెళ్లి జరిగింది. సురేందర్ కు 4 సంవత్సరాల క్రితం ఉద్యోగం రావడంతో దుబాయ్ వెళ్లిపోయాడు. విజయ రెడ్డి తన పిల్లలతో కలిసి ఉప్పల్ డిపోలో రాఘవేంద్ర నగర్ ప్రాంతంలో నివాసం ఉంటున్నారు. విజయ రెడ్డి తో పాటు ఆమె తల్లి కూడా ఉంటున్నారు. విజయరెడ్డి ఐటీ ఇండస్ట్రీలో పనిచేస్తారు. ఆమె విధులు కూడా రాత్రిపూట ఉంటాయి. అందువల్లే పిల్లల్ని హాస్టల్లో ఉంచి చదివిస్తున్నారు. అయితే పిల్లల భవిష్యత్ కోసం విజయ రెడ్డి, సురేందర్ రెడ్డి ఉద్యోగాలు చేస్తున్నారు. సురేందర్ రెడ్డి దుబాయ్ లో ఉన్నారు. నాలుగేళ్లు ఆయన అక్కడే ఉండడంతో విజయ రెడ్డి లో ఒంటరితనం అనే భావన వ్యాపించింది. దీనికి తోడు గడచిన 15 రోజులుగా ఆమె ఒంటరితనంతో తీవ్రంగా ఇబ్బంది పడింది. స్నేహితులు, కుటుంబ సభ్యులు, తెలిసిన వారితో ఇదే విషయం చెప్పి బాధపడేది. తన ఆత్మహత్య లేఖను వాట్సాప్ స్టేటస్ గా విజయ రెడ్డి పెట్టింది. దీనిని బట్టి ఆమె ఎంత వేదనకు గురిందో అర్థం చేసుకోవచ్చు. హాస్టల్ నుంచి తన పిల్లల్ని తీసుకొచ్చిన విజయ రెడ్డి.. తన కారును చర్లపల్లి రైల్వే స్టేషన్ లో పార్కింగ్ ప్లేస్ లో నిలిపింది. పార్కింగ్ నిర్వాహకులు ఇచ్చే చీటీ మీద.. తనకు బతికే ఉద్దేశం ఏమాత్రం లేదని.. తన చనిపోతే పిల్లలు కూడా ఒంటరి అవుతారని భావించి.. ఈ నిర్ణయం తీసుకుంటున్నానని రాసింది. ఆ చీటీని కారులోనే ఉంచింది. దానిని ఫోటో తీసి వాట్సప్ స్టేటస్ గా పెట్టింది. విజయ రెడ్డి ఐటి ఇండస్ట్రీలో పనిచేస్తూ ఉంటుంది. ఆమె బృందంలో 15 మంది ఉన్నారు. చివరగా ఆమె ఇద్దరు ఐటీ నిపుణులతో చాటింగ్ చేసినట్టు తెలుస్తోంది. వారిద్దరిని కూడా పోలీసులు విచారించారు. అయితే ఇందులో ఒక వ్యక్తి ఐ యాం సారీ మేడం అని మెసేజ్ పెట్టారు. దానిని పోలీసులు లోతుగా దర్యాప్తు చేస్తున్నారు. అయితే ఐటీ ఇండస్ట్రీలో పని చేస్తున్నప్పుడు ఇటువంటి తప్పులు సర్వ సాధారణమని.. అందువల్లే ఆమెకు అటువంటి సందేశాలు నిత్యం పంపుతూ ఉంటామని ఉద్యోగులు చెప్పారు. మరోవైపు విజయ రెడ్డి కుటుంబంలో ఏవైనా ఆస్తి తగాదాలు.. ఇతర ఇబ్బందులు ఉన్నాయా.. అనే కోణంలో పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు.

# పొల్యూషన్ రాజధానిగా హైదరాబాద్

హైదరాబాద్, ఫిబ్రవరి 6, దేశరాజధాని ఢిల్లీ వాయు కాలుష్యానికి కేరాఫ్ అడ్రస్ గా మారింది. అక్కడున్న ప్రజలు.. వాయు కాలుష్యం బారిన పడి ఆరోగ్యాన్ని పోగొట్టుకుంటున్నారు. వీవీఐపీలు ఢిల్లీ వదిలి శివారు ప్రాంతాలకు మకాం మార్చేస్తున్నారు. అదే బాటలో ముంబై, చండీగఢ్ నడుస్తున్నాయి. అయితే వీటి బాటలోనే సౌత్ లో కీలక కేపిటల్ హైదరాబాద్ తయారైంది. హైదరాబాద్ లోని పలు ప్రాంతాల్లో కాలుష్యం ఎయిర్ పొల్యూషన్ ఇండెక్స్ నిర్దేశిత ప్రమాణాలను దాటేసింది. భాగ్యనగరం వాయు కాలుష్య కోరల్లో చిక్కుకుంటోంది. దేశ రాజధాని ఢిల్లీ, ముంబై వంటి నగరాలతో పోలిస్తే గాలి నాణ్యత మెరుగ్గా ఉన్నట్లు కనిపిస్తున్నప్పటికీ, దక్షిణాది రాష్ట్రాల మెట్రో నగరాలతో పోల్చితే హైదరాబాద్‌లోనే పరిస్థితి అత్యంత దారుణంగా ఉందని కాలుష్య నియంత్రణ మండలి (పీసీబీ) వెల్లడించింది. హైదరాబాద్‌లో నిర్వహించిన 'ఎయిర్ పొల్యూషన్ ఇండెక్స్' సదస్సులో పీసీబీ విడుదల చేసిన గణాంకాలు నగరవాసులను ఆందోళనకు గురిచేస్తున్నాయి. ప్రపంచ ఆరోగ్య సంస్థ నిబంధనల ప్రకారం గాలిలో సూక్ష్మ ధూళికణాలు (ఖఓ-10) 40 మైక్రోగ్రాములు ఉండాలి. కానీ, హైదరాబాద్‌లో ఇది 82 నుంచి 88 ఎంజీల వరకు ఉంటోంది. అంటే ఉండాల్సిన దానికంటే రెట్టింపు కాలుష్యాన్ని మనం పీలుస్తున్నాం. కేంద్ర కాలుష్య నియంత్రణ మండలి (సీపీసీబీ) పరిమితి 60 ఎంజీతో పోల్చినా, హైదరాబాద్‌లో 35 శాతం అధిక కాలుష్యం ఉన్నట్లు స్పష్టమైంది. గత ఏడాది పొడవునా నగరంలో ఒక్క రోజు కూడా 'స్వచ్ఛమైన గాలి' ఉన్నట్లు రికార్డు కాలేదు. గాలి నాణ్యత సూచీ (ఏక్యూఐ) కేవలం 'మధ్యస్థం' లేదా 'సంతృప్తికరం' స్థాయిలకే పరిమితమైంది. ఈ ఏడాది జనవరిలో పీఎం-10 స్థాయి గరిష్ఠంగా 105 ఎంజీ వరకు వెళ్లడం నగర గాలిలో పెరుగుతున్న విషతుల్యతకు నిదర్శనం. నగరంలో వాహనాల రద్దీ పెరగడంతో ఏడు ప్రధాన ప్రాంతాలను 'కాలుష్య హాట్‌స్పాట్లు'గా అధికారులు గుర్తించారు. అవి ఖైరతాబాద్-కోఠి, జీడిమెట్ల, బీహెచ్ఈఎల్-అమీర్‌పేట, నాంపల్లి-చార్మినార్, మెహిదీపట్నం-హైటెక్‌సిటీ-కూకట్‌పల్లి, సికింద్రాబాద్-సైనిక్‌పురి, ఎల్‌బీనగర్-కోఠి. ఈ ప్రాంతాల్లో గాలి నాణ్యతను మెరుగుపరిచేందుకు ప్రత్యేక చర్యలు అవసరమని పీసీబీ స్పష్టం చేసిందివాయు కాలుష్యం పెరగడానికి కేవలం వాహనాలే కాకుండా, నగర శివార్లలో జరుగుతున్న నిర్మాణ పనులు, పరిశ్రమల ఉద్గారాలు కూడా ప్రధాన కారణమవుతున్నాయి. పీఎం-10 స్థాయి పెరగడం వల్ల శ్వాసకోశ వ్యాధులు, ఊపిరితిత్తుల సమస్యలు తలెత్తే ప్రమాదం ఉందని వైద్యులు హెచ్చరిస్తున్నారు. రాబోయే రోజుల్లో ఎలక్ట్రిక్ వాహనాల వాడకం పెంచకపోతే గాలి నాణ్యత మరింత పడిపోయే ప్రమాదం ఉంది.

# గ్రామాలకు భారీగా నిధులు

హైదరాబాద్, ఫిబ్రవరి 6, గ్రామాల అభివృద్ధికి కీలకమైన 15వ ఆర్థిక సంఘం నిధుల విడుదలకు కేంద్ర ప్రభుత్వం ఎట్టకేలకు గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. కేంద్ర ఆర్థిక శాఖ ఉత్తర్వుల మేరకు గ్రామ పంచాయతీలకు తొలి విడతగా రూ. 259.36 కోట్లను విడుదల చేసింది. ఇది రాష్ట్ర గ్రామ పంచాయతీలకు ఊరటనిచ్చే పరిణామం. ఎన్నికల జాప్యంతో తెలంగాణలో రెండేళ్లుగా నిధులు నిలిచిపోయాయి. 2024-25, 2025-26 ఆర్థిక సంవత్సరాలకు సం బంధించిన 15వ ఆర్థిక సంఘం నిధులు రాష్ట్రానికి రావాల్సి ఉన్నప్పటికీ, పలు కారణాల వల్ల గత రెండేళ్లుగా అవి నిలిచిపోయాయి. దానితో గ్రామ పంచాయతీలు ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొన్నాయి. అయితే కేంద్ర పెద్దలకు రాష్ట్ర పంచాయతీ గ్రామీణ అభివృద్ధి శాఖ మంత్రి సీతక్క పలు దఫాల విజ్ఞప్తులు చేశారు. గ్రామ పంచాయతీల ఆర్థిక ఇబ్బందులను దృష్టిలో ఉంచుకొని మంత్రి సీతక్క ఢిల్లీలో కేంద్ర పంచాయతీరాజ్ శాఖ మంత్రి రాజీవ్ రంజన్ సింగ్, కేంద్ర గ్రామీణాభివృద్ధి శాఖ మంత్రి శివరాజ్ సింగ్ చౌహాన్‌తోపాటు ఇతర కేంద్ర పెద్దలను పలు దఫాలు ప్రత్యేకంగా కలిసి రాష్ట్ర పరిస్థితిని వివరించారు. గ్రామ స్థాయి లో అభివృద్ధి పనులకు ఆటంకాలు ఎదురు కావడం , ప్రజలకు కలుగుతున్న అసౌకర్యాన్ని కేంద్రం దృష్టికి తీసుకెళ్లి నిధులు వెంటనే విడుదల చేయాలని విజ్ఞప్తి చేశారు. అయితే, ఎన్నికలు పూర్తికాకపోవడం కారణంగా నిధుల విడుదల సాధ్యపడలేదు. ఎన్నికల అనంతరం నిధుల విడుదలకు మంత్రి సీతక్క ప్రత్యేక చొరవ చూపారు. మార్చి 31 లోపు నిధులు విడుదల కాకపోతే నిధు లు శాశ్వతంగా రద్దు అయ్యే ప్రమాదం ఉండటంతో ప్రక్రియను వేగవంతం చేశారు.

సంబంధిత శాఖ అధికారులతో పలుసార్లు సమీక్షలు నిర్వహించి నిధులు తీసుకువచ్చే దిశలో దిశా నిర్దేశం చేశారు. గ్రామ పంచాయతీ ఎన్నికలు పూర్తికావడంతో పెండింగ్ నిధులు వెంటనే విడుదల చేయాలంటూ మంత్రి సీతక్క కేంద్ర ప్రభుత్వానికి లేఖలు రాశారు. కేంద్ర శాఖలతో నిరంతర సంప్రదింపులు జరిపారు. అదే సమయంలో రాష్ట్ర పంచాయతీ రాజ్ శాఖ ప్రిన్సిపల్ సెక్రెటరీ ఎన్ శ్రీధర్, ఇతర అధికారులు కూడా నిరంతరంగా కేంద్రంతో ఉత్తర ప్రత్యుత్తరాలు జరిపి నిధుల విడుదలకు కృషి చేశారు. ఈ ప్రయత్నాల ఫలితంగా కేంద్ర ప్రభుత్వం 15వ ఆర్థిక సంఘం నిధుల విడుదల ప్రక్రియను ప్రారంభించింది. 15వ ఆర్థిక సంఘం సిఫారసుల ప్రకారం రాష్ట్రానికి మొత్తం సుమారు రూ. 3,000 కోట్ల వరకు రావాల్సిఉంది. అందులో తొలి విడతగా రూ. 259.36 కోట్లను విడుదల చేయడం పట్ల గ్రామ పంచాయతీల్లో ఆశలు చిగురించాయి.

మిగిలిన నిధులు కూడా దశలవారీగా విడుదల చేయాల్సిఉంది. గ్రామ పంచాయతీలకు ఎంతో కీలకమైన నిధులు విడుదల కావడంపై మం త్రి సీతక్క హర్షం వ్యక్తం చేశారు.

ఈ నిధులతో గ్రామాల్లో మౌలిక సదుపాయాలు మెరుగుపడతాయని, అభివృద్ధి పనులు వేగవంతం అవుతాయని తెలిపారు.

అదే సమయంలో మిగిలిన పెండింగ్ నిధులను కూడా ఆలస్యం చేయకుండా వెంటనే విడుదల చేయాలని కేంద్ర ప్రభుత్వాన్ని మంత్రి సీతక్క విజ్ఞప్తి చేశారు.

# గొప్ప స్ఫూర్తిప్రదాత ఆదర్శమూర్తి రమాబాయి అంబెడ్కర్ -నేడు ఆమె జయంతి



గొప్ప స్ఫూర్తిప్రదాత ఆదర్శమూర్తి రమాబాయి అంబెడ్కర్..ఆమె భారత రాజ్యాంగ నిర్మాత బాబా సాహెబ్ డాక్టర్ బిఆర్.అంబేద్కర్ సతీమణి రమాబాయి అంబెడ్కర్. ఈమె ఫిబ్రవరి 7న,1898 లో జన్మించింది. మాత రమాబాయి ప్రపంచ మేధావిని తీర్చిదిద్ది దేశానికే దీపమయ్యారు. రమాభాయి బాబా సాహెబ్ ను గుర్తించినంతగా తన స్వంత జాతి ప్రజలు బాబా సాహెబ్ విజయాలకు కారణమైన రామబాయిని గుర్తించలేదనే చెప్పాలి. తన త్యాగాల పునాదుల మీద బాబా సాహెబ్ ని ఒక మేను పర్వతంగా తాను నిలబెట్టింది. డాక్టర్ అంబేద్కర్ గారి ఒకొక్క మెట్టు వెనుక రమాబాయి అమ్మ పంటి బిగువున బిగపట్టిన బాధ తాలూకు గాయలున్నాయి. బాబా సాహెబ్ ఇదంతా గుర్తించారు. ఆమెకు గుర్తుగా 1941 ఆయన వ్రాసిన 'థాట్స్ ఆన్ పాకిస్తాన్' పుస్తకాన్ని అంకితమిచ్చారు. అతి తొందరగా "నా "అనుకునే వారిని పోగొట్టుకున్న రమాబాయితో బాబా సాహెబ్ వివాహం 1906 లో బైకుల్లా మార్కెట్ లో జరిగింది అప్పుడు బాబా సాహెబ్ కి పద్నాలుగు ఏళ్ళు, రమాబాయికి తొమ్మిది ఏళ్ళు. అతి చిన్నవయసులోనే వివాహం జరగడం వలన రమాబాయి చదువుకు దూరం అయ్యింది. బాబా సాహెబ్ తనకు చదువు చెప్పేంచాలని ప్రయత్నం చేయడం జరిగింది, ఈ ప్రయత్నంలో ఆమె కొద్దిగా వార్త పత్రికల హెడ్ లైన్ లు చదవవలగడం నేర్చుకుంది. తన పెళ్లి తరువాత బాబా సాహెబ్ మెట్రిక్యులేషన్ పాస్ అయ్యారు. డాక్టర్ అంబెడ్కర్ గారికి ఎల్లవేళలా తోడుంటూ ఎన్నో కష్టాలను ఓర్చుకుంటూ జీవనం సాగించడం జరిగింది. ఉన్నత చదువులకు బరోడా రాజు ప్రోద్బలం తో బాబా సాహెబ్ లండన్ వెళ్లడం జరిగింది. ఆ సమయంలో ఇంటి బాధ్యతలు రమాబాయి ఒక్కరే నెరవేర్చుకున్నారు. బాబా సాహెబ్ ఉన్నత చదువులకోసం తాను ఎన్నో బాధలను అనుభవించింది. ఇల్లు గడవని స్థితిలో రమాబాయి పిడకలు చేసి అమ్మేవారు ఆ డబ్బులతో ఇల్లు గడిచేలా చూడటమే కాకుండా అందులో కొంత డబ్బు డాక్టర్ అంబెడ్కర్ కి పంపించేవారు. ఆమె జీవిత కాల కష్టమే ఈ రోజున రాజ్యాంగం ద్వారా హక్కులు అణగారిన వర్గాల ప్రజలు అనుభవిస్తున్నారని అనడంలో సందేహం లేదు. ఈ విషయాలు స్వయంగా డాక్టర్ అంబెడ్కర్ గారు 3 ఫిబ్రవరి 1928 న బహిష్కృత భారత్ పక్ష పత్రికలో తన సంపాదకీయంలో రాశారు. ఒకొక్కరుగా తన బిడ్డలు రాలి పోతున్నా మొక్కవోని ధైర్యం రమాబాయి సొంతం, ఎంతటి బాధనైన తన గుండెల్లోనే దాచుకుని బాబా సాహెబ్ కి ధైర్యాన్నీ నూరిపోసేవారు. 1907 నుండి మొదలయిన బాబా సాహెబ్ చదువు ప్రస్థానం 1953 ఉస్మానియా యూనివర్సిటీ గౌరవ డాక్టరేట్ తో ముగిసింది. ఇవి సాధించటానికి వాళ్ళు ఇద్దరూ కారణమే, ఈ ప్రతీ చదువు వెనుక రమాబాయి త్యాగం ఉంది. బాబా సాహెబ్ లండన్ కి వెళ్తున్నపుడు రమాబాయి గర్భవతిగా ఉంది. రమాబాయి అమ్మ యొక్క కుమారుడు 'రమేష్' చనిపోయారు, 'గంగాదర్' చనిపోయారు, ఒక్కగానొక్క ఆడ కూతురు 'ఇందు' చనిపోయారు, చివరివారు బాబా సాహెబ్ కి అత్యంత ఇష్టుడు చిన్నవాడు అయినా 'రాజ్ రతన్' కూడా చనిపోయాడు, యశ్వంత్ అంబేద్కర్ ఒక్కరే మిగిలాడు. బాబా సాహెబ్ జీవితం అంటే పోరాటం ఆ పోరాటంలో తనతో పాటు రమాబాయి అమ్మకూడా తన వంతు పనిచేసింది. రమాబాయికి చదువు విషయంలో బాబా సాహెబ్ ని చూసి గర్వపడేది. అసమాన ఆయన ప్రతిభను చూసి నివ్వెర పోయేది. సమానత్వం కోసం ఆయన పడుతున్న తపనకు చలించిపోయేది. ఇదంతా చేస్తూ ఆయన ఆరోగ్యనీ కాపాడుకోలేక పోతున్నారు అంటూ అనుక్షణం తపన పడేది. రమాబాయి అమ్మ అంటే త్యాగనీ, రమాబాయి అమ్మ అంటే ఒక పోరాటం, చివరకు 1935 మే 27న ఆమె తుదిశ్వాస విడిచారు. ఆమె మరణించిన తర్వాత అంబేద్కర్ కన్నీరుమున్నీరుగా విలపించారు. చివరకు సన్యాసం తీసుకోవాలని భావించారు. ఎంతోమంది మిత్రులు నచ్చచెప్పి అంబేద్కర్‌ని మామూలు మనిషిగా మార్చారు. ఈవిధంగా కటికదారిద్ర్యంలో జీవితం కొనసాగించిన రమాబాయి ఏ రకమైన ప్రలోభాలనూ తన దరిదాపుల్లోకి రానివ్వలేదు. తన భర్త బారిష్టరైనా ఆమె పిడకలు వేసి సంసారాన్ని నడిపించారు. ఆమె ఇవన్నీ చూస్తూ కేవలం తన బాధ్యతలను నెరవేరుస్తున్నానని అనుకున్నాను. కాని తనకు తెలియకుండానే ఆత్మగౌరవంతో, మానసిక నిబ్బరంతో జీవించారు. ప్రపంచమేధావి అయిన అంబేద్కర్ జీవన గమనంలో రహదారిగా మారారు. ఇలాంటి ధన్యజీవి రమాబాయి అంబేద్కర్ జీవితం అందరికీ ఆదర్శం.

# పంటల రక్షణ పేరుతో విద్యుత్ ఫెన్సింగ్ ప్రాణాంతకం

## - విద్యుత్ ఎస్ ఈ గంగాధర్



పెద్దపల్లి :అడవి జంతువుల నుండి పంటల రక్షణ పేరుతో విద్యుత్ ఫెన్సింగ్ ఏర్పాటు చేస్తే ప్రాణాంతకమని ఎట్టి పరిస్థితుల్లోనూ విద్యుత్ ఫెన్సింగ్ వేయవద్దని ఎన్పీడీసీఎల్ ఎస్ఈ గంగాధర్ హెచ్చరించారు. అ డవి జంతువుల నుంచి పంటలను కాపాడుకునేందు కు వరి పొలాలు, వ్యవసాయ భూముల చుట్టూ అక్రమంగా విద్యుత్ ఫెన్సింగ్ ఏర్పాటు చేయడం వల్ల తీవ్రమైన విద్యుత్ ప్రమాదాలు సంభవి స్తున్నాయని పెద్దపల్లి సర్కిల్ సూపెరింటెండింగ్ ఇంజనీర్ గంగాధర్ తెలిపారు. ఈ ప్రమాదాల కారణంగా గతంలో అనేక చోట్ల రైతులు, వ్యవసాయ కూలీలు, అలాగే పశువులు ప్రాణాలు కోల్పోయిన సంఘటనలు చోటుచేసుకున్నాయని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. విద్యుత్ లైన్లకు నేరుగా లేదా అనధికారికంగా వైర్లు అనుసంధానించి ఫెన్సింగ్ చేయడం పూర్తిగా చట్టవిరుద్ధమని, ఇది అత్యంత ప్రమాదకరమైందని స్పష్టం చేశారు. రాత్రి వేళల్లో ఈ ఫెన్సింగ్ మరింత ప్రమాద కరంగా మారి, పొలాల్లో పనిచేసే రైతులు, కూలీలు తెలియక తాకితే ప్రాణాంతక ప్రమాదాలకు దారి తీస్తుందని తెలిపారు. విద్యుత్ ఫెన్సింగ్ కారణంగా మనుషులకే కాకుండా, ఆవులు, ఎద్దులు, మేకలు వంటి పశువులు కూడా విద్యుదాఘాతానికి గురై మృత్యువాత పడుతున్నాయని ఎస్ఈ తెలిపారు. ఇది వారి కుటుంబాలకు తీరని నష్టం కలిగిస్తోందని పేర్కొన్నారు. అక్రమంగా విద్యుత్ ఫెన్సింగ్ ఏర్పాటు చేసిన వారిపై చట్టపరంగా కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించా రు. ముఖ్యంగా సోలార్ ఆధారిత ఫెన్సింగ్, గార్డింగ్, ఇతర సురక్షిత వ్యవసాయ పద్ధతులను వినియోగించు కోవాలని ఆయన సూచించా రు. ప్రజలు తమ పరిసరాల్లో ఎక్కడైనా అక్రమ విద్యుత్ ఫెన్సింగ్ ఉన్నట్లు గమనిస్తే వెంటనే సంబంధిత విద్యుత్ అధికారులకు సమాచారం ఇవ్వాలని ఎస్ ఈ కోరారు. విద్యుత్ ప్రమాదాల నివారణ కు ప్రతి ఒక్కరూ బాధ్యతగా వ్యవహరించాలని విజ్ఞప్తి చేశారు .

# ఫిబ్రవరి 7, 1677 ఈ తేదీకో ప్రత్యేకత ఉంది –349 ఏళ్ల క్రితం ఛత్రపతి శివాజీ హైదరాబాద్ పాతబస్తీకి వచ్చిన రోజు

హిందూ సామ్రాజ్య నిర్మాత శివాజీ మహారాజ్ పేరు విన్నా, ఆయన వీరోచిత పోరాటాలు, విజయాలు గుర్తుకు వచ్చినా మన రోమాలు నిక్కపొడచుకుంటాయి.. అలాంటి గొప్ప యోధుడు మన భాగ్యనగరానికి వచ్చారనే ముచ్చట ఆసక్తిని కలిగిస్తోంది కదూ.. అయితే శివాజీ యాత్రా విశేషాలను సంక్షిప్తంగా తెలుసుకుందామా? మొఘల్ సామ్రాట్ ఔరంగజేబ్ గోల్కొండ సామ్రాజ్యంపై కన్నేశాడు.. మరోవైపు ఛత్రపతి శివాజీ తన దండయాత్రలతో ఔరంగజేబ్ కంటిలో నలుసైపోయారు. శత్రువు శత్రుడు మిత్రుడవుతాడనేది యుద్ధనీతి సూత్రం.. అలా శివాజీకి, గోల్కొండ పాలకుడు అబుల్ హాసన్ తానీషాకు మైత్రి కుదిరింది.. ఇందులో మహామంత్రి మాదన్న, శివాజీ రాయబారి నీరజ్ పంత్ కీలకపాత్ర పోశించారు.. 1677 ఫిబ్రవరి మాసంలో 50 వేల మంది సైనిక బలగంతో గోల్కొండకు వచ్చిన ఛత్రపతి శివాజీకి తానీషా ఘన స్వాగతం పలికారు.. ఇరువురి మధ్య కీలక ఒప్పందాలు కుదిరాయి..ఛత్రపతి శివాజీ నెల రోజుల పాటు భాగ్యనగరంలో విడిది చేశారు.. ఫిబ్రవరి 7, 1677 నాడు ఆయన శ్రీశైల మల్లికార్జునుడిని దర్శించుకోవడానికి బయలు దేరారు.. శివాజీ తన అశేష సేనావాహినితో పురానాపూల్ వంతెన మీదుగా మూసీనదిని దాటారు. ఆ తర్వాత చార్మినార్ ద్వారా మొఘల్ పురాలోని మహంకాళీ మందిరానికి వచ్చారు. ఈ ఆలయంలో ఛత్రపతి శివాజీ చాలాసేపు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆ సమయంలో 'జై భవానీ, వీర శివాజీ' అనే నినాదాలు మార్మోగాయి.. శ్రీశైలం వెళ్లే మార్గంలో ఉన్న మహేశ్వరం శివగంగ ఆలయాన్ని కూడా శివాజీ దర్శించారని తెలుస్తోంది.. మల్లికార్జున స్వామికి ప్రత్యేక పూజలు నిర్వహించిన శివాజీ, భ్రమరాంబికా దేవీ గర్భాలయంలో ధ్యానమగ్నుడయ్యారు. ఆ సమయంలో అమ్మవారు ప్రత్యక్షమై శివాజీకి వీర ఖడ్గాన్ని బహూకరించిందని చెబుతారు.శివాజీ మహరాజ్ శ్రీశైలం ఆలయానికి ఒక రాజగోపురం కూడా నిర్మించారు. శివాజీ భాగ్యనగర రాకకు గుర్తుగా పూరానాపూల్ దర్వాజాకు ఆయన గుర్రపు నాడాలను బిగించారని స్థానికులు చెప్పుకుంటుంటారు. శివాజీ సందర్శించిన మహంకాళీ మందిరాన్నిగోల్కొండ మంత్రులు అక్కన్న మాదన్నలు కట్టించారు. తర్వాత కాలంలో ఈ ఆలయం అక్కన్న మాదన్నల పేరుతోనే ప్రసిద్ధి పొందింది. హైదరాబాద్ నగరంలో పలు చోట్ల ఛత్రపతి శివాజీ విగ్రహాలు కనిపిస్తుంటాయి. అయితే నేటి తరానికి శివాజీ రాక గురుంచి పెద్దగా తెలియదు. ఆ మహాయోధున్ని మరోసారి గుర్తు చేసుకోవడానికి ఈ రోజు మంచి సందర్భం.

# గోపాలరావుపేట లో మహాశివరాత్రి జాతర పత్రిక ఆవిష్కరణ:

రామడుగు మండలం గోపాలరావుపేట గ్రామంలో మహాశివరాత్రి సందర్భంగా శివాలయం ఆవరణలో పత్రిక ఆవిష్కరణ చేశారు. ఈ ఆవిష్కరణలో ముఖ్య అతిథులు గ్రామ సర్పంచ్ ఎడవల్లి వనజ నరేందర్ రెడ్డి ఉప సర్పంచ్ బుర్ర నరేష్ గౌడ్ వారి ఆధ్వర్యంలో శుక్రవారం జాతర పత్రిక ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మహాశివరాత్రి జాతరలో ప్రతి ఒక్కరూ పాల్గొని విజయవంతం చేయాలని గ్రామ సర్పంచ్ కోరారు. ఈ పత్రిక ఆవిష్కరణలో గ్రామ సర్పంచ్ ఉప సర్పంచ్ ఉత్సవ కమిటీ అధ్యక్షులు డైరెక్టర్లు కమిటీ సభ్యులు పురోహితులు గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# రాజధాని రైతులు త్యాగధనులు

**వైష్ణవి (అమరావతి బ్రాండ్ అంబాసిడర్)**

### అమరావతి బ్రాండ్ అంబాసిడర్ వైష్ణవికి ఘన సత్కారం

### రాజధాని నిర్మాణానికి భూములు ఇచ్చిన రైతులకు పాదపూజ చేసిన అంబుల వైష్ణవి, డాక్టర్ మనోజ్ తండ్రి, కుమార్తెలను ఘనంగా సన్మానించిన రాజధాని రైతులు



ప్రజా రాజధాని నిర్మాణానికి భూములు ఇచ్చిన అన్నదాతలు త్యాగధనులని అమరావతి బ్రాండ్ అంబాసిడర్ అంబుల వైష్ణవి కొనియాడారు. గురువారం ఆమె తండ్రి మనోజ్ తో కలిసి రాజధాని గ్రామం అనంతవరం కొండపై వెంకటేశ్వరస్వామిని దర్శించుకున్నారు. అనంతరం రాజధాని నిర్మాణానికి భూములు ఇచ్చిన రైతులు, మహిళలకు పాద పూజ చేసి సన్మానించారు. ప్రతి ఒక్కరూ అమరావతి నిర్మాణంలో భాగస్వాములు కావాలని వైష్ణవి సూచించారు. ఈ సందర్భంగా వైష్ణవి, డాక్టర్ మనోజ్ ను రాజధాని రైతులు ఘనంగా సన్మానించారు.

# జగ్గంపేట ఇర్రిపాకలో వెంకటేశ్వర కళ్యాణం

జగ్గంపేట దేవాదాయ ధర్మాదాయ శాఖ ఆధ్వర్యంలో మూడు రోజుల పాటు కళ్యాణ మహోత్సవాలు నిర్వహిస్తున్నట్లు టీటీడీ బోర్డు సభ్యులు, జగ్గంపేట నియోజకవర్గ ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ తెలిపారు.

జగ్గంపేట మండలం ఇర్రిపాకలో ఆయన మీడియాతో మాట్లాడారు. ఇర్రిపాకలో ఉన్న శివాలయ, వెంకటేశ్వరస్వామి ఆలయాలను తిరుమల తిరుపతి దేవస్థానం దత్తత తీసుకుంటుందన్నారు. దత్తతను ఆమోదించిన సీఎం చంద్రబాబుకు ఆయన కృతజ్ఞతలు తెలిపారు. ఆలయాలను అప్పగించే ముందు కళ్యాణ మహోత్సవాలను నిర్వహించాలని సంకల్పించి 7 వ తేదీన టిటిడి ఆధ్వర్యంలో శ్రీనివాస కళ్యాణం, 8 వ తేదీన అన్నవరం సత్యనారాయణస్వామి దేవస్థానం ఆధ్వర్యంలో సామూహిక వ్రతాలు, స్వామివారి కళ్యాణం నిర్వహించడం జరుగుతుందన్నారు. 9 వ తేదీన శ్రీశైలం మల్లిఖార్జున స్వామి దేవస్థానం ఆధ్వర్యంలో శివపార్వతుల కళ్యాణం నిర్వహించడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమాల్లో రాష్ట్ర మంత్రి ఆనం రామనారాయణరెడ్డి, టిటిడి చైర్మన్ బి ఆర్ నాయుడు, బోర్డు మెంబర్లు, దేవాదాయ శాఖ అధికారులు రానున్నారని తెలిపారు.

# ముఖ్యమంత్రి ఉన్న సమయంలోకేసీఆర్ ఫామ్ హౌస్ కే పరిమితమయ్యారు

మెదక్ జిల్లా కాళేశ్వరం కాలువ ద్వారా బిఆర్ఎస్ లక్షల కోట్లు దోచుకుందంటూ మండిపడ్డారు కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి.మెదక్ జిల్లా రామాయంపేటలో మున్సిపల్ ఎన్నికల ప్రచారంలో భాగంగా కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి రఘునందన్ రావు భారీ బహిరంగ సభలో పాల్గొన్నారు కేంద్రమంత్రి కిషన్ రెడ్డి మాట్లాడుతూ కేసీఆర్ ముఖ్యమంత్రి ఉన్న సమయంలో ఫామ్ హౌస్ కే పరిమితమయ్యారు ఎంపీ ఎమ్మెల్సీ ఎన్నికల్లో బిఆర్ఎస్ సీటు గెలవలేదని అన్నారు కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వ భూమి వికరించి డబ్బులు దోచుకుంటుందని మండిపడ్డారు. అనంతరం మెదక్ ఎంపీ రఘునందన్ రావు మాట్లాడుతూ సిద్దిపేట కోమటి చెరువును ఖర్చు చేసి అభివృద్ధి చేశారు రామాయణం దత్తత తీసుకొని మల్లెచెరువుకు 100 కోట్లు కూడా కేటాయించలేదు రామాయంపేట ఎన్నికల బరిలో ఉన్న అభ్యర్థులను బిఆర్ఎస్ నాయకులు బెదిరింపులకు గురిచేస్తే ఊరుకునే ఊరుకునే ప్రసక్తి లేదని మండిపడ్డారు పద్మాదేవేందర్ రెడ్డి ఎమ్మెల్యేగా ఉండి రామాయంపేట ను ఏలాంటి అభివృద్ధి చేయలేదని మండిపడ్డారు.

# తెలంగాణ జనసేన నేతలతో పవన్ కళ్యాణ్ భేటి



విజయవాడ తెలంగాణ జనసేన నేతలతో అధినేత పవన్ కళ్యాణ్ సమావేశమయ్యారు. మున్సిపల్ ఎన్నికల ప్రచారం సందర్భంగా సమావేశమైయారు. ఈ సందర్భంగా అయన పార్టీ నాయకులకు దిశానిర్దేశం చేసారు. 7,8 తేదీల్లో జనసేన అభ్యర్థులకు, బీజేపీ పార్టీ అభ్యర్థులకు మద్దతుగా ఎన్నికల ప్రచారంలో అయన పాల్గొంటారు. ఈ మున్సిపల్ ఎన్నికల్లో జనసేన 330 పైగా స్థానాల్లో పోటీ చేస్తుంది.

# యాసంగి పంటల నమోదుకు రైతులు సహకరించాలి

పెద్దపల్లి యాసంగి పంటల నమోదుకు రైతులు సహకరించాలని ఏఈఓ వినయ్ కుమార్ పేర్కొన్నారు. మండలంలోని పలు గ్రామాల్లో పెద్దపల్లి ఏఈఓ వినయ్ కుమార్ రైతులు సాగు చేసిన పంటల నమోదును క్షేత్ర స్థాయిలో పరిశీలిస్తూ నమోదు చేసుకుం టున్నారు. ఇందులో భాగంగా గత మూడు రోజులుగా ఆయా గ్రామాల్లో నమోదు కార్యక్రమం పూర్తి చేసుకోగా శుక్రవారం పట్టణనీలోని చందపల్లి పాత గ్రామ పంచాయతీ బస్తీ దవాఖాన వద్ద రైతులతో సమావేశం నిర్వహించి, దీని వల్ల రైతులకు కలిగే లాభాలు వివరించారు. అలాగే మక్క పంట వేసిన రైతులు, పంట ను మార్చిన రైతులు ఇంకా ఎవరైనా నమోదు ఉంటే వచ్చి చేసుకోవాలని ఆయన సూచించారు. అనంతరం ఆయన రైతులతో కలిసి పంటల నమోదుకు వెళ్లారు.

# ఆటో డ్రైవర్ గా మారిన మంత్రి పొన్నం



హుస్నాబాద్ మున్సిపల్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ ప్రచారం రోజురోజుకీ మరింత ఊపందుకుంది.ప్రజల మధ్యకే వెళ్లి, వినూత్న శైలిలో ప్రచారం నిర్వహిస్తూ రాజకీయంగా కొత్త చర్చకు తెరలేపారు మంత్రి పొన్నం ప్రభాకర్.అధికార హోదాను పక్కనబెట్టి స్వయంగా ఆటో డ్రైవర్గా మారి ప్రచారం చేయడం ఇప్పుడు హుస్నాబాద్లో హాట్ టాపిక్గా మారింది. కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులను గెలిపించాలనే లక్ష్యంతో చేసిన ఈ ప్రచారం పార్టీ శ్రేణులు, కార్యకర్తల్లో అపూర్వ ఉత్సాహాన్ని నింపుతోంది. పెద్దమ్మ ఆలయం నుంచి ఎల్లమ్మ ఆలయం వరకు హుస్నాబాద్ వీధుల్లో వినూత్న ఎన్నికల ప్రచారం నిర్వహించారు.కాంగ్రెస్ పార్టీ అభ్యర్థుల విజయమే లక్ష్యంగా స్వయంగా ఆటో నడిపారు మంత్రి పొన్నం ప్రభాకర్.ప్రజలతో నేరుగా పలకరిస్తూ ఇంటి ఇంటికీ కాంగ్రెస్ సందేశాన్ని తీసుకెళ్లారు.ప్రచారంలో భాగంగా స్థానిక సమస్యలను తెలుసుకుంటూ కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను ప్రజలకు వివరించారు మంత్రి పొన్నం ప్రభాకర్.మంత్రి ఆటో నడపడం చూసిన ప్రజలు, కార్యకర్తలు ఉత్సాహంగా నినాదాలు చేస్తూ మద్దతు తెలిపారు.

# శ్వేతపత్రం విడుదల చేయాలంటూ బండి సంజయ్ డిమాండ్? కౌంటర్ ఇచ్చిన మంత్రి శ్రీధర్ బాబు..

కరీంనగర్ జిల్లా కేంద్రంలో మున్సిపల్ ఎన్నికల ప్రచారం రసవత్రంగా సాగుతున్నాయి.ఎన్నికల ప్రచార వేదికగా మారిన కరీంనగర్లో రాజకీయ పార్టీల నేతల మాటలు తూటాలుగా మారాయి.అభివృద్ధి నిధులే అంశంగా బీజేపీ?కాంగ్రెస్ నేతల మధ్య ఆరోపణలు, ప్రత్యారోపణలు వెల్లువెత్తాయి.కరీంనగర్ అభివృద్ధికి కాంగ్రెస్ ప్రభుత్వం చెబుతున్న లెక్కలు పూర్తిగా అవాస్తవమని కేంద్ర మంత్రి బండి సంజయ్ మండిపడ్డారు.గురువారం కరీంనగర్లో మీడియాతో మాట్లాడిన ఆయన రాష్ట్ర ప్రభుత్వం కరీంనగర్ జిల్లాకు రూ.1,400 కోట్లు ఇచ్చిందన్న సీఎం ప్రకటన పెద్ద డ్రామా అంటూ విమర్శించారు.గత రెండేళ్ల కాంగ్రెస్ పాలనలో జిల్లాకు నయాపైసా కూడా ఇవ్వలేదని ఆరోపించిన బండి సంజయ్?అభివృద్ధి నిధుల కేటాయింపుపై వెంటనే శ్వేతపత్రం విడుదల చేయాలని డిమాండ్ చేశారు.అంతేకాదు ఫోన్ ట్యాపింగ్, ఇతర కుంభకోణాలపై ఆధారాలున్నా కేసీఆర్ కుటుంబ సభ్యులను ఎందుకు అరెస్ట్ చేయడం లేదని ప్రశ్నించారు.ఇది కాంగ్రెస్?బీఆర్ఎస్ మధ్య ఉన్న అంతర్గత అవగాహనకే నిదర్శనమని వ్యాఖ్యానించారు.మంత్రి శ్రీధర్ బాబు కౌంటర్ :మంత్రి శ్రీధర్ బాబు స్పందిస్తూ?కాంగ్రెస్ను ప్రశ్నించే ముందు బండి సంజయ్ తన ఎంపీ పదవీకాలంలో కరీంనగర్కు ఏం తీసుకొచ్చారో చెప్పాలని సవాల్ విసిరారు.మున్సిపల్ కార్పొరేషన్కు రూ.1,400 కోట్ల నిధులపై విడుదల చేసిన శ్వేతపత్రం తమ అభివృద్ధి విజయానికి నిదర్శనమని తెలిపారు.అంతకుమించిన అభివృద్ధి పనులు చేపట్టామని స్పష్టం చేశారు.సన్నబియ్యం పంపిణీ, ఉచిత విద్యుత్, మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం వంటి సంక్షేమ పథకాలే కాంగ్రెస్ ప్రభుత్వ పనితీరుకు సాక్ష్యమని మంత్రి శ్రీధర్ బాబు పేర్కొన్నారు.

# స్విమ్స్ కు రూ.10,00,116/- (రూ. పది లక్షల నూట పదహారు రూపాయలు) విరాళం



శ్రీ వెంకటేశ్వర వైద్య విజ్ఞాన సంస్థ (స్విమ్స్) ఆసుపత్రికి స్విమ్స్ శ్రీ బాలాజి ఆరోగ్య వరప్రసాదిని పథకానికి బెంగుళూరు నగరానికి చెందిన నారాయణ సిల్క్స్ అధినేత నమ్రత ఆర్ దేవత తండ్రి డి.ఎస్. రాఘవేంద్ర కోరిక మేరకు స్విమ్స్ హాస్పిటల్ పేద రోగులకు అందిస్తున్న వైద్య సేవలను పరిగణలోనికి తీసుకొని విరాళం అందించినట్టు తెలిపారు. దాత తరపున తిరుపతి వాస్తవ్యులు వై.రాఘవేంద్ర చేతుల మీదుగా 10,00,116/- (పది లక్షల నూట పదహారు రూపాయల) విరాళాన్ని డి.డి. రూపంలో స్విమ్స్ డైరెక్టర్ కార్యాలయంలో స్విమ్స్ సంచాలకులు మరియు ఉపకులపతి డా? ఆర్.వి. కుమార్ కి అందజేశారు.స్విమ్స్ సంచాలకులు మరియు ఉపకులపతి డా? ఆర్.వి. కుమార్ విరాళదాత నారాయణ సిల్క్స్ అధినేత నమ్రత ఆర్ దేవత కి ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేసి, ఇచ్చిన విరాళాన్ని పేద రోగుల వైద్య సేవలకు ఉపయోగిస్తామని తెలియజేశారు.

## బిఆర్ఎస్ లో చేరిన మాజీ కౌన్సిలర్ భర్త ఉలువల వెంకటేశం

### మునిసిపల్ ఎన్నికలవేళ బిజెపికి బిగ్ షాక్ తగిలింది



**అందోల్ నియోజకవర్గం ప్రతినిధి ఫిబ్రవరి 6 (ప్రజాబలం )సంగారెడ్డి జిల్లా :** మున్సిపల్ ఎన్నికల వేల బీజేపీకి షాక్ తగిలింది, ఎన్నికలు సమీపిస్తుడడంతో, నాయకులు తమ సొంత గూటికి చేరుకుంటున్నారు, ఆందోల్– జోగిపేట, మున్సిపల్ పరిధిలోని, ఉలువల వెంకటేశం, పూరఎన్నికల్లో, బిజెపి పార్టీ తరఫున నామినేషన్ వేసి, తీరా సమయానికి గులాబీ గూటికి చేరారు, గత మున్సిపల్ ఎన్నికల్లో మూడో వార్డు బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థిగ గెలుపొందిన ఉలువల మాధవి, భర్త ఉలువల వెంకటేశం, రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన, కొద్ది రోజులకే, బిజెపి తీర్థాన్ని పుచ్చుకున్నారు, పుర ఎన్నికలు సమీపిస్తుండడంతో, బిజెపి పార్టీ తరఫున ఎన్నికల్లో పోటీ చేసేందుకు, నామినేషన్ కూడా దాఖలు చేశారు, బిజెపిలో తాను నమ్మిన సిద్ధాంతాలను కాదని, ప్రజలు బిఆర్ఎస్ వైపే మొగ్గ చూపుతుండడంతో, ఇది గమనించిన ఉలువల వెంకటేశం, బిజెపి తరఫున తాను వేసిన నామినేషన్ను, ఉపసంహరించుకొని, మాజీ ఎమ్మెల్యే క్రాంతి కిరణ్, మునిసిపల్ ఎన్నికల పరిశీలకులు నరహరి రెడ్డి, ఆధ్వర్యంలో గులాబీ కండువా కప్పుకున్నారు,బిఆర్ఎస్ పార్టీలో ఉలువల వెంకటేశం చేరడంతో, బిజెపి పార్టీకి షాక్ తగిలినట్లు అయింది, ఈ సందర్భంగా క్రాంతి కిరణ్ మాట్లాడుతూ, అందోల్ జోగిపేట్ మున్సిపల్ గడ్డపై,బిఆర్ఎస్ జెండా ఎగరడం ఖాయమైంది అన్నారు, కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన రెండేళ్లలో పట్టణ అభివృద్ధి కుంటుపడింది అన్నారు, పట్టణ ప్రజలకు కనీస సౌకర్యాలు కల్పించడంలో, మంత్రి దామోదర్ రాజనర్సింహ, విఫలమయ్యారని విమర్శించారు, బిఆర్ఎస్ పార్టీని గెలిపించడానికి ప్రజలు సిద్ధంగా ఉన్నారని, కార్యకర్తలు ఏకధాటిపై ఉండి, ఎన్నికలను ఎదుర్కోవడానికి సన్నద్ధం అవుతున్నారని ఆయన అన్నారు, తాజా మాజీ కౌన్సిలర్ ఉలువల మాధవి వెంకటేష్, మాట్లాడుతూ, మళ్లీ బీఆర్ఎస్ పార్టీలోకి, మాజీ ఎమ్మెల్యే చంటి క్రాంతి కిరణ్, తనను ఆహ్వానించడం ఆనందంగా ఉందని తెలిపారు, రాష్ట్రంలో ప్రజలు బిఆర్ఎస్ పార్టీ వైపే మొగ్గు చూపుతున్నారని, మళ్లీ రాష్ట్రంలో, ఆందోల్ జోగిపేట్,మున్సిపాలిటీలో, అత్యధిక స్థానాలను, బిఆర్ఎస్ పార్టీ, కైవసం చేసుకోవడం ఖాయమని, ఆశాభవాన్ని వ్యక్తం చేశారు, ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు, మాసన్ పల్లి నారాయణ, మాజీ ఎంపీపీ రామాగౌడ్, పట్టణ అధ్యక్షుడు శ్రీధర్, వెంకటేశం, తదితరులు పాల్గొన్నారు.....

## బి ఆర్ ఎస్ అభ్యర్థులకు బిఫామ్ లు అందజేత



**అందోల్ నియోజకవర్గం ప్రతినిధి ఫిబ్రవరి 6 (ప్రజాబలం) సంగారెడ్డి జిల్లా :** అందోల్– జోగిపేట, మున్సిపల్ ఎన్నికల బరిలో నిలిచిన, బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థులకు, బి ఫామ్లను అందజేసిన మాజీ ఎమ్మెల్యే చంటి క్రాంతి కిరణ్, 20 వార్డుల్లో బిఆర్ఎస్ పార్టీ తరఫున పోటీ చేస్తున్న వారికి, ఆందోల్ జోగిపేట్, పట్టణ ప్రజల ఇష్టదైవమైన, శ్రీ జోగినాథ స్వామి ఆలయం వద్ద పూజలు నిర్వహించి, అభ్యర్థులకు బి ఫారాలను అందజేశారు, అనంతరం పట్టణ అభివృద్ధికి కంకణ బద్ధులమై ఉంటామని, నీతి నిజాయితీగా పనిచేస్తూ, పట్టణ ప్రజల సమస్యలు తీర్చడంలో ముందు ఉంటామని, అభ్యర్థులతో ప్రమాణం చేయించారు, కెసిఆర్ మార్గదర్శకత్వంలో, ఆందోల్ –జోగిపేట,పట్టణ అభివృద్ధికి పాటుపడుతామని, ప్రమాణం చేశారు, 1వ వార్డు, మన్నె చక్రపాణి, 2వ, వార్డ్ జన విజయ్ కుమార్,3 వ,వార్డు పస్తం ప్రవీణ్ కుమార్,, 4 వ, వార్డ్ మల్లెల మాధవి, 5 వ,వార్డు తాలూకా విజయలక్ష్మి,6వ, వార్డు రొయ్యల నాగరాణి, 7 వ,వార్డు మహమ్మద్ షకీల్ ఖురేషి, 8వ వార్డు, రాచకొండ నాగరత్నం గౌడ్, 9వ వార్డు, హనుమంతరావు,పేట శోభ నారాయణ గౌడ్, పదో10 వ వార్డు చౌరి గారి విజయలక్ష్మి,, 11వ, వార్డు బీర్ల లత, 12వ వార్డు అల్లే విద్య, 13వ వార్డు పట్లూరి శివశంకర్,14వ వార్డు పల్లే నాగజ్యోతి,15వ వార్డు మహమ్మద్ ఇమ్రాన్ ఖాన్,16వ వార్డు గాజుల రవి కుమార్, 17వ వార్డు కెడావత్ గణేష్, 18వ వార్డు కట్టెలు నాగజ్యోతి, 19వ వార్డు గాడిళ్ల భారతి విట్టల్ గౌడ్, 20వ వార్డు డాకూరి బుడాల నాగభూషణం, వీరందరికీ, క్రాంతి కిరణ్ మరియు ఎన్నికల పరిశీలకులు, నరహరి రెడ్డి, అభినందించారు..

# 822 కోట్ల రూపాయలతో సంగారెడ్డి పట్టణం అభివృద్ధి జరిగింది...

**కాంగ్రెస్ ప్రభుత్వానికి ఎప్పుడు నూకలు చెలించాలో ప్రజలకు బాగా తెలుసు**

**కేసీఆర్ ఆనవాళ్లను చెరిపేయడమే కాంగ్రెస్ ప్రభుత్వ పనిగా మారిందా..?**

**సంగారెడ్డి ఎమ్మెల్యే చింత ప్రభాకర్**



**సంగారెడ్డి జిల్లా ప్రతినిధి ఫిబ్రవరి 6(ప్రజాబలం)సంగారెడ్డి జిల్లా:సంగారెడ్డి/** సంగారెడ్డి పట్టణంలో గత బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో మంజూరైన ఇంటిగ్రేటెడ్ వెజ్ నాన్ వెజ్ మార్కెట్ యార్డ్ పనులు నిలిచిపోయిన నేపథ్యంలో, సంగారెడ్డి ఎమ్మెల్యే చింత ప్రభాకర్ బీఆర్ఎస్ పార్టీ శ్రేణులతో కలిసి మార్కెట్ యార్డ్‌ను సందర్శించారు. అనంతరం ఆయన మీడియాతో మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వంపై తీవ్రస్థాయిలో మండిపడ్డారు,బీఆర్ఎస్ ప్రభుత్వంలో మాజీ ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర్ రావు మాజీ మంత్రి తన్నీరు హరీశ్ రావు అండదండలతో సంగారెడ్డి పట్టణం అన్ని విధాలుగా అభివృద్ధి చెందిందని ఎమ్మెల్యే తెలిపారు,మొత్తం 822 కోట్ల రూపాయలతో సంగారెడ్డి చరిత్రలో ఎన్నడూ లేని విధంగా అభివృద్ధి జరిగిందని, ఆ పనులు నేడు ఎక్కడ చూసినా కళ్లకు కనిపిస్తున్నాయన్నారు,అయితే దురదృష్టవశాత్తు, గత రెండేళ్లుగా అధికారంలో ఉన్న కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో సంగారెడ్డి అభివృద్ధి పూర్తిగా నిలిచిపోయిందని ఆరోపించారు. బీఆర్ఎస్ ప్రభుత్వంలో మంజూరైన నిధులను కూడా కాంగ్రెస్ ప్రభుత్వం విడుదల చేయకపోవడంతో అనేక అభివృద్ధి పనులు మధ్యలోనే ఆగిపోయాయని, కొన్ని పనులను పూర్తిగా రద్దు చేశారని విమర్శించారు,బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో 11 కోట్ల 30 లక్షల రూపాయలతో ప్రారంభించిన అద్భుతమైన ఇంటిగ్రేటెడ్ వెజ్ ఒ నాన్ వెజ్ మార్కెట్ నిర్మాణం కాంగ్రెస్ ప్రభుత్వం రాగానే నిలిచిపోయిందన్నారు,నిధులు నిలిచిపోవడంతో నేడు ఆ మార్కెట్ దయనీయ స్థితిలో ఉందని, దీనికి పూర్తి బాధ్యత కాంగ్రెస్ ప్రభుత్వానిదేనని అన్నారు,ఇది ఒక్కటే కాదని,సంగారెడ్డి పట్టణంలో సీసీ రోడ్లు,అండర్‌గ్రౌండ్ డ్రైనేజీలు,మినీ హాజ్ హౌజ్,పలు ప్రభుత్వ స్థలాలకు కంపౌండ్ వాల్స్ ఇలా దాదాపు 100 కోట్ల రూపాయల విలువైన అభివృద్ధి పనులు కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన తర్వాత నిలిచిపోయాయని స్పష్టం చేశారు,బీఆర్ఎస్ ప్రభుత్వంలో ముఖ్యమంత్రి కేసీఆర్ గారు సంగారెడ్డిపై ప్రత్యేక ప్రేమతో 50 కోట్ల రూపాయలను స్పెషల్ డెవలప్‌మెంట్ ఫండ్ కింద అందించారని గుర్తు చేశారు,కానీ నేటి కాంగ్రెస్ ప్రభుత్వంలో ముఖ్యమంత్రి నుంచి ఒక్క నయాపైసా కూడా సంగారెడ్డికి రాలేదని ఆవేదన వ్యక్తం చేశారు,ముఖ్యమంత్రి కేసీఆర్ గారి ద్వారా, మంత్రి హరీశ్ రావు ద్వారా ఎంపీ ప్రభాకర్ రెడ్డి ద్వారా కోట్లాది రూపాయలు తెచ్చి సంగారెడ్డిని అభివృద్ధి చేసుకున్నామని, కానీ నేడు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారికి సంగారెడ్డి మీద ఏమాత్రం పట్టింపే లేదని మండిపడ్డారు,ఈ జిల్లాకే చెందిన మంత్రి దామోదర రాజనర్సింహ కూడా ఇప్పటివరకు ఒక్కసారి కూడా సంగారెడ్డిని సందర్శించలేదని విమర్శించారు,కాంగ్రెస్ ప్రభుత్వం సంగారెడ్డికి ఒక్క నయాపైసా విడుదల చేయలేదని,ఒక్క కొత్త అభివృద్ధి పని ప్రారంభించలేదని బీఆర్ఎస్ హయాంలో మంజూరైన పనులను మాత్రం ఆపేసిందని సూటిగా ఆరోపించారు,సంగారెడ్డిని జిల్లాగా మార్చింది బీఆర్ఎస్ అని,510 కోట్లతో మెడికల్ కళాశాల,

డయాలసిస్ సెంటర్లు, వెల్‌నెస్ సెంటర్లు,

మాతా––శిశు సంక్షేమ కేంద్రం,

కమ్యూనిటీ భవనాలు, యోగా భవనం, డ్వాక్రా భవనం,50 కోట్ల స్పెషల్ డెవలప్‌మెంట్ ఫండ్ నిధులు, 44 కోట్ల అమృత్ నిధులు, 8.66 కోట్ల ఇరిగేషన్ నిధులు, 23.11 కోట్ల పంచాయతీ రాజ్ నిధులు తెచ్చి అభివృద్ధి చేసింది బీఆర్ఎస్ అని గుర్తు చేశారు,ఇంటింటికి స్వచ్ఛమైన తాగునీరు, వైకుంఠధామాలు, రోడ్ల విస్తరణ, సెంట్రల్ లైటింగ్, ఫిష్ మార్కెట్, ఓపెన్ జిమ్స్, చిల్డ్రన్ పార్కులు, మున్సిపల్ పార్కులు, పబ్లిక్ టాయిలెట్లు ఇవన్నీ బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలోనే జరిగాయని తెలిపారు,కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన తర్వాత సంగారెడ్డి కోసం ఒక్కటైనా మంచి పని చేసిందా అని ప్రశ్నించిన ఎమ్మెల్యే,సంగారెడ్డి పట్టణ అభివృద్ధి విషయంలో ఎవరికీ చిత్తశుద్ధి ఉందో ప్రజలు ఆలోచించాలని,మున్సిపల్ ఎన్నికల్లో అభివృద్ధిని అడ్డుకున్న కాంగ్రెస్ పార్టీకి తగిన గుణపాఠం చెప్పాలని ప్రజలను కోరారు,కార్యక్రమం లో మాజీ టీఎన్జీవో రాష్ట్ర అధ్యక్షులు మామిళ్ళ రాజేందర్, మాజీ సీడీసీ చైర్మన్ కాసాల బుచ్చిరెడ్డి, ఇంచార్జి రాజనర్సు, సోమిరెడ్డి, మనోహర్ గౌడ్ తదితరులు ఉన్నారు.

# పేద ప్రజలకు అండ కాంగ్రెస్ జెండా

### పులిమామిడి మమత తరఫున 12వవార్డులో ప్రచారంలో పాల్గొన్న నిర్మల జగ్గారెడ్డి



**సంగారెడ్డి జిల్లా ప్రతినిధి ఫిబ్రవరి 6(ప్రజాబలం)సంగారెడ్డి జిల్లా:సదాశివపేట/**మున్సిపల్ ఎన్నికల్లో భాగంగా సదాశివపేట పట్టణంలోని పాతకేరి 12వ వార్డు నందు కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి పులిమామిడి మమత పక్షాన టిజిఐఐసీ చైర్మన్ తూర్పు నిర్మల జగ్గారెడ్డి ప్రచారం నిర్వహించారు, అనంతరం వారు మాట్లాడుతూ గతకాలంలో కూడా పులిమామిడి రాజు 12వ వార్డు ప్రజలకు ఎంతగానో సేవా కార్యక్రమాలు నిర్వహించారని,12వ వార్డులో ఎన్నో అభివృద్ధి కార్యక్రమాలు చేశారని,ప్రభుత్వం ద్వారా వచ్చిన పథకాలను కూడా ప్రజలకు అందజేసేలా చూశారాని వారి లాంటి మంచి మనసున్న వ్యక్తి మీకు దొరకడం 12వ వార్డు ప్రజల అదృష్టమని నిర్మల జగ్గారెడ్డి అన్నారు,ఈ సారి బి.సి మహిళ వచ్చిన సందర్భంగా వారి సతీమణి పులిమామిడి మమత కాంగ్రెస్ పార్టీ తరఫున పోటీలో ఉన్నారని,మళ్ళీ వారిని గెలిపించుకుంటే 12వ వార్డును మరింత అభివృద్ధి చేస్తారని వారి తరఫున నేను హామీ ఇస్తున్నాను, ప్రతి పేదవాడికి ప్రభుత్వం అండగా ఉంటుంది,ఇల్లు లేని నిరుపేదలకు ఇంటి స్థలం ఇచ్చి ఇందిరమ్మ పథకం కింద 5 లక్షలు కూడా ఇస్తాం,పేద ప్రజలకు అండ కాంగ్రెస్ జెండానే ప్రస్తుతం మన రేవంతన్న ప్రభుత్వం అందుబాటులో ఉందని ప్రజలందరూ ఇట్టి విషయాన్ని గమనించి అధికార పార్టీకి మీ అమూల్యమైన ఓటును కాంగ్రెస్ అభ్యర్థి పులిమామిడి మమత చేతి గుర్తుకు వేసి వారిని భారీ మెజారిటీతో గెలిపించవలసిందిగా ప్రజలకు విజ్ఞప్తిచేశారు,12వ వార్డులో ఇంతవరకే కారును ప్రజలందరూ కలిసి ఫంచర్ చేశారని,ఈ ఎన్నికల తరువాత పూర్తిగా గ్యారేజికి పర్మనెంట్ గా పంపించగలరని 12వ వార్డు ప్రజలకు తెలియ పరిచారు,ఇట్టి కార్యక్రమంలో సీడిసి చైర్మన్ గడీల రాంరెడ్డి,చెర్యాల అంజన్న,పట్టణ అధ్యక్షులు మునిపల్లి సత్యనారాయణ, మండల అధ్యక్షులు చాట్ల సిద్దన్న, 12 వార్డు ఇంచార్జ్ వడ్ల బింబాధర్ చారి, కంది కృష్ణ,వార్డు ప్రజలు, పిఎంఆర్ యువసేన నాయకులు పాల్గొన్నారు.

# భాగ్యనగరంలో రెచ్చిపోయిన నేపాలీ గ్యాంగ్

హైదరాబాద్ జూబ్లీహిల్స్ పోలీస్ స్టేషన్ పరిధి నందగిరి హిల్స్‌లోని ఓ ఇంట్లో దోపిడీ దొంగలు రెచ్చిపోయారు. ఆ ఇంట్లో విలువైన బంగారు ఆభరణాలను దొంగలు దోచుకెళ్లారు. ఈ ఘటనపై జూబ్లీహిల్స్ పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.

పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. నందగిరి హిల్స్‌లోని ఓ ఇంట్లో దోపిడీ దొంగలు విలువైన బంగారు ఆభరణాలను చోరీ చేశారు. రూ.20 లక్షలు విలువ చేసే బంగారం, డైమండ్స్ దోచుకెళ్లారు. నిందితుల కోసం నాలుగు ప్రత్యేక బృందాలను పోలీసులు ఏర్పాటు చేశారు. నందగిరి హిల్స్ నుంచి జూబ్లీ చెక్ పోస్ట్ వరకు సీసీ టీవీలను పరిశీలించారు. మొదటగా.. ఆ ఇంటి వద్ద సెక్యూరిటీగా ఉన్న వాచ్మెన్కు మత్తుమందు కలిపి ఇచ్చారు. ఆ తర్వాత ఆయన అపస్మారక స్థితిలోకి వెళ్లేలా చేశారు. వాచ్మెన్ మత్తులోకి జారుకోగానే దొంగలు ఇంట్లోకి చొరబడ్డారు. ఇంటి లాకర్లోని బంగారు ఆభరణాలు మొత్తం ఎత్తుకెళ్లారు. ఈ చోరీ కేసులో నలుగురు నేపాలీలను ప్రధాన అనుమానితులుగా భావిస్తున్నారు పోలీసులు.

బాధితుల ఫిర్యాదు మేరకు జూబ్లీహిల్స్ పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. ఈ మేరకు ఘటనా స్థలాన్ని పరిశీలించిన పోలీసులు.. దొంగల కదలికలను గుర్తించేందుకు పరిసర ప్రాంతాల్లోని సీసీటీవీ కెమెరాలను పరిశీలిస్తున్నారు. నిందితుల కోసం గాలింపు చర్యలు ముమ్మరం చేశారు. దొంగలు నగరం విడిచి వెళ్లకుండా విమానాశ్రయాలు, రైల్వేస్టేషన్లు, బస్టాండ్లలో ముమ్మర తనిఖీలు చేస్తున్నట్లు సమాచారం. గతంలోనూ ఈ తరహా నేరాలకు పాల్పడిన పాత నేరస్థుల జాబితాను కూడా పోలీసులు పరిశీలిస్తున్నారు. నగరంలో నేపాలీ గ్యాంగ్ల సంచారం పెరుగుతున్న నేపథ్యంలో కొత్తగా పని మనుషులు, వాచ్మెన్లను నియమించే సమయంలో వారి ఆధార్ కార్డులు, పూర్తి వివరాలను స్థానిక పోలీస్ స్టేషన్లో సమర్పించాలని పోలీసులు సూచిస్తున్నారు.

# ఫోన్ ట్యాపింగ్ కేసులో అసలు నిందితులను కాపాడుతున్నారు కేంద్రమంత్రి కిషన్ రెడ్డి



హైదరాబాద్ బిఆర్ఎస్ పాలనలో కేసీఆర్ కుటుంబం, మంత్రులు, ఎమ్మెల్యేలు చేసిన అవినీతిపై దర్యాప్తు చేస్తామని హామీ ఇచ్చి అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ పార్టీ, ఈ 26 నెలల పాలనలో ఏం చేసిందో చెప్పాలని కేంద్రమంత్రి కిషన్ రెడ్డి డిమాండ్ చేసారు. నిన్న బహిరంగ సభలో చెప్పినట్టే, కాంగ్రెస్ చేసింది ఒక్కటే ? కొండను తొవ్వి ఎలుకను పట్టిందని అయన అన్నారు.

ఫోన్ ట్యాపింగ్ వ్యవహారంలో కాంగ్రెస్ ప్రభుత్వం స్వయంగా ఏమి చెప్తుందో చూడాలి. హైకోర్టు జడ్జీల ఫోన్లు, సినిమా హీరోయిన్ల ఫోన్లు, పత్రిక యజమానులు, పత్రిక రిపోర్టర్లు, రాజకీయ పార్టీ నాయకుల ఫోన్లు ట్యాప్ చేశారని అధికారికంగానే చెప్తున్నారు. చివరకు హైకోర్టు జడ్జీల ఫోన్లు కూడా ట్యాప్ చేశారని బహిరంగంగా అంగీకరిస్తున్నారు. అంతేకాదు, కేసీఆర్ కుటుంబానికి సంబంధించిన అల్లుడి ఫోన్ కూడా ట్యాప్ చేశారని చెప్తున్నారు. ఇది నేను చెప్పడం కాదు ? కేసీఆర్ కూతురే స్వయంగా చెప్పిన మాట. ఇంటి అల్లుడి ఫోన్ కూడా ట్యాప్ చేసేంత దుర్మార్గపు పాలన బిఆర్ఎస్ హయాంలో కొనసాగిందని అయన అన్నారు.

ఇంత తీవ్రమైన ఫోన్ ట్యాపింగ్ వ్యవహారంలో, ఎవరి ఆదేశాలతో ఈ పని జరిగిందో తెలంగాణ ప్రజలకు, వ్యవస్థకు అందరికీ తెలుసు. అయినా కూడా దీనిని ఒక సాధారణ పోలీస్ ఆఫీసర్ తప్పుగా చూపిస్తూ, నిజమైన నిందితులను కాపాడే ప్రయత్నం జరుగుతోందని ఆరోపించారు.

ఫోన్ ట్యాపింగ్ కేసులో రెండేళ్లుగా హడావుడి చేసిన కాంగ్రెస్ ప్రభుత్వం, చివరకు తీసుకున్న ఏకైక చర్య ఏమిటంటే ఒక అధికారిని డీఎస్పీ స్థాయి నుంచి సీఐగా డిమోట్ చేయడమే. రేవంత్ రెడ్డి ప్రభుత్వం ఈ 26 నెలల్లో హైకోర్టులో పిటిషన్లు, దర్యాప్తుల పేరుతో సీరియల్స్ కొనసాగించినప్పటికీ, సాధించిన 'గొప్ప విజయం' ఇదొక్కటేనని ఎద్దేవా చేశారు.

ఇప్పటికే 26 నెలలు పూర్తయ్యాయి, అయినా ఫోన్ ట్యాపింగ్ వంటి తీవ్రమైన అంశంలో నిజమైన బాధ్యులపై ఎలాంటి కఠిన చర్యలు లేవు. దీనికి కారణం కాంగ్రెస్ మరియు బిఆర్ఎస్ మధ్య ఉన్న రాజకీయ అవగాహన ఒప్పందమేనని అన్నారు.

రాహుల్ గాంధీ, మల్లికార్జున ఖర్గే, కేసీఆర్ మధ్య ఢిల్లీ స్థాయిలో ఒప్పందం, అండర్స్టాండింగ్ కుదిరింది కాబట్టే ఈరోజు తెలంగాణలో ఎవరి మీదా చర్యలు ఉండవని, అందుకే ఈ రెండు పార్టీలూ వాస్తవానికి ఒకటే పార్టీలు అని కిషన్ రెడ్డి స్పష్టం చేశారు.

పార్టీ ఫిరాయింపుల విషయంలో కూడా కాంగ్రెస్, బిఆర్ఎస్ మధ్య తేడా లేదని అన్నారు. ఈరోజు మున్సిపల్ కౌన్సిలర్లా, వైస్ చైర్మన్లా, మున్సిపల్ చైర్మన్లా బిఆర్ఎస్ నుంచి గెలిచిన వారు చివరకు కాంగ్రెస్ పార్టీలోకే వెళ్తున్నారని పేర్కొన్నారు.

హైదరాబాద్లోని జిహెచ్ఎంసి లాంటి రాష్ట్ర రాజధానిలో కూడా, బిఆర్ఎస్ తరఫున గెలిచిన మేయరు కాంగ్రెస్ పార్టీలో చేరిన ఉదాహరణ ప్రజల ముందే ఉందని గుర్తు చేశారు. అందువల్ల తెలంగాణ ప్రజలు ఆలోచన చేయాలని, బిఆర్ఎస్కు ఎందుకు ఓటు వేయాలి? కాంగ్రెస్కు ఎందుకు ఓటు వేయాలి? ఈ రెండు పార్టీలూ ఒకటే అన్న సత్యాన్ని ప్రజలు గుర్తించాలని కిషన్ రెడ్డి పిలుపునిచ్చారు.

## ఎన్నికల ప్రక్రియలో సూక్ష్మ పరిశీలకుల పాత్ర అత్యంత కీలకం: అదనపు కలెక్టర్ (రెవెన్యూ) కిషోర్ కుమార్.





**నిర్మల్ ప్రజాబలం ప్రతినిధి:**ఫిబ్రవరి 06, 2026-నిర్మల్:- మున్సిపల్ ఎన్నికల నిర్వహణ ప్రక్రియలో సూక్ష్మ పరిశీలకుల పాత్ర అత్యంత కీలకమని అదనపు కలెక్టర్ రెవెన్యూ కిషోర్ కుమార్ అన్నారు. శుక్రవారం, కలెక్టరేట్ లోని సమావేశ మందిరంలో మైక్రో అబ్జర్వర్లకు రెండవ విడత శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఈ శిక్షణ కార్యక్రమానికి అదనపు కలెక్టర్ కిషోర్ కుమార్ హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మైక్రో అబ్జర్వర్లుగా విధులు నిర్వర్తించే అధికారులకు పలు కీలక సూచనలు చేశారు. శిక్షణలో, శిక్షకులు అందించే వివరాలను సమగ్రంగా తెలుసుకొని ఎన్నికల్లో విధుల్లో పాల్గొనాలని అన్నారు. సిబ్బందికి సమయపాలన క్రమశిక్షణ అత్యంత కీలకమని గుర్తు చేశారు. బాధ్యతాయుతంగా తమ విధులు నిర్వర్తించి, ఎన్నికల ప్రక్రియను మొత్తం దిగ్విజయంగా పూర్తి చేయాలని తెలిపారు. ఈ శిక్షణ కార్యక్రమంలో డీఈవో భోజన్న, ఎల్డీఎం రామ్ గోపాల్, శిక్షకులు, తదితరులు పాల్గొన్నారు.

# బ్యాలెట్ పేపర్ల ముద్రణ, వెరిఫికేషన్‌ను పరిశీలించిన కలెక్టర్






**ఆదిలాబాద్ ప్రజాబలం ప్రతినిధి:**ఆదిలాబాద్, ఫిబ్రవరి 06, 2026రాబోయే ఎన్నికల నేపథ్యంలో బ్యాలెట్ పేపర్ల ముద్రణ, వెరిఫికేషన్ ప్రక్రియను జిల్లా కలెక్టర్ రాజర్షి షా శుక్రవారం క్షేత్రస్థాయిలో పరిశీలించారు. స్థానిక జడ్పీ కార్యాలయంలోని ముద్రణాలయం, స్ట్రాంగ్ రూమ్ వద్ద జరుగుతున్న ఏర్పాట్లను ఆయన తనిఖీ చేశారు.

ఈ సందర్భంగా బ్యాలెట్ పేపర్ల నాణ్యత, అక్షర దోషాలు లేకుండా ముద్రణ జరుగుతున్నదా, భద్రతా ప్రమాణాలు పాటిస్తున్నారా అనే అంశాలను కలెక్టర్ నిశితంగా పరిశీలించారు. ఎన్నికల ప్రక్రియలో ఎలాంటి పొరపాట్లు చోటుచేసుకోకుండా అధికారులు అప్రమత్తంగా వ్యవహరించాలని సూచించారు. ప్రతి దశను నిబంధనలకు అనుగుణంగా పూర్తి చేయాలని ఆదేశించారు.

ఈ తనిఖీలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ రాజేశ్వర్, డీఆర్డీఏ రవీందర్ తదితర అధికారులు పాల్గొన్నారు.

## పోలింగ్ ప్రక్రియను సమర్ధవంతంగా నిర్వహించేందుకు చేపట్టాల్సిన ఏర్పాట్ల పై ఎన్నికల కమిషనర్ రాణి కుముదిని వీడియో కాన్ఫరెన్స్



**కామారెడ్డి జిల్లా ప్రజాబలం ప్రతినిధి:** కామారెడ్డి జిల్లా శుక్రవారం 2వ సాధారణ మున్సిపల్ ఎన్నికల 2026 సందర్భంగా పోలింగ్ ప్రక్రియను సమర్థవంతంగా నిర్వహించేందుకు చేపట్టాల్సిన ఏర్పాట్ల పై ఎన్నికల కమిషనర్ రాణి కుముదిని శు క్రవారం జిల్లా కలెక్టర్లు, SP లతో సంబంధిత అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు.

ఈ వీడియో కాన్ఫరెన్స్‌లో సాధారణ పరిశీలకులు ప్రశాంత్ కుమార్, జిల్లా ఎస్పీ రాజేష్ చంద్ర, అదనపు కలెక్టర్లు విక్టర్, మధుమోహన్, ఆర్డీఓ వీణ, మున్సిపల్ కమిషనర్, ఇతర సంబంధిత అధికారులు కలెక్టరేట్‌లోని వీడియో కాన్ఫరెన్స్ హాల్ ద్వారా పాల్గొన్నారు.



ఈ సందర్భంగా ఎస్పీ రాజేష్ చంద్ర మాట్లాడుతూ మున్సిపల్ ఎన్నికల సందర్భంగా గుర్తించిన సమస్యాత్మక పోలింగ్ కేంద్రాలలో పకడ్బందీగా బందోబస్తు ఏర్పాటు చేయడంతో పాటు వెబ్ కాస్టింగ్ సౌకర్యం కల్పించడం జరిగిందని ఎన్నికలు ప్రశాంతంగా, స్వేచ్ఛాయుతంగా జరిగేలా అన్ని భద్రతా చర్యలు పకడ్బంది బందోబస్తు ఏర్పాటు చేయడం జరిగిందని అన్నారు.

అనంతరం సాధారణ పరిశీలకులు ప్రశాంత్ కుమార్ అధికారులనుద్దేశించి మాట్లాడుతూ, కామారెడ్డి జిల్లా పరిధిలోని నాలుగు మున్సిపాలిటీలకు సంబంధించిన ఎన్నికల ఏర్పాట్లపై సమగ్ర సమీక్ష నిర్వహించిన, అజెండాలో భాగంగా పోలింగ్ బృందాల తయారీ, పోలింగ్‌కు అవసరమైన సామగ్రి పంపిణీ అంశాలపై విస్తృతంగా చర్చించారు. పోలింగ్ బృందాల నియామకం పారదర్శకంగా, సమర్థవంతంగా జరగాలని, ఎన్నికల సామగ్రి సమయానికి అన్ని పోలింగ్ కేంద్రాలకు చేరేలా తగిన చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. ఎన్నికల నిర్వహణలో ఎలాంటి లోపాలు తలెత్తకుండా ముందస్తు ప్రణాళికతో పని చేయాలని, ఎన్నికల కమిషన్ మార్గదర్శకాలను కచ్చితంగా అమలు చేయాలని సూచించారు.

అదేవిధంగా మున్సిపల్ ఎన్నికల సందర్భంగా ఏర్పాటు చేస్తున్న డిస్ట్రిబ్యూషన్ కేంద్రాలలో పోలింగ్ సిబ్బందికి అవసరమైన అన్ని మౌలిక సౌకర్యాలు కల్పించాలని ఎన్నికల అబ్జర్వర్ అధికారులను ఆదేశించారు. డిస్ట్రిబ్యూషన్ కేంద్రాలలో

అన్ని సౌకర్యాలు తో పాటు భోజనవసతి కల్పించాలని

పోలింగ్ సిబ్బంది ఎలాంటి అసౌకర్యం లేకుండా విధులు నిర్వహించేలా ముందస్తు ప్రణాళికతో అన్ని ఏర్పాట్లు పూర్తి చేయాలని, ఎన్నికల కమిషన్ మార్గదర్శకాలను కచ్చితంగా అమలు చేయాలని స్పష్టం చేశారు.

# గద్దర్ ఫిలిం అవార్డుల ఫంక్షన్ న భూతో న భవిష్యత్తు అన్నట్టు నిర్వహిస్తాం

### గద్దర్ ఆలోచనలను ప్రజా ప్రభుత్వం అమలు చేస్తుంది
### ప్రపంచ ఫిల్మ్ ఇండస్ట్రీ హబ్ గా హైదరాబాద్
### గద్దర్ ఫిలిం అవార్డుల సినిమా స్క్రీనింగ్ కార్యక్రమాన్ని ప్రారంభించిన డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు



వచ్చే ఉగాది రోజున గద్దర్ ఫిలిం అవార్డుల ఫంక్షన్ కార్యక్రమాన్ని న భూతో న భవిష్యత్తు అన్న విధంగా ఫిలిం డెవలప్మెంట్ కార్పొరేషన్ నిర్వహించాలని ప్రపంచ ఫిలిం ఇండస్ట్రీ మొత్తం హైదరాబాద్ వైపు తిరిగి చూసేలా ఆ కార్యక్రమాన్ని నిర్వహించాలని అందుకు అవసరమైన అన్ని రకాల సహాయ సహకారాలను రాష్ట్ర ప్రభుత్వం సంపూర్ణంగా అందిస్తుందని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు అన్నారు. శుక్రవారం సాయంత్రం ప్రసాద్ లాబ్స్ లో గద్దర్ ఫిలిం అవార్డుల సందర్భంగా సినిమాల స్క్రీనింగ్ ప్రక్రియ కార్యక్రమాన్ని డిప్యూటీ సీఎం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సామాజిక మార్పు కోసం కలలను ఉపయోగించి, ప్రజల కోసం తన జీవితాన్ని ధారపోసిన మహానుభావుడు గద్దర్ అని ఆయన సేవలను డిప్యూటీ సీఎం కొనియాడారు. అందుకే ప్రజా ప్రభుత్వం ఆయన పేరిట సినిమా అవార్డులను ప్రారంభించింది ఇది రెండవ సంవత్సరం అని వివరించారు. వచ్చే ఉగాది పర్వదినం రోజు ఘనంగా గద్దర్ ఫిలిం అవార్డుల పంపిణీ కార్యక్రమం ఉంటుందని తెలిపారు.

గద్దర్ చివరి రోజుల్లో వారితో తాను ఎక్కువ కాలం గడిపానని, వారి స్టూడియోలో అనేక ప్రయోగాత్మక పాటలు పాడారని, చివరి రోజుల్లో గద్దర్ రికార్డింగ్ స్టూడియోలో ఎక్కువ రోజులు గడిపారని డిప్యూటీ సీఎం గుర్తు చేసుకున్నారు.

తెలుగు సినీ పరిశ్రమలోని అన్ని విభాగాలకు అవార్డులను ఇవ్వబోతున్నట్లు తెలిపారు. హైదరాబాద్ కేవలం తెలుగు ఇండస్ట్రీకే కాదు భారతదేశంలోని వివిధ భాషలకు హైదరాబాద్ కేంద్రంగా మారాలని ప్రజా ప్రభుత్వం గొప్ప సంకల్పంతో పనిచేస్తుందని తెలిపారు. హైదరాబాద్ మహానగరంలో ఉండే వాతావరణ



పరిస్థితులు, నిపుణులు, శాంతి భద్రతలు దేశంలోని మరే ఇతర నగరాల్లో లేవని తెలిపారు. హైదరాబాద్ మహానగరంలో ఉన్న సానుకూల వాతావరణాన్ని ఉపయోగించుకొని హైదరాబాదును ప్రపంచ సినీ కేంద్రంగా మార్చేందుకు రాష్ట్ర ప్రభుత్వం ఒక బ్లూ ప్రింట్ తయారు చేసుకుని ముందుకు పోతుందని తెలిపారు.

సినిమాల ద్వారా సామాజిక సందేశం ఇవ్వడంతో పాటు ఆర్థిక వనరులు సమకూరే అవకాశం ఉంటుందని తెలిపారు.

తెలుగు సినిమా ఇండస్ట్రీ ఆస్కార్ వంటి ప్రపంచ స్థాయి అవార్డులను సాధించడం గర్వించదగిన అంశం అటువంటి అంశాలను పునాదిగా చేసుకుని హైదరాబాదును ప్రపంచ సినీ కేంద్రంగా మార్చాలని ఆలోచనల తో సీఎం రేవంత్ రెడ్డి నాయకత్వంలోని ప్రజా ప్రభుత్వం ముందుకు పోతుందని తెలిపారు.

సినిమా పరిశ్రమకు అవసరమైన ఆర్థిక, సామాజిక, శాంతిభద్రతలపరంగా ఇంకా ఎటువంటి అవసరం అయినా అర్ధరాత్రి తమ ప్రజా ప్రభుత్వం తలుపు తట్టవచ్చని మీకోసం సీఎం రేవంత్ రెడ్డి సినిమాటోగ్రఫీ మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి తోపాటు తాను అందుబాటులో ఉంటామని భరోసా ఇచ్చారు. మున్సిపల్ ఎన్నికల నేపథ్యంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తో పాటు, శాఖ మంత్రి వెంకట్ రెడ్డి గారు అందుబాటులో లేరు మీ అందరిని ప్రోత్సహించాలనేది మా అందరి ఏకైక లక్ష్యం అనే సందేశాన్ని మీ అందరికీ తెలియజేయవలసిందిగా తనకు తెలిపారని డిప్యూటీ సీఎం వివరించారు. గద్దర్ ఫిలిం అవార్డుల కార్యక్రమాన్ని ఫిలిం డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్మన్ దిల్ రాజు మనస్ఫూర్తిగా తీసుకొని బాధ్యతాయుతంగా ముందుకు వెళ్తున్నారని డిప్యూటీ సీఎం అభినందించారు. సినీ కార్మికుల సమస్యలను ప్రభుత్వ దృష్టికి తీసుకురావడం, సినీ కార్మికుల కోసం, సినీ రంగం అభివృద్ధి కోసం ప్రభుత్వం ఎలాంటి కార్యక్రమాలు చేయాలని ఆలోచనలను సైతం దిల్ రాజు తమతో పంచుకుంటున్నారని డిప్యూటీ సీఎం వివరించారు. జూరీ చైర్మన్ మణిశర్మ తెలియని వారు సినీ రంగంలో లేరని, తరతమ బేధాలు లేకుండా, పారదర్శకంగా సినిమాలు చూడడమే కాదు నిష్పక్షపాతంగా అవార్డుల ఎంపిక కార్యక్రమాన్ని చేపట్టాలనీ చైర్మన్ తో పాటు జూరీ సభ్యులను కోరుతున్నట్టు డిప్యూటీ సీఎం తెలిపారు. కార్యక్రమంలో ఎఫ్డిసి చైర్మన్ దిల్ రాజు, స్క్రీనింగ్ కమిటీ చైర్మన్ మణిశర్మ, ఎఫ్డిసి ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ కిషోర్ బాబు తదితరులు పాల్గొన్నారు.

## మర్పల్లి నాయకులుఏడవ వార్డులో కాంగ్రెస్ ఇంటింటి ప్రచారం

### రామకృష్ణ రెడ్డి గెలుపే లక్ష్యంగా నాయకుల ప్రచారం
### గడ్డం అనన్య మునిసిపల్ చైర్మన్ ఖాయం





**వికారాబాద్ నియోజకవర్గం ప్రతినిధి ఫిబ్రవరి 6(ప్రజాబలం) వికారాబాద్ జిల్లా:**వికారాబాద్ మునిసిపాలిటీ పరిధిలోని ఏడవ వార్డులో కాంగ్రెస్ పార్టీ బలపరిచిన అభ్యర్థి రామకృష్ణ రెడ్డి గెలుపు కోసం పార్టీ నాయకులు ముమ్మర ప్రచారం నిర్వహించారు.

ఈ ప్రచారంలో జిల్లా గ్రంథాలయ సంస్థ మాజీ చైర్మన్ కొండల్ రెడ్డి , సీనియర్ నాయకులు రాములు యాదవ్, సుభాష్ యాదవ్, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు తుమ్మల సురేష్ యాదవ్ కాంగ్రెస్ పార్టీ నాయకులు

ఉదయం నుంచే ఇంటింటికి తిరుగుతూ ప్రజలను కలసి, కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులను గెలిపించాలని విజ్ఞప్తి చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, కాంగ్రెస్ ప్రభుత్వంతోనే అన్ని రంగాల్లో అభివృద్ధి సాధ్యమవుతుందని, ప్రజా సంక్షేమానికి కాంగ్రెస్ పార్టీ ఎల్లప్పుడూ కట్టుబడి ఉందని పేర్కొన్నారు.పట్టణ అభివృద్ధి, మౌలిక వసతుల కల్పన, ప్రజా సమస్యల పరిష్కారమే లక్ష్యంగా కాంగ్రెస్ పార్టీ ముందుకు సాగుతోందని తెలిపారు. మునిసిపల్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకి ఓటు వేసి రామకృష్ణ రెడ్డిని భారీ మెజారిటీతో గెలిపించాలని వారు కోరారు.. దీంతో గడ్డం అనన్య చైర్మన్ పీఠం ఎక్కడం ఖాయమని వారు ధీమా వ్యక్తంచేశారు. ఈ ప్రచారం లో పట్లూర్ సర్పంచ్ భానోత్ పరుశురాం, సీనియర్ నాయకులు ఉప్పరి నగేష్, శంకరయ్య,ఉప సర్పంచ్ షకీల్, మోరంగపల్లి సురేష్, యువ నాయకుడు బంటు నందు ప్రకాష్, మాజీ ఎంపిటిసినప్పరి రాజు, గోపాల్, శివరాజ్, పురుషోత్తం ,కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు



# మునిసిపల్ అధికారులను కలసిన బి ఆర్ ఎస్ నాయకులు




**రాజేంద్రనగర్ నియోజకవర్గ ప్రజాబలం ప్రతినిధి 6 ఫిబ్రవరి 2026**మణికొండ మున్సిపాలిటీ పాలక వర్గం ప్రజలచే ఎన్నుకోబడి ఐదు సంవత్సరములు ఏలుబడి గావించి ప్రజలకు మేలు చేసినది ఏమియు లేదని, నిమ్మకు నీరెత్తినట్లు గమ్మున ఉండడం పరిపాటి కాగా, రోజులు గడపడం మినహా ప్రజా సంక్షేమ కార్యక్రమాలను పట్టించుకున్న పాపాన పోలేదని, ఇట్టి చిత్రాతి విచిత్రం ఇక్కడనే జరిగినదని స్థానిక ప్రజలు గగ్గోలు పెడుతున్నారు.

మచ్చుకు పుప్పాలగూడ గ్రామ పంచాయతీ సమయములో అరవై గజాల స్థలం బలహీన వర్గాల ప్రజలకు పట్టాలు కేటాయించడం, ప్రక్కనే రాజీవ్ గృహకల్ప సముదాయం కట్టడం జరిగినది. అట్టి ఖాళీ స్థలాలలో కట్టుకున్న ఇండ్లకు గాని, రాజీవ్ గృహకల్ప నివాసితులకు గాని గడిచిన సమయము నుండి ఇప్పటి వరకు నెమళి నగర్ లో ఇంటి నంబర్ కేటాయించక పోవడం పట్ల ప్రజా ప్రతి నిధుల, మునిసిపల్ అధికారుల నిర్లక్ష్యానికి నిదర్శనమని, ఇంటి నంబర్ కేటాయించకుండా, ఆస్తి పన్ను వసూలు చేయకుండా ప్రభుత్వ ఖజానాకు గండి పెడుతున్నారని బి ఆర్ ఎస్ నాయకులు మండి పడ్డారు. పై పెచ్చు ఎవరి అనుకూలతకు, ఆదేశాలతో ప్రభుత్వ ఖజానా నుండి ఏ పద్దులో భాగముగా మౌళిక సదుపాయాల పేర ఖర్చు చేస్తున్నారో, వాటి వివరాలతో పాటు ఏ ఉద్దేశముతో పిల్లల ఆట స్థలములో అసంపూర్తిగా ఆట పరికరాలను అమర్చడం వలన వారికి గాయాలు అవుతున్నవని, అందుకు కారణబూతులు ఎవరో ప్రజలకు జవాబు చెప్పాలని డిమాండ్ చేస్తున్నారు.



పుప్పాలగూడ పరిధి బాలాజీ నగర్ పి.వీ నరసింహా రావు పార్కులో కూడా అసంపూర్తిగా సమకూర్చిన ఆట పరికరాల వలన పిల్లలు గాయాల పాలవుతున్నారని వాపోయారు. పర్యవేక్షణ నిర్లక్ష్యం వలన చెత్తా చెదారముతో నిండి వున్నదని, దరిమిలా చెట్లు నాటించి సుందరీకరణ చేయాలని ప్రజల కోరికను వెళ్ళబుచ్చుడానికి ప్రయత్నించగా గ్రేటర్ హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ ఏర్పడి శత దినాలు దగ్గర పడుతున్నను ఏ పనుల గురించి ఏ అధికారినీ ఎక్కడ కలువాలో అయోమయ పరిస్థితి నెలకొని ఉన్నదనీ బెంబేలు పడడం స్థానికుల ఆవేదన కాగా, నాయకుల జోక్యంతో సివిల్ వర్క్, ప్లాంటేషన్ విషయమై జోనల్ అధికారులనీ, శానిటేషన్ విషయమై డివిజన్ అధికారులనీ కలవాలని చూచాయగా తెలుసుకొని గ్రేటర్ హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ శేరిలింగంపల్లి జోనల్ అధికారి హేమంత్ బోర్ఖడే ఐ.ఏ.ఎస్ ను కలవడానికి స్థానిక బి ఆర్ ఎస్ అధ్యక్షుడు సీతారాం ధూళిపాళ, కుంభగల్ల ధనరాజ్, గుట్టమీది నరేందర్, అందే లక్ష్మణ్ రావు, రూపా రెడ్డి, యాలాల కిరణ్, సుమనళిని, భాను చందర్, శ్రీధర్, బాబు రావు, చెరుకూరి బాలాజీ, మంజు, దేవి ప్రియ, హీరు సింగ్, సాగర్, శేఖర్ తదితరులు తరలి వెళ్లగా అతను లేనందు వలన క్రింది స్థాయి అధికారుల సూచన మేరకు వినతి పత్రాలు అందజేసి, తదనంతరం గ్రేటర్ హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ నార్సింగి సర్కిల్ డిప్యూటీ కమిషనర్ కృష్ణమోహన్ రెడ్డిని కలసి అన్ని విషయాలను విపులీకరించి వివరించడం జరిగినది, అందుకు సదరు డిప్యూటీ కమిషనర్ సానుకూలంగా స్పందించి సాధ్యమైనంత త్వరగా సమస్యలను పరిష్కరించడానికి పూర్తి ప్రయత్నం చేస్తానని చెప్పడం జరిగినది.



# సిరిసిల్ల 'ఉల్టా' రాజకీయం

## రాష్ట్రంలో ఒకరి పాలన.. పీఠంపై మరొకరి జెండా!

## మూడు దశాబ్దాలుగా ఇదే చరిత్ర








**రాజన్న సిరిసిల్ల జిల్లా, ఫిబ్రవరి 6 (ప్రజాబలం ప్రతినిధి)**నేతన్నల గడ్డ సిరిసిల్ల రాజకీయాలకు ఒక ప్రత్యేకత ఉంది. ఇక్కడి ప్రజలు రాష్ట్ర రాజకీయాలను ఒకలా, స్థానిక మున్సిపల్ పాలనను మరోలా చూస్తారు. గత మూడు దశాబ్దాల చరిత్రను పరిశీలిస్తే, సిరిసిల్ల మున్సిపాలిటీలో రాష్ట్ర అధికార పార్టీకి భిన్నమైన పార్టీయే పీఠాన్ని అధిరోహించడం ఒక ఆసక్తికరమైన సంప్రదాయంగా వస్తోంది. ప్రస్తుత రాజకీయ పరిణామాలు మళ్ళీ అదే పాత రోజులను గుర్తు చేస్తున్నాయి.

??సిరిసిల్ల మున్సిపాలిటీ చరిత్రలో వ్యాసం రాజేశ్వరం(సీపీఐ) 1980, నుండి 1990వ దశకాల్లో రాష్ట్రంలో కాంగ్రెస్ , టీడీపీ అధికారంలో ఉన్నా, సిరిసిల్లలో మాత్రం కమ్యూనిస్టుల జెండానే ఎగిరేది. రాష్ట్ర ప్రభుత్వంతో నిమిత్తం లేకుండా స్థానిక సమస్యలపై పోరాటమే ప్రాతిపదికగా అప్పట్లో పాలన సాగింది.

?ఆ తర్వాత1980 నుండి 2014 వరకు ఇలా ఎక్కువ కాలం రాష్ట్రానికి, మున్సిపాలిటీకి మధ్య రాజకీయ వైరుధ్యం కొనసాగుతూనే వచ్చింది.

?'డబుల్ ఇంజిన్' తో అభివృద్ధి

?2014 నుండి 2023 వరకు సిరిసిల్ల మున్సిపాలిటీ ఒక కొత్త ఒరవడిని చూసింది. ఎమ్మెల్యే కేటీఆర్ రాష్ట్ర మంత్రిగా ఉండటం, మున్సిపల్ చైర్మన్‌లుగా సామల పావని, జిందం కళా చక్రపాణి (బిఆర్ఎస్) కొనసాగడంతో పట్టణానికి నిధుల ప్రవాహం పెరిగింది. మిషన్ భగీరథ, అండర్‌గ్రౌండ్ డ్రైనేజీ, జంక్షన్ల అభివృద్ధి వంటి పనులతో పట్టణం రూపురేఖలు మారాయి. ఒకే పార్టీ అధికారంలో ఉండటం వల్ల అభివృద్ధి వేగంగా జరుగుతుందని గత పదేళ్లు నిరూపించాయి.

కానీ, 2023 అసెంబ్లీ ఎన్నికల తర్వాత సీన్ మళ్ళీ మొదటికి వచ్చింది. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం కొలువుదీరగా, మున్సిపాలిటీలో మాత్రం బిఆర్ఎస్ పాలకవర్గం కొనసాగుతోంది. దీనివల్ల నిధుల విడుదల, పాత బిల్లుల చెల్లింపులు, కొత్త ప్రాజెక్టుల ఆమోదం విషయంలో రాజకీయ ప్రతిష్టంభన నెలకొంది.

ఓటరు నాడి ఎటువైపు?

"రాష్ట్రంలో ఒకరు.. మున్సిపాలిటీలో ఒకరు" ఉంటే పనులు జరగవని ఒక వర్గం భావిస్తుంటే, స్థానిక పట్టున్న నేతలకే పట్టం కట్టాలని మరో వర్గం వాదిస్తోంది. మున్సిపల్ ఎన్నికలు సమీపిస్తున్న తరుణంలో, సిరిసిల్ల ప్రజలు మళ్ళీ ఆ పాత "వైరుధ్య" సంప్రదాయాన్ని పాటిస్తారా? లేక రాష్ట్ర ప్రభుత్వంతో కలిసి నడిచే పార్టీకే ఓటు వేస్తారా? అన్నది ఇప్పుడు రాష్ట్రవ్యాప్తంగా చర్చనీయాంశంగా మారింది.

పట్టు సడలని 'గులాబీ' కోట

అసెంబ్లీ ఎన్నికల్లో బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కె. తారక రామారావు (కేటీఆర్) ఇక్కడి నుండి భారీ మెజారిటీతో విజయం సాధించారు. రాష్ట్రంలో అధికారం కోల్పోయినా, సిరిసిల్ల నియోజకవర్గంలో కేటీఆర్ చరిష్మా తగ్గలేదని స్థానిక రాజకీయ విశ్లేషకులు భావిస్తున్నారు. మున్సిపల్ కౌన్సిల్‌లో ఇప్పటికీ బిఆర్ఎస్ సభ్యులే మెజారిటీ స్థానాల్లో ఉండటం, పాలక పీఠంపై వారి జెండానే ఎగరడం ఈ 'ఉల్టా' సీన్‌కు ప్రధాన కారణం.

సవాల్ విసురుతున్న 'హస్తం' – 'కమలం'

రాష్ట్ర ప్రభుత్వం తమ వద్ద ఉండటంతో, సిరిసిల్లలో కూడా పాగా వేయాలని కాంగ్రెస్ శ్రేణులు ఉవ్విళ్లూరుతున్నాయి. సంక్షేమ పథకాలు , అభివృద్ధి నిధులను నేరుగా ప్రజల్లోకి తీసుకెళ్లడం ద్వారా బిఆర్ఎస్ కోటను బద్దలు కొట్టాలని చూస్తున్నారు. మరోవైపు, కేంద్ర మంత్రి బండి సంజయ్ ప్రాతినిధ్యం వహిస్తున్న పార్లమెంట్ నియోజకవర్గ పరిధిలోకి రావడంతో, బిజెపి కూడా ఇక్కడ త్రిముఖ పోటీని ఇస్తోంది.

అభివృద్ధిపై పడుతున్న ప్రభావం?

ఈ 'ఉల్టా' రాజకీయాల వల్ల సిరిసిల్ల అభివృద్ధిపై మిశ్రమ స్పందన కనిపిస్తోంది.

నిధుల కొరత: మున్సిపాలిటీ ఒక పార్టీ చేతిలో, రాష్ట్ర ప్రభుత్వం మరో పార్టీ చేతిలో ఉండటంతో నిధుల విడుదలలో జాప్యం జరుగుతోందని విపక్షాలు ఆరోపిస్తున్నాయి. ఏదైనా కొత్త ప్రాజెక్ట్ వచ్చినా, దాని క్రెడిట్ ఎవరికి దక్కుతుందనే విషయంలో పార్టీల మధ్య సోషల్ మీడియా వేదికగా యుద్ధం నడుస్తోంది.

చేనేత కార్మికుల తీర్పు ఎటు?

సిరిసిల్ల రాజకీయాలను శాసించేది ప్రధానంగా చేనేత కార్మికులు. నేతన్నలకు ఇచ్చే ఆర్డర్లు, సబ్సిడీలు , ఉపాధి అవకాశాల విషయంలో ఏ పార్టీ అయితే భరోసా ఇస్తుందో, వారికే రాబోయే మున్సిపల్ ఎన్నికల్లో పట్టం కట్టే అవకాశం ఉంది. అధికారం ఒకరిది.. ప్రాతినిధ్యం మరొకరిది అన్నట్లుగా ఉన్న సిరిసిల్ల రాజకీయం, రాబోయే రోజుల్లో మరిన్ని మలుపులు తిరిగేలా కనిపిస్తోంది. ఈ చదరంగంలో అంతిమంగా గెలిచేది ఎవరో వేచి చూడాల్సిందే.

# మున్సిపల్ ఎన్నికల వేళ బిఆర్ఎస్ పార్టీలో చేరికలు



**సంగారెడ్డి జిల్లా ప్రతినిధి ఫిబ్రవరి 6(ప్రజాబలం)సంగారెడ్డి జిల్లా:**సంగారెడ్డి/మున్సిపల్ ఎన్నికల సమయంలో కాంగ్రెస్ పార్టీకి షాక్ ఇచ్చిన సంగారెడ్డి పట్టణానికి చెందిన సీనియర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు సునీల్,యూత్ కాంగ్రెస్ నాయకులు రాజేష్ సంగమేశ్వర్ తన అనుచరులతో కలిసి బిఆర్ఎస్ పార్టీలో చేరారు,సంగారెడ్డి ఎమ్మెల్యే చింత ప్రభాకర్ సమక్షంలో వారికి గులాబీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు,ఈ సందర్భంగా సునీల్ మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీలో నిజాయితీగా పనిచేసే నాయకులకు సరైన గుర్తింపు లేదని అంతర్గతంగా స్వార్థ రాజకీయాలు పెరిగిపోయాయని తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేశారు,ప్రజల అభివృద్ధిని పట్టించుకోని పార్టీలో కొనసాగడం వృథా అని భావించి,రాష్ట్ర అభివృద్ధికి కృషి చేస్తున్న బిఆర్ఎస్ పార్టీలో చేరినట్లు తెలిపారు,ఎమ్మెల్యే చింత ప్రభాకర్ మాట్లాడుతూ బిఆర్ఎస్ పార్టీ ప్రజల పార్టీ అని, కష్టపడి పనిచేసే ప్రతి కార్యకర్తకు గుర్తింపు ఇచ్చే పార్టీ ఇదేనని అన్నారు,సునీల్ లాంటి అనుభవజ్ఞుల చేరికతో సంగారెడ్డి పట్టణంలో బిఆర్ఎస్ మరింత బలోపేతం అవుతుందని తెలిపారు,కార్యకర్తల పట్ల అహంకారంతో హేళనగా మాట్లాడం వారి విజ్ఞతకే వదిలేస్తున్న రానున్నది మన బిఆర్ఎస్ ప్రభుత్వం, కాంగ్రెస్ ప్రభుత్వం అన్ని వర్గాల ప్రజలను మోసం చేసింది,ఈ కార్యక్రమంలో మాజీ సీడీసీ చైర్మన్ కాసాల బుచ్చిరెడ్డి, మాజీ టీఎన్జీవో రాష్ట్ర అధ్యక్షులు మామిళ్ళ రాజేందర్, ఇంచార్జి రాజనర్సు, డా.శ్రీహరి, మాజీ కౌన్సిలర్ శ్రీకాంత్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొని నూతనంగా చేరిన వారికి శుభాకాంక్షలు తెలిపారు.



# పేద ప్రజలకు అండగా కాంగ్రెస్ సర్కార్

## బీఆర్ఎస్ పాలనలో అభివృద్ధి శూన్యం

## లక్షెట్టిపేట గడ్డపై కాంగ్రెస్ జెండా ఎగరాలి

## కాంగ్రెస్ అభ్యర్థులను గెలిపించండి

## కాంగ్రెస్ జిల్లా ఉపాధ్యక్షులు చల్ల నాగభూషణం

**ప్రజాబలం మంచిర్యాల జిల్లా ప్రతినిధి జనవరి 06 :** లక్షెట్టిపేట మున్సిపాలిటీ పరిధిలోని గత పదేళ్ల పాలనలో బీఆర్ఎస్ చేసిన అభివృద్ధి ఏమిలేదని,లక్షెట్టిపేట గడ్డపై కాంగ్రెస్ జెండా ఎగరాలని,అభివృద్ధి కోసం కాంగ్రెస్ అభ్యర్థులను భారీ మెజారిటీ తో గెలిపించాలని కాంగ్రెస్ ఉపాధ్యక్షులు చెల్ల నాగభూషణం పేర్కొన్నారు.శుక్రవారం పట్టణంలోని ఇటిక్యాలలోని ఒకటి, రెండు,మూడో





వార్డుల్లో స్థానిక నాయకులతో కలిసి మున్సిపల్ ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ...ఫ్రీ బస్,ఉచిత కరెంటు,లబ్ధిదారులకు సన్నబియ్యం,ఇందిరమ్మ ఇండ్లు, రేషన్ కార్డులు ఇచ్చిన పార్టీ కాంగ్రెస్ సర్కార్ అన్నారు.పేదలకు అండగా నిలిచింది కాంగ్రెస్ సర్కారెనన్నారు. ఈ కార్యక్రమంలో లక్షెట్టిపేట మున్సిపల్ చైర్పర్సన్ అభ్యర్థి దొంత అంజలి,నర్సయ్య, తొగరు రాజు,పెట్టెం శ్రీనివాస్, కట్ల చంద్రయ్య, దామెర మహేందర్, కండె మొగిలి,బత్తుల రాజు తొగరు దేవయ్య,అసాది శ్రవణ్, తొగరు రాకేష్, అసాది సాయి,పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# వికారాబాద్ కాంగ్రెస్ పార్టీ 25 గురుకౌన్సిలర్స్ గెలుపు పక్క, మాజీ గ్రంథాలయ సంస్థ చైర్మన్ గారి కొండల్ రెడ్డి






**వికారాబాద్ నియోజకవర్గం ప్రతినిధి ఫిబ్రవరి 6 (ప్రజాబలం) వికారాబాద్ జిల్లా:** వికారాబాద్ మున్సిపాలిటీ ఎన్నికల్లో 25 గురు కౌన్సిలర్లు ఘనవిజయం పక్కా అని మాజీ గ్రంథాలయ సంస్థ చైర్మన్ సనా గారి కొండల్ రెడ్డి తెలిపారు, కాంగ్రెస్ పార్టీ చేస్తున్న అభివృద్ధి కార్యక్రమాలు సంక్షేమ పథకాలు ప్రశంసనీయమని తెలిపారు వికారాబాద్ శాసనసభ్యులు కాంగ్రెస్ పార్టీ వారు వికారాబాద్ జిల్లా వారు తెలంగాణ ముఖ్యమంత్రి వికారాబాద్ మున్సిపాలిటీ ఎన్నికల్లో మున్సిపాలిటీ చైర్మన్గా వికారాబాద్ శాసనసభ్యులు గడ్డం ప్రసాద్ కుమార్ కుమార్తె అనన్యను భారీ మెజార్టీతో గెలిపించి వికారాబాద్ జిల్లాను తెలంగాణలోని ఆదర్శ జిల్లాగా అభివృద్ధి దిశగా నడిపిస్తారని మనమందరం కష్టపడి కాంగ్రెస్ పార్టీ కౌన్సిలర్లని గెలిపించి గడ్డం ప్రసాద్ కుమార్ కి బహుమానంగా ఇస్తే మన జిల్లా కేంద్రానికి ఎన్నో అందమైన ఆహ్లాదకరమైన పర్యాటక కేంద్రాలు ట్యాంక్ బోర్డు లాంటి అందమైన నిర్మాణాలు భారీ ఎత్తున వికారాబాద్ పట్టణానికి నిధులు మంజూరు చేసి వికారాబాద్ జిల్లాను మంచి అభివృద్ధిలో నడిపిస్తారని తెలిపారు అభివృద్ధి విషయంలో వికారాబాద్ నుండి అసెంబ్లీ వరకు కాంగ్రెస్ ప్రభుత్వం కాబట్టి ఎలాంటి అపోహలకు ప్రలోభాలకు గురికాకుండా మీ అమూల్యమైన ఓటు కాంగ్రెస్ పార్టీకి వేసి భారీ సంఖ్యలో కౌన్సిలర్లను గెలిపించాలని అధిక నిధులు మంజూరు చేయించుకొని మన గ్రామాలను మన వార్డులను అభివృద్ధి చేసుకోవాలని మాజీ గ్రంథాలయ సంస్థ చైర్మన్ సన్నగారి కొండల్ రెడ్డి తెలిపారు ప్రచార కార్యక్రమంలో సీనియర్ నాయకులు పెద్దలు యువకులు కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు పెద్ద ఎత్తున ప్రచార కార్యక్రమంలో పాల్గొంటున్నారని కాంగ్రెస్ పార్టీకి కష్టపడిన ప్రతి ఒక్కరిని గుర్తుంచుకొని ఎవరెవరికి ఏం కావాలో అవన్నీ కూడా నెరవేర్చే దిశగా ప్రభుత్వం ముందుకెళ్తుందని తెలిపారు

# ఎన్నికల సిబ్బంది రాండమైజేషన్ ప్రక్రియ పూర్తి

## జిల్లా ఎన్నికల అధికారి,కలెక్టర్ కుమార్ దీపక్



**ప్రజాబలం మంచిర్యాల జిల్లా ప్రతినిధి ఫిబ్రవరి 06 :** 2వ సాధారణ మున్సిపల్ ఎన్నికల నేపథ్యంలోసిబ్బంది రాండమైజేషన్ ప్రక్రియ పూర్తి చేయడం జరిగిందని జిల్లా ఎన్నికల అధికారి,కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు.శుక్రవారం జిల్లాలోని నస్పూర్ లో గల సమీకృత జిల్లా కార్యాలయాల భవన సముదాయంలో మున్సిపల్ ఎన్నికల సాధారణ పరిశీలకుడు కె.గంగాధర్,జిల్లా విద్యాధికారి యాదయ్య లతో కలిసి 2వ సాధారణ మున్సిపల్ ఎన్నికల సిబ్బంది రాండమైజేషన్ ప్రక్రియలో పాల్గొన్నారు.ఈ సందర్భంగా జిల్లా ఎన్నికల అధికారి,కలెక్టర్ మాట్లాడుతూ...జిల్లాలో 2వ సాధారణ మున్సిపల్ ఎన్నికలలో భాగంగా ఒక బృందానికి 1 పి.ఓ., 1 ఎ.పి.ఓ.,3 ఓ.పి.ఓ.ల చొప్పున బెల్లంపల్లి మున్సిపాలిటీకి 68 బృందాలు,చెన్నూరు మున్సిపాలిటీకి 36బృందాలు, క్యాతనపల్లి మున్సిపాలిటీకి 45 బృందాలు,లక్షెట్టిపేట మున్సిపాలిటీకి 30బృందాలు, మంచిర్యాల నగరపాలక సంస్థకు 265 బృందాలు రాండమైజేషన్ ప్రక్రియ ద్వారా కేటాయించడం జరిగిందని తెలిపారు.ఎన్నికల సిబ్బంది వారికి కేటాయించిన స్థానాలలో ఎన్నికలు పకడ్బందీగా నిర్వహించేలా సమన్వయంతో చర్యలు తీసుకోవాలని తెలిపారు. ఎన్నికల విధులు కేటాయించబడిన సర్వీస్ ఓటర్లు తమ ఓటు హక్కును పోస్టల్ బ్యాలెట్ ద్వారా వినియోగించుకోవాలని తెలిపారు. పోస్టల్ బ్యాలెట్ ద్వారా ఓటు హక్కు వినియోగించుకోవడం కోసం బెల్లంపల్లిలో మున్సిపల్ కార్యాలయంలో,చెన్నూర్ లో మున్సిపల్ కార్యాలయంలో, లక్షెట్టిపేటలో మున్సిపల్ కార్యాలయంలో,క్యాతనపల్లిలో మున్సిపల్ కార్యాలయంలో, మంచిర్యాల నగరపాలక సంస్థకు సంబంధించి నస్పూర్ లోని సమీకృత జిల్లా కార్యాలయాల భవన సముదాయంలో ఫెసిలిటేషన్ సెంటర్లు ఏర్పాటు చేయడం జరిగిందని, 8, 9 తేదీలలో ఉదయం 9 గంటల నుంచి సాయంత్రం 5:30 గంటల వరకు తమ ఓటు హక్కును వినియోగించుకోవచ్చని తెలిపారు. సర్వీస్ ఓటర్లు పోస్టల్ బ్యాలెట్ ద్వారా తమ ఓటు హక్కు వినియోగం కోసం ఫారం 12, ఓటరు ఎపిక్ కార్డ్ తీసుకువెళ్లవలసి ఉంటుందని తెలిపారు. మంచిర్యాల మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని ముల్కల్లలో గల



ఐజా ఇంజనీరింగ్ కళాశాలలో ఎన్నికల సామాగ్రి పంపిణీ, స్వీకరణ కేంద్రం,ఓట్ల లెక్కింపు కేంద్రం ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు.బెల్లంపల్లి మున్సిపల్ పరిధిలోని బజార్ ఏరియాలో గల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఎన్నికల సామాగ్రి పంపిణీ,స్వీకరణ కేంద్రం, ఓట్ల లెక్కింపు కేంద్రం ఏర్పాటు చేయడం జరిగిందని,చెన్నూర్ మున్సిపల్ పరిధిలోని చెన్నూర్ పట్టణంలో గల అటవీశాఖ కార్యాలయం వెనుక ఉన్న ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో సామాగ్రి పంపిణీ, స్వీకరణ కేంద్రం, ఓట్ల లెక్కింపు కేంద్రం ఏర్పాటు చేయడం జరిగిందని,క్యాతనపల్లి మున్సిపల్ పరిధిలోని సూపర్ బజార్ ఏరియాలో గల ఆర్.కె.సి.ఓ.ఎ.క్లబ్ లో సామాగ్రి పంపిణీ, స్వీకరణ కేంద్రం,ఓట్ల లెక్కింపు కేంద్రం ఏర్పాటు చేయడం జరిగిందని, లక్షెట్టిపేట మున్సిపల్ పరిధిలోని పాత మండల పరిషత్ అభివృద్ధి అధికారి కార్యాలయంలో సామాగ్రి పంపిణీ,స్వీకరణ కేంద్రం, ఓట్ల లెక్కింపు కేంద్రం ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు.

ఈ కార్యక్రమంలో కలెక్టరేట్ పరిపాలన అధికారి పిన్న రాజేశ్వర్,ఎన్నికల సిబ్బంది, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# భక్తులకు సులువుగా దర్శనమయ్యేలా ఏర్పాట్లు చేయాలి.

### రాజన్న సిరిసిల్ల ఇన్చార్జి కలెక్టర్ గరీమ అగ్రవాల్.

### రాజన్న ఆలయంలో శివరాత్రికి చేస్తున్న ఏర్పాట్ల పరిశీలన.



**వేములవాడ టౌన్, (ప్రజాబలం),** మహాశివరాత్రి జాతర సందర్భంగా భక్తులకు సాఫీగా దర్శనమయ్యేలా ఏర్పాట్లు చేయాలని రాజన్న సిరిసిల్ల జిల్లా ఇన్చార్జి కలెక్టర్ గరీమ అగ్రవాల్ ఆదేశించారు. మహాశివరాత్రి జాతర సందర్భంగా వేములవాడ శ్రీ భీమేశ్వర స్వామి ఆలయంలో చేస్తున్న ఏర్పాట్లను క్షేత్రస్థాయిలో ఇన్చార్జి కలెక్టర్ గరీమ అగ్రవాల్ శుక్రవారం పరిశీలించారు. ముందుగా విఐపి దర్శనాల కోసం చేసిన ప్రత్యేక ద్వారం, భారీ కేడింగ్ ను పరిశీలించి శ్రీ రాజరాజేశ్వర స్వామి ఆల ఈ ఈ రాజేష్ కు పలు సూచనలు చేశారు. క్యూలైన్లు పరిశీలించి, మంచినీటి సదుపాయం ఏర్పాట్లను సందర్శించి ఎక్కువ చోట్ల తాగునీటి పాయింట్లు పెట్టి భక్తులకు అందించాలని సూచించారు. అక్కడనుండి నూతన బద్ది పోచమ్మ ఆలయ నిర్మాణం వద్ద ఉన్న ఖాళీ స్థలంలో స్వామివారి ప్రసాదం కౌంటర్ ఏర్పాటు చేయాలని ఆదేశించారు. కళ్యాణ్ కట్టను పరిశీలించి, పలు సూచనలు చేశారు. మొబైల్ టాయిలెట్ల సంఖ్య మరింత పెంచాలని ఆదేశించారు.



జాతరను వైభవంగా నిర్వహించాలి.

మహాశివరాత్రి సందర్భంగా స్వామివారి ఆలయాన్ని పూల అలంకరణతో అందంగా ముస్తాబు చేసి, జాతరను వైభవంగా నిర్వహించాలని ఇన్చార్జి కలెక్టర్ గరీమ అగ్రవాల్ ఆదేశించారు. పార్కింగ్ స్థలం వద్ద కోడెల టికెట్ కౌంటర్, పందిర్లు, శివార్చన స్టేజి పరిశీలించారు. మహాశివరాత్రికి సాంస్కృతిక కార్యక్రమాలు ప్రణాళిక ప్రకారం ఘనంగా నిర్వహించాలని ఆదేశించారు.

ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ గడ్డం నగేష్, వేములవాడ ఆర్డీవో రాధాబాయి, ఆలయ ఈ ఈ రాజేష్, డి ఈ రఘునందన్, వేములవాడ జయంత్ కుమార్, మున్సిపల్ కమిషనర్ సంపత్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## జోనల్ కమిషనర్ కు వినతిపత్రం అందచేసిన అంబేద్కర్ అసోసియేషన్ సభ్యులు

అల్వాల్ సర్కిల్ వెంకటాపురం కొత్త బస్తీ లోని అంబేద్కర్ కమ్యూనిటీ హాల్ లో ఆసుపత్రిని ఏర్పాటు కు విరుద్ధంగా అంబేద్కర్ అసోసియేషన్ సభ్యులు మల్కాజ్గిరి జోన్ జోనల్ కమిషనర్ సంచిత్ గంగ్వార్ ను కలిసి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జోనల్ కమిషనర్,అల్వాల్ డిప్యూటీ కమిషనర్ సానుకూలంగా స్పందించి తగిన న్యాయం చేస్తామని హామీ ఇచ్చారని తెలిపారు.అలాగే గవర్నమెంట్ కార్యాలయాల్లో అంబేద్కర్ చిత్రపటాన్ని ఉంచాలని అంబేద్కర్ కమ్యూనిటీ సంఘ సభ్యులు కోరారు. ఈ కార్యక్రమంలో సంఘ సభ్యులు అరవింద్ కుమార్ ,ప్రేమ్ కుమార్ రాజు, రమేష్,శరణ్ గిరి,అరుణ్ కుమార్,రామానుజన్ మరియు అసోసియేషన్ సభ్యులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# భీమన్న ఆలయంలో మహాశివరాత్రి జాతర సందర్భంగా పటిష్ట భద్రత ఏర్పాట్లు.

## రాజన్న సిరిసిల్ల జిల్లా ఎస్పీ మహేష్ బి గీతే.



**వేములవాడ టౌన్, (ప్రజాబలం),** ఫిబ్రవరి నెల 14,15,16 తేదీలలో నిర్వహించనున్న మహాశివరాత్రి జాతర సందర్భంగా ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా పోలీస్ శాఖ తరపున పటిష్టమైన భద్రత ఏర్పాటు చేపడుతున్నట్లు జిల్లా ఎస్పీ పేర్కొన్నారు.

సుదూర ప్రాంతాల నుండి వచ్చే భక్తులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా ప్రత్యేక భద్రత ఆ చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. భీమేశ్వర స్వామి ఆలయంలో భక్తుల కోసం ఏర్పాటు చేస్తున్న ఎంట్రీ బిఎగ్జిట్ మార్గాలు, క్యూలైన్లు మరియు ఆలయ ప్రాంగణంలో సీసీ కెమెరాలను ఏర్పాటు చేయాలని ఆదేశించారు. జనరల్, వీఐపీ, వివిఐపి, పార్కింగ్ ప్రదేశాలలో ట్రాఫిక్ నియంత్రణ చర్యలను పకడ్బందీగా అమలు చేస్తున్నట్లు వెల్లడించారు.




భక్తుల రద్దీని దృష్టిలో ఉంచుకొని ప్రశాంత వాతావరణంలో దర్శనం జరిగేలా అన్ని విభాగాల అధికారులు సమన్వయంతో పనిచేయాలని పోలీస్ అధికారులకు సూచించారు. వేములవాడ పట్టణంలోని ప్రధాన మార్గాలలో రూట్ మ్యాప్, ఫ్లెక్సీలు ఏర్పాటు చేసి భక్తులకు సులభంగా దర్శనమయ్యేలా చర్యలు తీసుకోవాలని సూచించారు.

లక్షలాదిమంది భక్తులు తరలి రానున్న నేపథ్యంలో రహదారులు, పార్కింగ్ సదుపాయాలు, క్యూలైన్, క్రమబద్ధీకరణ పై ప్రత్యేక దృష్టి పెట్టాలని అధికారులను ఆదేశించారు. భక్తుల భద్రతకు అత్యంత ప్రాధాన్యత ఇవ్వాలని ఆయన స్పష్టం చేశారు.

ఈ కార్యక్రమంలో వేములవాడ ఏఎస్పి రిత్విక్ సాయి, అదనపు ఎస్పీ చంద్రయ్య, వేములవాడ సర్కిల్ ఇన్స్పెక్టర్లు వీరప్రసాద్, శ్రీనివాస్, ట్రాఫిక్ ఎస్ఐ రాజు, ఈ ఈ రాజేష్, డి ఈ మైపాల్ రెడ్డి, ఏఈ రామకృష్ణారావు, ఆలయ ఇన్స్పెక్టర్ ఎడ్ల శివ సాయి తదితర అధికారులు పాల్గొన్నారు.

# వేములవాడ ఓటర్లు మోసపోకండి, గోసపడకండి.

### కాంగ్రెస్, బిజెపి పార్టీలకు బుద్ధి చెప్పండి.

### మాజీ మంత్రి, బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, సిరిసిల్ల శాసన సభ్యుడు కేటీఆర్.



**వేములవాడ టౌన్, (ప్రజాబలం),** త్వరలో జరగబోయే మున్సిపల్ ఎన్నికలలో మరోసారి ప్రజలు మోసపోయి , గోస పడవద్దని భారత రాష్ట్ర సమితి వర్కింగ్ ప్రెసిడెంట్ సిరిసిల్ల ఎమ్మెల్యే కేటీఆర్ పిలుపునిచ్చారు.

శుక్రవారం రోజున వేములవాడ పట్టణంలో మున్సిపల్ ఎన్నికల ప్రచారంలో తిప్పాపూర్ బస్టాండ్ వద్ద, అమరవీరుల స్తూపం వద్ద, చెక్కపల్లి బస్టాండ్, తెలంగాణ తల్లి విగ్రహం వద్ద కేటీఆర్ కార్నర్ మీటింగ్లలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 2023 సంవత్సరంలో కాంగ్రెస్ మోసపూరిత వాగ్దానాలు రమ్మి ప్రజలు ఓటు వేసి రెండు సంవత్సరాలుగా గోసపడుతున్నారు అన్నారు. ఇప్పటికే మూడుసార్లు రైతుబంధు ఎగ్గొట్టారని, ఆరు గ్యారెంటీలు అమలు చేయడం లేదన్నారు. కల్యాణ లక్ష్మితో పాటు తులం బంగారం ఎందుకు ఇవ్వడంలేదని, విద్యార్థినిలకు స్కూటీలు ఇచ్చారా అని ప్రశ్నించారు. బి ఆర్ ఎస్ 10 సంవత్సరాల కాలంలో 70 లక్షల మంది రైతులకు రైతుబంధు ఇచ్చామన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఉచిత బస్ అని ప్రజలను మోసగిస్తుందని, మహిళలకు ఉచిత ప్రయాణం అందిస్తూ మగవారికి డబ్బులు చార్జీలు వసూలు చేస్తున్నారన్నారు. కాంగ్రెస్, బిజెపి వాళ్లు ఓట్లకు వేలాది రూపాయలు ఇచ్చేందుకు సిద్ధమయ్యారని, బరాబర్ డబ్బులు తీసుకోండని, ఓటు మాత్రం కారు గుర్తు వేయాలన్నారు.

రాజన్న ఆలయానికి కరీంనగర్ పార్లమెంటు సభ్యుడు, కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ ఒక్క రూపాయి అయినా తెచ్చాడా అని ప్రశ్నించారు.

వేములవాడ రాజన్న ఆలయానికి కరీంనగర్ పార్లమెంటు నియోజకవర్గం నుండి రెండుసార్లు ఎంపీగా గెలిపిస్తే ఒక్క రూపాయి కూడా ఆలయ అభివృద్ధికి కేటాయించలేదన్నారు.

ఎన్నికలు రాగానే దేవుళ్ళ పేరుతో రాజకీయం చేయడం బండికి అలవాటైపోయిందన్నారు. ఏం అభివృద్ధి చేశారని బిజెపికి ఓటు వేయాలో ప్రచారంలో బిజెపి నాయకులను నిలదీయాలి అన్నారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు , వార్డు ప్రజలు , మహిళలు భారీ సంఖ్యలో పాల్గొన్నారు.

## వేములవాడ 11వ వార్డులో బిజెపి ఎన్నికల కార్యాలయం ప్రారంభం.

## ముఖ్యఅతిథిగా పాల్గొన్న బిజెపి మాజీ జిల్లా అధ్యక్షుడు ప్రతాప రామకృష్ణ.




**వేములవాడ టౌన్, (ప్రజాబలం),** గురువారం రోజున వేములవాడ పట్టణంలోని 11వ వార్డులో భారతీయ జనతా పార్టీకి ఎన్నికల కార్యాలయాన్ని 11వ వార్డు బిజెపి అభ్యర్థిని ద్వారక శ్రీదేవితో కలిసి రాజన్న సిరిసిల్ల జిల్లా బిజెపి మాజీ అధ్యక్షుడు ప్రతాప రామకృష్ణ ప్రారంభించారు.

ఈ సందర్భంగా ప్రతాప రామకృష్ణ మాట్లాడుతూ వేములవాడ అభివృద్ధికి బిజెపి కట్టుబడి ఉందని, కేంద్ర ప్రభుత్వ పథకాలను ప్రతి ఇంటికి తీసుకువెళ్లడమే లక్ష్యంగా పనిచేస్తామని తెలిపారు. మున్సిపల్ ఎన్నికలలో బిజెపి అభ్యర్థులను గెలిపించి పట్టణ అభివృద్ధికి సహకరించాలని ఆయన ప్రజలను కోరారు.

11వ వార్డు అభ్యర్థి ద్వారక శ్రీదేవి మాట్లాడుతూ ప్రజల సమస్యలు నేరుగా తెలుసుకొని పరిష్కారానికి కృషి చేస్తానని ఆమె హామీ ఇచ్చారు. 11వ వార్డును అభివృద్ధి పథంలో నడిపేందుకు ప్రజల మద్దతు అవసరమని ఆమె పేర్కొన్నారు.

ఈ కార్యక్రమంలో పల్లె శ్యాంసుందర్ ఎక్స్ ఆర్మీ, కటకం ప్రశాంత్, తోట అజయ్, చందు, బిజెపి పార్టీ శ్రేణులు, కార్యకర్తలు, 11వ వార్డు నాయకులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# కాంగ్రెస్, బీఆర్ఎస్ మధ్య ఘర్షణ

మేడ్చల్ లాల్ గాడి మలక్పేట్ టిఆర్ఎస్ అభ్యర్థి ఇంటి వద్ద ఉద్రిక్త పరిస్థితి నెలకొంది. టిఆర్ఎస్ కాంగ్రెస్ ఇరువర్గాల మధ్య హోరాహోరిగావాగ్వాదాలు కొనసాగాయి. మల్లారెడ్డి డౌన్ డౌన్... కాంగ్రెస్ డౌన్ డౌన్ అంటూ పరస్పర నినాదాలు చేసుకున్నారు. ఇరువర్గాలను అదుపు చేయడంలో పోలీసులు విఫలం అయ్యారు.మేడ్చల్ మాజీ ఎమ్మెల్యే సుధీర్ రెడ్డి తన అనుచరులతో అభ్యర్థి ఇంటికి చేరుకుని గేటు బయట బైఠాయించారు. బిఆర్ఎస్ అనుచరులపై కాంగ్రెస్ కార్యకర్తలు గొడ్డళ్ల తో దాడి చేసారు.

# నగరంలో ఆక్రమణలపై హైడ్రా చర్యలు

**-బోరబండలో మూడున్నర ఎకరాలు కాపాడిన హైడ్రా**

**-సుమారుకుంట చెరువులో ఆక్రమ కట్టడాల తొలగింపు**

**-1365 గజాల శివాలయం భూమిని కాపాడిన హైడ్రా**




**హైదరాబాద్ ప్రజాబలం ప్రతినిధి:** నగరంలో పలు చోట్ల ఆక్రమణలను, అక్రమ కట్టడాలను శుక్రవారం హైడ్రా తొలగించింది. బోరబండలోని 3.20 ఎకరాల ప్రభుత్వ భూమిని హైడ్రా కాపాడింది. దూలపల్లి విలేజ్‌లోని సుమారుకుంట చెరువు ఎఫ్‌టీ ఎల్ పరిధిలో 11 ఎకరాల మేర అక్రమకట్టడాలను తొలగించింది. నాగారం, రామకృష్ణానగర్‌లో 1365 గజాల శివాలయం భూమిని హైడ్రా కాపాడింది. ఇలా మూడు చోట్ల హైడ్రా చర్యల వివరాలు ఈ కింది విధంగా ఉన్నాయి.

-ఎఫ్‌టీఎల్ పరిధిలో అక్రమ కట్టడాలు తొలగింపు

మేడ్చల్ - మల్కాజిగిరి జిల్లా దుండిగల్ - గండిమైసమ్మ మండలం దూలపల్లి విలేజ్‌లోని సుమారుకుంటలో అక్రమ కట్టడాలను హైడ్రా శుక్రవారం తొలగించింది. దాదాపు 42 ఎకరాల పరిధిలో ఈ చెరువు విస్తరించి ఉంది. శిఖం పట్టా ఉందంటూ ఎఫ్‌టీ ఎల్ పరిధిలో మట్టి నింపడం, పలు నిర్మాణాలు చేపట్టడం, ప్రహరీలు నిర్మించడం చేయడంతో పలువురు హైడ్రాకు ఫిర్యాదు చేశారు. ఎఫ్‌టీఎల్ పరిధిలో ఎలాంటి నిర్మాణాలు చేపట్టరాదని నిబంధనలు ఉల్లంఘించి.. పలు స్క్రాప్ దుకాణాలు, తాత్కాలిక షెడ్డుల్లో హోటళ్లు, కంటైనర్ల తయారీ షాపులు, వెల్డింగ్ దుకాణాలు ఏర్పాటు చేశారు. ఇలా 11 ఎకరాల మేర ఆక్రమణలను హైడ్రా తొలగించింది. వర్షాల సమయంలో ఇబ్బందులు తలెత్తుతాయని ఆ నిర్మాణాలను తొలగించినట్టు హైడ్రా అధికారులు పేర్కొన్నారు. చెరువు ఎఫ్‌టీఎల్ పరిధిలోని శిఖం పట్టా భూముల్లో నీళ్లు లేనప్పుడు వ్యవసాయం మాత్రమే చేసుకోవాలి కాని.. నిబంధనలను అతిక్రమించి మట్టి నింపడం, ప్రహరీలు నిర్మించడం, షెడ్డులు వేయడం వంటి పనులు చేయరాదని హైడ్రా అధికారులు స్పష్టం చేశారు.

-3.20 ఎకరాల ప్రభుత్వ భూమి స్వాధీనం..

ఖైరతాబాద్ మండలం యూసుఫ్ గూడ గ్రామంలోని సర్వే నంబరు 128/1 లోని మూడున్నర ఎకరాల ప్రభుత్వ భూమిని హైడ్రా కాపాడింది. గతంలో అర్బన్ ల్యాడ్ సీలింగ్ యాక్ట్‌కింద భూ యజమానుల నుంచి ప్రభుత్వం తీసుకున్న భూమిలో మూడున్నర ఎకరాల ప్రభుత్వ భూమి ఆక్రమణలను హైడ్రా అడ్డుకుంది. యూఎల్‌సీ ల్యాండ్ ప్రభుత్వం క్లియర్‌చేసినట్టు తప్పుడు పత్రాలతో 3600ల గజాల స్థలాన్ని కొట్టేయాలని ప్రయత్నించిన షరీఫ్ ఖాన్ మీద బోరబండ పోలీసు స్టేషన్లో హైడ్రా కేసు కూడా పెట్టింది. ఈ భూమితో కలిపి మొత్తం 3.20ఎకరాల భూమిలో ఇసుక వ్యాపారాలు, ఇటుక వ్యాపారాలతో పాటు.. వెలసిన తాత్కాలిక షెడ్డులను తొలగించి హైడ్రా ఫెన్సింగ్ వేసింది.

-గుడి భూమిని కాపాడిన హైడ్రా

మెడ్చల్--మల్కాజిగిరి జిల్లా, కీసర మండలం,




నాగారం రామకృష్ణ నగర్ కాలనీ (ఎమీ లేఔట్)లోని శివాలయానికి చెందిన 1365 గజాలను హైడ్రా కాపాడింది. 2017లో 400 గజాల్లో శివాలయం నిర్మించగా.. మిగిలిన భూమి ఖాళీగా ఉంది. అయితే అక్కడ కొంతమంది స్థానికులు కబ్జా చేసేందుకు ప్రయత్నిస్తున్నారని రామకృష్ణానగర్ కాలనీ నివాసితులు హైడ్రాకు ఫిర్యాదు చేశారు. గుడికి కేటాయించిన భూమి అన్యాక్రాంతం అవ్వకుండా కాపాడాలని ఫిర్యాదులో పేర్కొన్నారు. ఈ మేరకు హైడ్రా క్షేత్రస్థాయిలో సంబంధిత అధికారులతో విచారించి దేవాలయానికి కేటాయించిన భూమిగా నిర్ధారించుకుంది. 1365 గజాల స్థలం దేవాలయనాకి చెందినదిగా పేర్కొంటూ హైడ్రా బోర్డులు ఏర్పాటు చేసింది.

## వేములవాడ మున్సిపాలిటీ అభివృద్ధి కాంగ్రెస్ పార్టీతోనే సాధ్యం.

### వేములవాడలో పలు వార్డులలో గడపగడపకు తిరుగుతూ ఎన్నికల ప్రచారం నిర్వహించిన ప్రభుత్వ విప్.



**వేములవాడ టౌన్, (ప్రజాబలం),** వేములవాడలో త్వరలో జరగనున్న మున్సిపల్ ఎన్నికలు నేపథ్యంలో మున్సిపల్ పరిధిలోని నాలుగో వార్డులో తోట రాజు, 16వ వార్డులో కూరగాయల శ్రీశైలం, 18 వ వార్డులో కొండ రాజశేఖర్, 19వ వార్డులో నూగురి లక్ష్మీలకు మద్దతుగా వేములవాడ ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ గడపగడపకు ఎన్నికల ప్రచారాన్ని విస్తృతంగా నిర్వహించారు.

ఈ సందర్భంగా ఆయన గడపగడపకు తిరుగుతూ ప్రజలను కలుసుకొని వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. గత పాలకుల నిర్లక్ష్యం కారణంగా మున్సిపాలిటీలో మౌలిక సదుపాయాలు దెబ్బ తిన్నయని ఆయన విమర్శించారు.

కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ప్రజల సంక్షేమానికి ప్రాధాన్యతనిస్తూ అనేక అభివృద్ధి కార్యక్రమాలు అమలు చేస్తుందని, వేములవాడ మున్సిపాలిటీ అభివృద్ధి కాంగ్రెస్ పార్టీతోనే సాధ్యమని



ఆయన స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో వేములవాడ పట్టణ కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, వార్డులలోని ప్రజలు భారీ సంఖ్యలో పాల్గొన్నారు.

## మున్సిపల్ ఎన్నికల్లో అవినీతి బిఆర్ఎస్ కు గుణపాఠం చెప్పాలి

### తిరుమలగిరి,మోత్కూరు మున్సిపాలిటీపై ఎగిరేది కాంగ్రెస్ జెండానే భువనగిరి పార్లమెంట్ సభ్యులు చామల కిరణ్ కుమార్ రెడ్డి



తిరుమలగిరి /మోత్కుర్ ఈనెల 11న జరగబోయే మున్సిపల్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ సత్తా చాటాలని, మనం వేసే ఓట్లతో అవినీతి బిఆర్ఎస్ తగిన రీతిలో గుణపాఠం చెప్పాలని భువనగిరి పార్లమెంటు సభ్యులు చామల కిరణ్ కుమార్ రెడ్డి పిలుపునిచ్చారు. మున్సిపల్ ఎన్నికల నేపథ్యంలో శుక్రవారం తుంగతుర్తి నియోజకవర్గంలోని తిరుమలగిరి మున్సిపాలిటీ, మోత్కుర్ మున్సిపాలిటీలో మోత్కుర్ మున్సిపాలిటీ ఎన్నికల ఇంచార్జి ఇంచార్జి బొజ్జు సంధ్య రెడ్డి, ఎమ్మెల్యే మందుల సామెల్

ఆధ్వర్యంలో రెండు మున్సిపాలిటీలలో నిర్వహించిన రివ్యూ సమావేశానికి ముఖ్యఅతిథిగా హాజరైన ఎంపి చామల కుమార్ రెడ్డి.

ఈ సందర్భంగా కార్యకర్తలను ఉద్దేశించి మాట్లాడుతూ. అందరూ సమిష్టిగా కష్టపడి పనిచేస్తే తిరుమలగిరి మున్సిపాలిటీపై కాంగ్రెస్ జెండా ఎగురవేయవచ్చని ధీమా వ్యక్తం చేశారు. ఇందిరమ్మ స్పూర్తితో తెలంగాణలో సాగుతున్న ప్రజా పాలనను ప్రజలు స్వాగతిస్తున్నారని తెలిపారు.కాంగ్రెస్ పార్టీ ఆరు గ్యారంటీల ద్వారా ప్రతి ఇంటికి అభివృద్ధి, సంక్షేమం తో లబ్ది చేకూరుతుందని ఈ విషయాన్ని ప్రజల్లోకి తీసుకుని వెళ్లి పార్టీ గెలుపుకు కార్యకర్తలు కృషి చేయాలని పిలుపునిచ్చారు. టిక్కెట్లు దక్కని నేతలు అసంతృప్తి కి గురికాకుండా పార్టీ నిర్ణయించిన అభ్యర్థి గెలుపుకు కృషి చేయాలని కోరారు. ఆ నాయకులకు అభివృద్ధి పనులలో భాగస్వామ్యం చేయడంతో పాటు పార్టీ పదవులలో పెద్దపీట వేసి న్యాయం చేస్తామని భరోసా అందరి ఏకాభిప్రాయంతో అభ్యర్థులను ఖరారు చేసి తిరుమలగిరి మున్సిపాలిటీ



పై కాంగ్రెస్ జెండా ఎగురవేద్దామని పిలుపునిచ్చారు. కష్టపడ్డ కార్యకర్తలకు మంచి రోజులు రాబోతున్నాయని పార్టీ కోసం కష్టపడి పని చేస్తున్న ప్రతి ఒక్కరికి న్యాయం చేస్తామని హామీ ఇచ్చారు.టిక్కెట్ దక్కని నాయకులు నిరుత్సాహపడకుండా పార్టీ అధిష్టాన నిర్ణయాన్ని గౌరవించి వారి గెలుపు కోసం పని చేయాలని కోరారు. టిక్కెట్లు రాని నాయకులకు పార్టీ పదవులలో అవకాశం కల్పిస్తామని హామీ ఇచ్చారు. అందరూ కలిసి కట్టుగా పనిచేసి కాంగ్రెస్ గెలుపుకు కృషి చేద్దామని పిలుపునిచ్చారు.

## వేములవాడలో జరిగే శివరాత్రి జాతరకు వచ్చే భక్తులకు వాటర్ బాటిల్స్ అందించడానికి 45 వేలు విరాళం. డాక్టర్ జువ్వాడి వెంకటేశ్వరరావు దంపతులు.



**వేములవాడ టౌన్, (ప్రజాబలం),** దక్షిణ కాశీగా ప్రసిద్ధి పొందిన వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి ఆలయంలో ఫిబ్రవరి నెలలో జరిగే మహాశివరాత్రి జాతరకు సుధూర ప్రాంతాల నుండి రాజన్న దర్శనానికి వచ్చే భక్తులకు మినరల్ వాటర్ బాటిల్స్ అందించడానికి గత నాలుగు సంవత్సరాలుగా అందిస్తున్న విధంగానే ఈ సంవత్సరం కూడా కోరగానే 10,000 వాటర్ బాటిల్స్ విరాళంగా అందించడానికి డాక్టర్ జువ్వాడి వెంకటేశ్వరరావుబిస్నేహలత దంపతులు 45 వేల రూపాయలను విరాళంగా అందించినట్లు మై వేములవాడ చారిటబుల్ ట్రస్టు నిర్వాహకులు మధు మహేష్ తెలియజేశారు.

ఈ సందర్భంగా ట్రస్ట్ నిర్వాహకులు మధు మహేష్ మాట్లాడుతూ మై వేములవాడ చారిటబుల్ ట్రస్ట్ అన్నదాన శాశ్వత సభ్యులే కాకుండా కరోనా కష్టకాలం నుంచి ట్రస్టు ద్వారా చేసే అన్నదాన సేవా కార్యక్రమాలకు సహకారం అందిస్తూ ట్రస్టు ద్వారా చేసిన కార్యక్రమాలకు ఇప్పటివరకు దాదాపు 15 లక్షల రూపాయల వరకు వివిధ రూపాలలో విరాళాలు అందించినట్లు అందులో కొన్ని ప్రభుత్వ ఏరియా ఆసుపత్రి వారికి 1,50,000 రూపాయలతో ఐ టెస్టింగ్ మిషన్, పర్యావరణ పరిరక్షణకు 5000 జూట్ బ్యాగ్స్, రాజన్న సిరిసిల్ల జిల్లాలోని పేద విద్యార్థులకు విద్యను అందించడం ప్రభుత్వ పాఠశాలలో చదివే విద్యార్థులకు స్కూల్ బ్యాగ్స్, నోట్ బుక్స్ అందించడం, పేదింటి ఆడపిల్లల పెళ్లిలకు సహాయం, మహాశివరాత్రి, శ్రీరామనవమి, హనుమాన్ జయంతికి సుదూర ప్రాంతాల నుండి వేములవాడ రాజన్న ఆలయానికి విచ్చేసే భక్తులకు మినరల్ వాటర్ బాటిల్స్ అందించడానికి సహకారం అందిస్తున్న డాక్టర్ జువ్వాడి వెంకటేశ్వరరావు-స్నేహలత దంపతుల సంకల్పం గొప్పదని ఆయన ఈ సందర్భంగా కొనియాడారు.

## వికారాబాద్ ప్రచార కార్యక్రమంలో పాల్గొన్న మర్పల్లి మైనార్టీ బ్రదర్స్



**వికారాబాద్ నియోజకవర్గ ప్రతినిధి ఫిబ్రవరి 6 (ప్రజాబలం) వికారాబాద్ జిల్లా:** వికారాబాద్ మున్సిపాలిటీ ఎలక్షన్ ప్రచారంలో పాల్గొన్న మర్పల్లి మైనార్టీ బ్రదర్స్ మహమ్మద్ గౌసో ద్దీన్ వికారాబాద్ మున్సిపాలిటీ చైర్మన్గా గడ్డం అనన్య ఇంసే అల్లా కుబుల్ కీజియే కాంగ్రెస్ ఉకుమత్ పక్క గెలుపు అని మర్పల్లి మైనార్టీ బ్రదర్స్ తెలిపారు కాంగ్రెస్ ప్రభుత్వం చేపడుతున్న అనేక అభివృద్ధి కార్యక్రమాలు సంక్షేమ పథకాలు ప్రశంసనీయమని వికారాబాద్ జిల్లాకి టూరిజం మరియు డెవలప్మెంట్ యాక్టివిటీస్ మరియు పట్టణ అభివృద్ధి ఇలా అనేక సంక్షేమ పథకాలు కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి గడ్డం అనన్య ను చైర్ పర్సన్ గా గెలిపిద్దాం వికారాబాద్ ను అభివృద్ధి లో తెలంగాణలోనే ఆదర్శ జిల్లాగా మన గడ్డం ప్రసాద్ కుమార్ ఆధ్వర్యంలో అభివృద్ధి కి వికారాబాద్ పట్టణ ప్రజలు అందరూ కృషిచేసి అందరూ కౌన్సిలర్లను గెలిపించుకొని వికారాబాద్ అభివృద్ధికి కృషి చేద్దామని తెలిపారు

Edited ,Printed Published & Owned by A.SRAVANTHI ,Printed at: SRAVANTHI ENTER PRISES 1-9-18/A,Ramnagar,Hyderabad - 500020, T.S and Published at 5-2-518,Osmangunj ,Risala Abdulla,Hyderabad -95 Editor; A.SRAVANTHI, RNI NO ; TELTEL/2005/16755 Cell ; 92921 04449
Email;prajaabalamnews@gmail.com